అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంగళవారం 18-7-2023
సంపుటి : 9 | సంచిక : 198 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు వెల : 6.50

అసోంలో డీలిమేటేషన్‌పై సుప్రీంలో సవాల్
పది మంది ప్రతిపక్ష నేతల పిటిషన్ దాఖలు



నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

అసోం నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) అనుసరించిన విధానాన్ని సవాలు చేస్తూ అసోంలోని పది మంది ప్రతిపక్ష పార్టీల నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ముసాయిదా ప్రతిపాదనను సవాలు చేస్తూ సోమవారం మనోరంజన్ తాలూక్దార్ (సీపీఐ(ఎం))తో పాటు దేబబ్రత సైకియా, రోకిబుల్ హుస్సేన్ (కాంగ్రెస్), ఘనకాంత చుటియా (టీఎంసీ), మహేంద్ర భుయాన్ (ఎన్సీపీ), మునిన్ మహంత (సీపీఐ), స్వర్ణ హజారికా (ఆర్జేడీ), ...11లో



యూపీఏ పేరు మార్పు ?
నేడు బెంగళూరులో ప్రతిపక్షాల కీలక భేటీ

- సబ్ కమిటీల ఏర్పాటు సహా ఆరు ప్రధాన అంశాలపై చర్చలు
- ఉమ్మడి కార్యక్రమం కూడా ఖరారయ్యే అవకాశం

బెంగళూరు: మంగళవారం 24 పార్టీలకు పైగా పాల్గొనే ప్రతిపక్షాల మెగా భేటీలో యూపీఏ పేరు మార్పు దిశగా విస్తృతంగా చర్చ జరిపి నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నారు. మంగళవారం నాటి సమావేశంలో ఆరు ప్రధాన అంశాలపై 24 పార్టీల నేతలు చర్చించనున్నారు. సోమవారం ఇష్టాగోష్టి సమావేశం జరిపిన నేతలు తిరిగి మంగళవారం ఉదయం 11 గంటలకు సమావేశమవుతున్నారు. 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా చేపట్టాల్సిన చర్యలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. అనంతరం కూటమి ముందుకు సాగడం కోసం వివిధ సబ్ కమిటీలను ఏర్పాటు చేసుకోనున్నారు. మధ్యాహ్నం 2.30గంటల సమయంలో సబ్ కమిటీల ఎన్నిక అనంతరం విపక్షాలను లీడ్ చేయడం కోసం ఒక నేతను కూడా ఈ సమావేశంలోనే ఎన్నుకోనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం ముగిసిన అనంతరం 4 గంటలకు ప్రతిపక్ష పార్టీల నాయకులందరూ కలిసి ఉమ్మడి ప్రెస్ మీట్‌ను నిర్వహించనున్నారు.

బీజేపీకి వ్యతిరేకంగా కూటమి కనీస ఉమ్మడి కార్యక్రమాన్ని ఖరారు చేయడంతో పాటు రాష్ట్రాల వారీగా సీట్ల సర్దుబాటుపైనా ఈ సమావేశంలో చర్చలు జరపనున్నారు. కనీస ఉమ్మడి కార్యక్రమాన్ని రూపొందించేందుకు ఓ సబ్ కమిటీని ఏర్పాటు చేసే అవకాశం ఉంది. అలాగే వచ్చే సార్వత్రిక ఎన్నికలకు విపక్షాలను ఏకం చేసే దిశగా అవసరమైన వ్యూహాలను కూడా ఖరారు చేసేందుకు అవకాశం వుంది. విపక్షాలు ఉమ్మడిగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టేందుకు అవసరమైన కార్యాచరణ కోసం మరో సబ్ కమిటీ ఏర్పాటు కానుంది. అలాగే ఈవీఎంలు, ఎన్నికల సంస్కరణలపైన కూడా ఈ సమావేశంలో విపక్షాలు చర్చించనున్నాయి.

ప్రతిపక్షాల సంకీర్ణం పేరు మార్పుపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ స్వయంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని రేపటి సమావేశంలోనే సమిష్టి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీలన్నీ యూపీఏ పేరు మార్పుపై విస్తతంగా చర్చించిన అనంతరమే ఒక నిర్ణయం వుంటుందని చెప్పారు. అయితే దీనంతటికీ కొంత సమయం పడుతుందని కాంగ్రెస్ అంగీకరించింది. ప్రతిపక్షాల మొదటి సమావేశం జూన్ 23న బీహార్ రాజధాని పాట్నాలో నిర్వహించిన విషయం తెలిసిందే. మంగళవారం నాటి సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ...11లో

విద్యారంగం అస్తవ్యస్తం



రాష్ట్రంలో అంతా ఇన్‌చార్జీల పాలనే..

- 612 మండలాలకు 596లో ఎంఈవోలు లేరు
- 73 మండలాలకు పోస్టులే లేవు
- 64 డిప్యూటీ ఈవో పోస్టులు ఖాళీ
- 7 జిల్లాల్లోనే రెగ్యులర్ డీఈవోలు
- 21 జిల్లాలకు మంజూరు కాని పోస్టులు
- కుంటుపడుతున్న విద్యాప్రమాణాలు

రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల సంఖ్యను ప్రభుత్వం పది నుంచి 33కు పెంచింది. కానీ విద్యాశాఖలో మాత్రం కొత్తగా ఏర్పడిన 21 జిల్లాలకు డీఈవో పోస్టులను మంజూరు చేయకపోవడం గమనార్హం. అంటే ఇప్పుడు రాష్ట్రం మొత్తం మీద 12 డీఈవో పోస్టులే ఉన్నాయి. వాటిలోనూ ఏడు జిల్లాల్లోనే రెగ్యులర్ డీఈవోలు పనిచేస్తున్నారు. అంటే 33 జిల్లాల్లో 26 జిల్లాలకు ఇన్‌చార్జీ డీఈవోలు విధులు నిర్వహిస్తున్నారు. డిప్యూటీ ఈవోకు సంబంధించి 66 పోస్టులుంటే ఇద్దరు మాత్రమే రెగ్యులర్. మిగిలిన 64 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే అక్కడా ఇన్‌చార్జీలే బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

బొల్లె జగదీశ్వర్

బడుల్లో సజావుగా చదువులు జరిగేలా పర్యవేక్షించే అధికారులు కరువయ్యారు. ఎంఈవోల పరిస్థితి చెప్పనక్కరలేదు. 612 మండలాలుంటే 539 మండలాలకే ఎంఈవో పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. అంటే 73 మండలాలకు ఎంఈవో పోస్టులనే మంజూరు చేయలేదు. 539లోనూ 16 మందే రెగ్యులర్ ఎంఈవోలు పనిచేస్తున్నారు. అంటే ఎంఈవో పోస్టులు మంజూరు చేయని మండలాలతో కలిపి 596 మండలాల్లో ఆ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇన్‌చార్జీలతోనే నెట్టుకొస్తున్నారు. దీంతో విద్యాశాఖ మొత్తం ఇన్‌చార్జీలమయంగా మారింది. అందులోనూ ఒక్కో ఇన్‌చార్జీ ఎంఈవో రెండు నుంచి 12 మండలాల వరకు పర్యవేక్షించాల్సిన పరిస్థితి ఉన్నది. డీఈవో, డిప్యూటీ ఈవో, ఎంఈవో పోస్టులన్నీ ఇన్‌చార్జీలతోనే నడుస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో విద్యాశాఖ పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నది. పర్యవేక్షణ వ్యవస్థ పూర్తిగా పడకేసింది. ఈ కారణంగా విద్యాప్రమాణాలు కుంటుపడుతున్నాయి. ఉపాధ్యాయుల పనితీరు, బోధన ప్రక్రియ ఎలా సాగుతున్నదో పర్యవేక్షించే అవకాశమే లేదంటూ పలువురు అధికారులు వాపోతున్నారు.

విద్యాసంవత్సరం ప్రారంభమైనా సమీక్ష ఏదీ?

కొత్త విద్యాసంవత్సరం (2023-24) గతనెల 12 నుంచి ప్రారంభమైంది. నెలరోజులు గడిచినా విద్యారంగంపై ...5లో

ప్రత్యామ్నాయ పద్ధతుల్లో పర్యవేక్షణ అధికారుల పోస్టులను భర్తీ చేయాలి



విద్యావ్యవస్థలో పర్యవేక్షణ పూర్తిగా కుప్పకూలింది. 17 ఏండ్లుగా పర్యవేక్షణ అధికారుల పోస్టులను భర్తీ చేయడం లేదు. 21 జిల్లాలకు డీఈవో పోస్టులను మంజూరు చేయలేదు. డిప్యూటీఈవో, ఎంఈవో పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. ఇన్‌చార్జీలతోనే పాలన సాగుతున్నది. పర్యవేక్షణ వ్యవస్థ కుప్పలిపోవడం వల్ల ఉపాధ్యాయులకు అకడమిక్ గైడెన్స్ ఇచ్చే వారు లేరు. రాష్ట్ర ప్రభుత్వం అడిగిన గణాంకాల సేకరణ కోసమే వారు పనిచేస్తున్నారు తప్ప విద్యాప్రమాణాలను పెంచడం కోసం కాదు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంలో లోపం జరుగుతున్నది. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రత్యామ్నాయ పద్ధతుల్లో పర్యవేక్షణ అధికారుల పోస్టులను భర్తీ చేయాలి. అప్పుడే విద్యావ్యవస్థ బాగుపడుతుంది.

- చావ రవి, టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి

విద్యాశాఖలో పర్యవేక్షణ అధికారుల పోస్టుల వివరాలు

పోస్టు	మంజూరైనవి	పనిచేస్తున్నది	ఖాళీలు
ఎంఈవో	539	16	523
డిప్యూటీ ఈవో	66	2	64
డీఈవో	12	7	5
డైట్ ప్రిన్సిపాళ్లు	10	4	6
డైట్ లెక్చరర్స్	206	17	189
డైట్ సీనియర్ లెక్చరర్స్	70	00	70
ప్రొఫెసర్లు	9	5	4
గ్రేడ్-1 హెచ్ఎం	16	1	15
గ్రేడ్-2 హెచ్ఎం	440	197	243
ఐఏఎస్ఈ/సీటీఈ ప్రిన్సిపాల్	4	3	1
ఎస్సీఈఆర్టీ/ఐఏఎస్ఈ, సీటీఈ లెక్చరర్	95	1	94
ప్రభుత్వ వ్యాయామ కాలేజీ లెక్చరర్	30	0	30
మొత్తం	1497	253	1244

ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా...
24 గంటలు కరెంట్ ఇవ్వడం లేదని నిరూపిస్తా...



- బీఆర్ఎస్ సవాల్‌ను స్వీకరించిన రేవంత్
- ప్రాజెక్టుల నిర్మాణంలో రూ.15 వేల కోట్లు నొక్కేసిన దొంగలు కేసీఆర్, కేటీఆర్
- రైతు వేదికల వద్దే నిలదీయండి నిర్బంధించాలంటూ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 24 గంటలు విద్యుత్ ఇవ్వడం లేదంటూ నిరూపించాలని బీఆర్ఎస్ పార్టీ విసిరిన సవాల్‌ను స్వీకరిస్తున్నట్టు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఏ రైతు వేదిక వద్దకు మంత్రి కేటీఆర్ వస్తారో చెబితే అక్కడకు వచ్చేందుకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్ లోని గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ ను సరఫరా చేయడం లేదని నిరూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. కేవలం 24 గంటల విద్యుత్ సరఫరా కోసం ఉత్పత్తి సామర్థ్యం పెంచేందుకంటూ ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ రూ.15 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. 24 గంటల విద్యుత్ ఇవ్వడం లేదనీ, కేవలం అవసరమున్నంత ...5లో

నాడు గుజరాత్.. ఇప్పుడు మధ్యప్రదేశ్

- ముగ్గురు వ్యక్తులను హింసించి....
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఆగని కిరాతకం

భోపాల్: మధ్యప్రదేశ్‌లో మరో దారుణం.. ముగ్గురు వ్యక్తులను అర్ధ నగ్నంగా చేసి దారుణంగా కొట్టిన వైనం హల్‌చల్ చేస్తోంది. గతంలో బీజేపీ పాలిత రాష్ట్రమైన గుజరాత్ ఉనాలో దళితులను చెట్టుకు కట్టేసి పెత్తందార్లు కొడితే..ఇపుడు మధ్యప్రదేశ్‌లో మరో దారుణం జరిగింది. ముగ్గురు వ్యక్తులను అర్ధ నగ్నంగా చేసి కర్రలతో దారుణంగా కొట్టారు. నర్మదాపురం జిల్లాలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో ...11లో



రైతు బంధు నిధులను అప్పు కింద జమచేయొద్దు

- సకాలంలో రుణాలివ్వాలి : బ్యాంకులకు వ్యవసాయశాఖ ఆదేశాలు
- త్వరలోనే రుణమాఫీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రైతు బంధు నిధులను అప్పు కింద జమచేయకూడదని రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీ ద్వారా బ్యాంకులను కోరింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ సోమవారం ప్రకటన విడుదల చేసింది. హోల్డ్‌లో పెట్టిన 20లక్షల రైతుల అకౌంట్లకు సంబంధించిన సమాచారం తమ దృష్టికి రాలేదని, అయినా రుణాలు ఇవ్వాలని, రెన్యూవల్ చేయాలని ...11లో

గడ్కరీకి షాక్!
సన్నిహితుల పదవీకాలం పొడిగించేందుకు మోడీ 'నో'

- గతంలో పార్టీ అధ్యక్ష పదవికి ఎసరు... పార్లమెంటరీ బోర్డు నుంచి ఉద్వాసన



న్యూఢిల్లీ : చాలా కాలం నుంచి ఉప్పు, నిప్పుగా మెలగుతున్న ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మధ్య నెలకొన్న విభేదాలు మరోసారి బయటపడ్డాయి. గడ్కరీ వ్యవహార శైలిపై అసంతృప్తితో రగిలిపోతున్న మోడీ అదను చూసి ఆయనకు మరోసారి షాక్ ఇచ్చారు. గతంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పార్టీ అధ్యక్ష పదవి నుండి గడ్కరీని తప్పించేందుకు మోడీ తెర వెనుక మంత్రాంగం నడిపారని ప్రచారం సాగింది. గత సంవత్సరం పార్టీ పార్లమెంటరీ బోర్డు నుంచి కూడా ఆయనను తప్పించారు. తాజాగా ఆయన సన్నిహితులైన ఇద్దరు అధికారుల పదవీకాలాన్ని పొడిగించేందుకు 'నో' చెప్పారు.

ఏం జరిగింది?

నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ)లో ఉన్నతాధికారులుగా పని చేస్తున్న మహావీర్ సింగ్, మనోజ్ కుమార్‌ల పదవీకాలాన్ని పొడిగించేందుకు మోడీ నేతృత్వంలోని క్యాబినెట్ నియామకాల కమిటీ నిరాకరించింది. దీనివల్ల గడ్కరీకి కలిగే ఇబ్బంది ఏమిటని అంటారా? ఈ ఇద్దరు అధికారులు గడ్కరీకి అత్యంత సన్నిహితులు. దేశంలో రోడ్లు, భవనాలు నిర్మించే అతి పెద్ద సంస్థ ఎన్‌హెచ్‌ఏఐలో వీరు కీలకమైన విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సంస్థ గడ్కరీ నిర్వహిస్తున్న రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఆజమాయిషీ కింద పని చేస్తుంది. ఇరువురు అధికారుల పదవీకాలాన్ని మరో రెండు సంవత్సరాలు పొడిగించాలని ఎన్‌హెచ్‌ఏఐ కోరింది. మహావీర్ సింగ్ 2020 జూలైలో ...11లో

వందే భారత్‌కు అగ్గిమంటలు

- భయాందోళనకు గురైన ప్రయాణీకులు
- రైలును ఆపటంతో..తప్పిన ముప్పు



వివరాలు 11లో..

ఐదేండ్లలో తగ్గిన పేదరికం

- 13.5 కోట్ల మంది గరిబీ నుంచి విముక్తి..
- గ్రామీణ ప్రాంతాల్లో 32.59 శాతం నుంచి 19.28 శాతానికి క్షీణత : నిటి ఆయోగ్ నివేదిక

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఐదేండ్లలో (2015-16, 2019-21 మధ్య) 13.5 కోట్ల (13,54,61,035) మంది పేదరికం నుంచి బయటపడ్డారని నిటి ఆయోగ్ తెలిపింది. సోమవారం నేషనల్ మల్టీ డైమెన్షనల్ ...11లో




గచ్చిబౌలి పీఎస్‌లో కస్టోడియల్ డెత్

- ఓ కంపెనీ సెక్యూరిటీ గార్డు మృతి

నవతెలంగాణ-మియాపూర్

వ్యక్తుల మధ్య గొడవ విషయంలో కస్టడీ నిమిత్తం ఓ వ్యక్తిని పోలీస్ స్టేషన్‌కు తీసుకురాగా అతను అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. ఈ ఘటన హైదరాబాద్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో జరిగింది. మాదాపూర్ డీసీపీ శిల్పవల్లి, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలి నానక్‌రాంగూడలోని ఓ కంపెనీలో లేబర్ క్యాంపు వద్ద బీహార్‌కు చెందిన నితీష్ కుమార్(32)సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి కంపెనీలో పనిచేసే కొందరు కార్మికులు ...5లో



ఒక్కసారి...
మా నియోజకవర్గానికి రండి ప్లీజ్..

- వర్కింగ్ ప్రెసిడెంట్ రాక కోసం నేతల ఎదురు చూపులు
- కేటీఆర్ వస్తే టిక్కెట్ ఖాయమన్న ధీమా
- అసంతృప్తులూ చల్లారతాయనే ఆశతో ఎమ్మెల్యేలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శాసనసభకు ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్దీ... బీఆర్ఎస్ సిట్టింగులు, ఆశావహులు వారి వారి ప్రయత్నాలను తీవ్రం చేస్తున్నారు. ఉన్న సీటును కాపాడుకునేందుకు ప్రస్తుత ఎమ్మెల్యేలు, నూతనంగా పోటీ చేసేందుకు కొత్త వారు... అధినేతను ప్రసన్నం చేసుకునేందుకు పోటీలు పడుతున్నారు. మరోవైపు తమ తమ నియోజకవర్గాల్లో ఎవరితో ప్రచారం చేయిస్తే ఊపూ, ఉత్సాహం వస్తాయో బేరీజు వేసుకుని మరీ వారిని రప్పించేందుకు తహతహలాడుతున్నారు. గులాబీ బాస్ కేసీఆర్ పాలన, సమీక్షలు తదితర పనుల్లో బిజీగా ఉంటారు.. పైగా తాము రమ్మన్న చోటుకి ఆయన వస్తారో లేదోననే భయంతో నేతలు దళపతిని అడిగేందుకు జంకుతున్నారు. ఈ క్రమంలో ప్రత్యామ్నాయంగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను తమ తమ నియోజవర్గాల్లో తిప్పితే అన్ని రకాలుగా మేలని వారు భావిస్తున్నారు. ఇందుకోసం ఇప్పటి నుంచే వారు ఆయన్ను రప్పించేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది.

కేటీఆర్‌ను నియోజకవర్గాల్లో తిప్పితే రెండు రకాల ప్రయోజనముంటుందని ఎమ్మెల్యేలు భావిస్తున్నారు. వీటిలో ఒకటి వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో ఆయన తమ తమ ప్రాంతాల్లో పర్యటిస్తే... సీటు కచ్చితంగా తమకే వస్తుందనే సంకేతాలను ఇవ్వొచ్చు. ఆ రకంగా తమ చుట్టూ ఉన్న క్యాడర్‌ను సంతృప్తి పరిచి, వారిలో ఉత్సాహాన్ని నింపొచ్చు. ఇక రెండోది ఎవరైనా తమకు పోటీగా బరిలోకి దిగే ...11లో

ఆహ్లాదం చాటున.. పొంచి ఉన్న ప్రమాదం

నిబంధనలు, నిర్వహణ వదిలేసిన జీహెచ్ఎంసీ

- ప్రమాదకరంగా విద్యుత్ తీగలు, కరెంటు మీటర్లు
- బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కుకు పెరుగుతున్న సందర్శకులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రకృతిని తలపించేలా విహారం.. వినోదం.. మరపురాని అనుభూతులకు పార్కులు నిలయాలు. పోటీ ప్రపంచంలో కాలంతో పోటీ పడుతూ క్షణం తీరిక లేకుండా ఉద్యోగ, వ్యాపారాలు, వివిధ పనుల్లో బిజీగా గడిపే వారంతా ఉదయం, సాయంత్రం వేళల్లో పిల్లలతో కాసేపు పార్కుల్లో సేద తీరుతున్నారు. పిల్లలనే కాదు.. పెద్దలనూ ఉల్లాసంగా.. ఉత్సాహంగా పార్కులు ఆకట్టుకుంటున్నాయి. అయితే, హైదరాబాద్ నగరంలో కాంక్రీట్ జంగిల్ విస్తరిస్తున్న తరుణంలో పార్కులు కనుమరుగవుతున్నాయి. అలాగే ఉన్న పార్కుల్లో సరైన నిర్వహణ లేక నిరుపయోగంగా మారుతున్నాయి. మరికొన్ని ప్రమాదకరంగా మారుతున్నాయి. దాంతో వాకింగ్ చేసేవారితోపాటు ఆహ్లాదం కోసం పిల్లాపాపలతో కలిసి వచ్చేవారికి ప్రమాదాలు పొంచి ఉన్నాయి.

పిల్లల కేరింతలు

హైదరాబాద్‌లోని రాంనగర్ డివిజన్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య పార్కు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. 0.2 మైల్స్ (481స్టెప్స్), చుట్టూ 360 డిగ్రీ వ్యూతో ఈ పార్కును ఏర్పాటు చేశారు. ఈ పార్కు ఆహ్లాదాన్ని పంచే మొక్కలతోపాటు ట్రాక్‌లు, చుట్టూ పచ్చని చెట్లు, పూలమొక్కలతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. పార్కు ముందుభాగంలో టీ స్టాల్స్, తినుబండారాల దుకాణాలు, చిరు వ్యాపారుల సందడితో నిత్యం ఈ ప్రాంతం కిక్కిరిసిపోతోంది.



ఆశించినంత అభివృద్ధి లేదు : రమేష్, రాంనగర్

కుటుంబసభ్యులతో కలిసి వీకెండ్‌లో రాంనగర్ నుంచి సుందరయ్యపార్కుకు వస్తాం. సుందరయ్యపార్కు ఎంతో ఆహ్లాదంగా కనిపిస్తుంది. అయితే జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యంతో ఆశించినంత తీరులో అభివృద్ధి లేదు. పార్కును అభివృద్ధి చేసి హైదరాబాద్ నగరంలోనే ది బెస్ట్ పార్కుగా తీర్చిదిద్దుతామని హామీనిచ్చిన రాజకీయ నాయకులు, అధికారులు పట్టించుకోవడం లేదు.

చుట్టుపక్కల ఒక్కటే పార్కు

సుందరయ్య పార్కు బాగ్‌లింగంపల్లి, వీఎస్‌టీ, అచ్చయ్యనగర్, ఆజామాబాద్, చిక్కడపల్లి, నాగమయ్యకుంట, రాంనగర్, విద్యానగర్ వాసులను విశేషంగా ఆకర్షిస్తున్నది. పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు, వృద్ధులు వాకింగ్ చేయడానికి, యువత వామప్ చేయడానికి ప్రతిరోజూ పార్కును ఆశ్రయిస్తున్నారు. పక్కనే సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఉండటంతో ప్రతి రోజూ సదస్సులు, సభలు, సెమినార్లు జరుగుతుంటాయి. ఇంకా ఎన్నో కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయి. వివిధ సమస్యలపై ఆందోళనలకు పిలుపునిచ్చేవారూ పార్కు నుంచే బయలుదేరతారు. ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు అప్పుడప్పుడు సభలకు హాజరవుతూ ఉంటారు. ఉదయం 6గంటల నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 8గంటల వరకు పార్కులోకి అనుమతిస్తారు. ముఖ్యంగా ఆదివారం ఆటవిడుపుగా సందర్శకులతో పార్కు రద్దీగా ఉంటోంది.

అసలే వర్షాకాలం..

ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ పార్కు అధికారులు, పాలకుల నిర్లక్ష్యంతో ప్రమాదకరంగా మారింది. పార్కులోని చెట్లను కొట్టేసిన సిబ్బంది అక్కడే వదిలేశారు. మరో చెట్టుకు విద్యుత్ తీగలను చుట్టేయడం, కరెంట్ మీటర్లు, వైర్లు బయటే ఉంచడం ప్రమాదకరంగా తయారైంది. అసలే వర్షాకాలం విద్యుత్ మీటర్లకు రక్షణ చర్యలు తీసుకోకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు. పార్కు మధ్యలో ఏర్పాటు చేసిన హైమాక్స్‌లైట్స్ (విద్యుత్ స్థంభం) ప్రమాదకరంగా మారింది. స్థంభానికి ప్రమాద హెచ్చరిక ఉన్నా అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. పార్కులో ఆడుకుంటున్న చిన్నారులు పొరపాటున అక్కడి వెళ్తే ప్రాణాలకు ముప్పుతప్పదు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సందర్శకులు, వాకర్స్, పిల్లల్ల తల్లిదండ్రులతోపాటు స్థానికులు కోరుతున్నారు.

పబ్లిక్ సేఫ్టీకి చర్యలు తీసుకోవాలి : ఎం.శ్రీనివాస్



జీహెచ్ఎంసీ అధికారులతోపాటు విద్యుత్, తదితర శాఖలకు చెందిన అధికారులు పబ్లిక్ సేఫ్టీకి అన్ని చర్యలు తీసుకోవాలి. అధికారులు నిర్లక్ష్యం చేయడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశముంటుంది. జీహెచ్ఎంసీ అధికారులు తక్షణమే జాగ్రత్తలు తీసుకోవాలి. సుందరయ్య పార్కు పరిసరాల్లో ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉంటోంది. రోడ్డు ప్రమాదాలు సైతం జరుగుతున్నాయి. పార్కింగ్ సమస్య కూడా తీవ్రంగా ఉంది. ప్రత్యేక పార్కింగ్‌ను ఏర్పాటు చేయాలి.

- గ్రేటర్ హైదరాబాద్, సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి, సీపీఐ(ఎం)

బషీర్‌బాగ్ కాల్పుల సమయంలో టీడీపీలో రేవంత్ లేరు.. కేసీఆర్ ఉన్నారు...

- చామల కిరణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బషీర్‌బాగ్ కాల్పుల సమయంలో టీడీపీలో రేవంత్ రెడ్డి లేరనీ, అప్పుడు తెలుగుదేశం పార్టీలో సీఎం కేసీఆర్ ఉన్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న వారంతా టీడీపీ నుంచి వచ్చిన వారే కదా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిని టీడీపీకి అంటగట్టి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

కేవీ టీచర్ల ఆందోళనకు టీఎస్‌యూటీఎఫ్ మద్దతు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రీయ విద్యాలయాల (కేవీ)ల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ఆందోళనకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేవీ ఉపాధ్యాయులు, సిబ్బంది నూతన బదిలీ విధానానికి వ్యతిరేకంగా ఉపాధ్యాయ, సిబ్బంది సంఘాలు కేవీపీఎస్ఎస్, ఏఐకేవీటీఏ, కేఈవీఐఎన్‌టీఎస్‌ఏలు ఐక్యంగా మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలపాలని నిర్ణయించాయని తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపటాన్ని కూడా సహించలేని కేవీ యాజమాన్యం క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామంటూ ప్రిన్సిపాళ్లకు బెదిరింపు లేఖలు పంపటాన్ని వారు తీవ్రంగా ఖండించారు. కేవీ డిప్యూటీ కమిషనర్ ప్రిన్సిపాళ్లకు రాసిన అప్రజాస్వామిక లేఖలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా మారిన నూతన బదిలీ విధానాన్ని పునః సమీక్షించాలని కోరారు.

కేటీఆర్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

- రాహుల్ గాంధీకి క్షమాపణ చెప్పాలి : భట్టి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మంత్రి కేటీఆర్ సభ్యత, సంస్కారం మర్చిపోయి సంస్కార హీనుడిగా మారి.... రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేశారని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని సీఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధానమంత్రిగా, కేంద్ర మంత్రిగా అయ్యే అవకాశమున్నా ఆ పదవులను త్యాగం చేసిన గొప్ప మనిషి రాహుల్ గాంధీ అని తెలిపారు. దేశం సమైక్యంగా ఉండాలనీ, జాతి విచ్ఛిన్నం కాకూడదనీ, భారత్ జోడో యాత్రతో దేశ రాజకీయాలను ప్రభావితం చేశారని కొనియాడారు. ఆ యాత్రలో ప్రజల బాధలను నేరుగా తెలుసుకున్నారని గుర్తుచేశారు. వరినాట్లు వేసే పొలాలు కేటీఆర్‌కు పబ్బులాగా కనిపిస్తున్నాయంటే ఆయన మానసిక స్థితి అర్థమవుతుందని ఎద్దేవా చేశారు.

పేదలు, రైతులు, కార్మికులు బాగుపడాలని తపిస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అని చెప్పారు. అవినీతిలో కూరుకుపోయి ఢిల్లీ వెళ్లి అమిత్ షాతో సెటిల్‌మెంట్ చేసుకున్న నాయకుడు కాదంటూ పరోక్షంగా కేటీఆర్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు.

దేశానికి హరిత, శ్వేత, కంప్యూటర్ విప్లవాలను తీసుకొచ్చిన కుటుంబానికి చెందిన గొప్ప వ్యక్తి రాహుల్ గాంధీ అని భట్టి తెలిపారు.

వెంకన్నను ఉద్యోగం నుంచి తొలగించాలి

- చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి : పీడీఎస్‌యూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వెంకన్న కోచింగ్ సెంటర్ నడుపుతున్న వెంకన్నను ఉద్యోగం నుంచి తొలగించి, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి మహేష్, ప్రధాన కార్యదర్శి ఎస్వీ శ్రీకాంత్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వెంకన్న కోచింగ్ సెంటర్ గత పదేండ్లుగా హైదరాబాద్‌లోని విద్యానగర్ వద్ద హిందీ మహావిద్యాలయ పక్కన నడుపుతున్నారని తెలిపారు. ఆయన ప్రభుత్వ ఉద్యోగి అని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా విధుల్లో ఉన్నారని వివరించారు. ప్రభుత్వ లెక్చరర్‌గా ఆయన విధులను నిర్వహించకుండా, అక్కడి విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా పేద, బడుగు, బలహీన వర్గాలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఆయన ఏ ఇతర ప్రయివేటు విద్యాసంస్థల్లోగానీ, కోచింగ్ సెంటర్లో గానీ బోధించరాదని తెలిపారు.

కానీ ఆయన ప్రభుత్వ విధులను నిర్వహించకుండా ప్రయివేట్ కోచింగ్ సెంటర్ పెట్టి ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. దానికి ఎటువంటి అనుమతుల్లేవని తెలిపారు. అయినా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, విద్యార్థుల దగ్గర రూ.వేలల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. గత పదేండ్లుగా ఆయన ప్రభుత్వ ఉద్యోగ విధులకు హాజరవ్వకుండా, ప్రయివేట్ కోచింగ్ సెంటర్ నడుపుతున్నా ఉన్నతాధికారులు చూసీ చూడనట్టు ఉంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంకన్నను ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తూ రూ.కోట్లు అక్రమంగా సంపాదించిన వెంకన్నపై చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే పెద్దఎత్తున దశలవారీగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

లడఖ్‌లో అంతర్జాతీయ ప్రపంచశాంతి సదస్సు..

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జమ్ము కాశ్మీర్ లడఖ్‌లో అంతర్జాతీయ ప్రపంచశాంతి సదస్సు జరిగింది. ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మెన్ గెల్లు శ్రీనివాసయాదవ్, బుద్ధవనం ప్రత్యేకాధికారి మల్లేపల్లి లక్ష్మయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనం విశేషాలను, తెలంగాణాలోని బౌద్ధ ప్రదేశాల విశేషాలను వివరించారు. సదస్సులో మహాబోధి ఇంటర్నేషనల్ మెడిటేషన్ సంస్థ వ్యవస్థాపకులు సంఘసేన మహాథేరో, మహాకాశ్యప్ మహాథేరో, ప్రెసిడెంట్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియాన్ యూనివర్సిటీ డాక్టర్ ప్రియరంజన్ త్రివేది, బుద్ధవనం నుంచి కె.సదారెడ్డి, ఒఎస్‌డీ డీ.ఆర్.శ్యాంసుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నారై సెల్ హామీకి తొమ్మిదినరేండ్లు

- విస్మరించిన బీఆర్ఎస్ సర్కార్: గంప వేణుగోపాల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నారై సెల్ ఏర్పాటు చేస్తామని బీఆర్ఎస్ పార్టీ 2004లో ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి తొమ్మిదినరేండ్లు గడిచినా ఆ హామీని నెరవేర్చలేదని టీపీసీసి ఎన్నారై సెల్ కన్వీనర్ గంప వేణుగోపాల్ (లండన్) విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2016 ఏప్రిల్ లో ఎన్నారై మంత్రిగా కేటీఆర్ బాధ్యతలు తీసుకున్నారని తెలిపారు. 2016 జులై 27న ఎన్నారై వర్క్ షాప్ పెట్టి ఎన్నారై సెల్ ఏర్పాటు చేస్తామని చెప్పి ఏడేండ్లు గడిచిందని చెప్పారు.

గల్ఫ్ వలస వెళ్లి చనిపోయిన 1,800 మంది రైతులకు రైతు బీమా వర్తింపజేయలేదని విమర్శించారు. రెండు సార్లు ఎన్నికల ప్రణాళికల్లో ఎన్నారై సెల్, ఎన్నారై పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇస్తామనీ, సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తామని చెప్పి మోసగించారని తెలిపారు

. రేషన్ కార్డుల్లో పేర్ల తొలగింపుతో పథకాలు అందుకోలేకపోతున్నారన్నారు. త్వరలో టీపీసీసీ ఎన్నారై డిక్లరేషన్ ప్రకటిస్తుందని వెల్లడించారు.

ఖాళీలు చూపించడం లేదు

- అమ్ముకునేందుకు పథకం వేస్తున్నారు : మెడికల్ జేఏసీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసోసియేట్ ప్రొఫెసర్ కౌన్సిలింగ్‌లో జీవో నెంబర్ 273 ప్రకారం అన్ని ఖాళీలను చూపించడం లేదనీ, వాటిని అమ్ముకునేందుకు కొంత మంది పథకం వేస్తున్నారని మెడికల్ జేఏసీ ఆరోపించింది. ఈ మేరకు సోమవారం తెలంగాణ మెడికల్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ డాక్టర్ బొంగు రమేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. మంగళవారం నిర్వహించబోయే కౌన్సిలింగ్‌ను పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కౌన్సిలింగ్ ప్రమోషన్లలో గతంలో ఎప్పుడూ ఇలా చేయలేదని తెలిపారు. పదోన్నతులకు అర్హత కలిగిన అసోసియేట్ ప్రొఫెసర్ల జీవితాలను, వారి కుటుంబాలను ఇబ్బంది పెట్టడం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. ప్రొఫెసర్ల పదోన్నతుల్లో కూడా హైదరాబాద్‌లోని ఖాళీలు చూపించకుండా అక్రమ పద్ధతిలో బదిలీలు చేశారని విమర్శించారు.

రైతులు నిలదీస్తారనే ప్రజాభేరి వాయిదా

- కాంగ్రెస్ నేతలు రైతులకు క్షమాపణలు చెప్పాలి
- వారికి కర్రు కాల్చి వాత పెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి
- గంట కరెంట్‌తో కాంగ్రెస్ నేతలు పావు ఎకరమైనా పండిస్తారా....? : తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉచిత కరెంట్‌పై కాంగ్రెస్ వైఖరిని ప్రజలు నిలదీస్తారనే భయంతో ఈ నెల 20న కాంగ్రెస్ తలపెట్టిన ప్రజాభేరి సభను వాయిదా వేసుకుందని తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ మండిపడ్డారు. రైతులను చిన్నచూపు చూసిన ఉచిత, కరెంట్‌పై అవాకులు చవాకులు పేలినా కాంగ్రెస్ నేతలను గ్రామాల్లో తిరగనీయమని హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రైతులు అనే వారు లేకుండా చేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. రైతులు సంతోషంగా ఆర్థికంగా ఎదగాలని 24 గంటలు కరెంట్ ఇస్తే వారు ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. రైతుల పట్ల గతంలో చంద్రబాబు వైఖరినే నేడు తెలంగాణ కాంగ్రెస్ అమలు చేయాలని చూస్తుందన్నారు. రైతు వ్యతిరేకి చంద్రబాబు అనుచరులతో కాంగ్రెస్ పార్టీ నిండిపోయిందని చెప్పారు. ఉచిత కరెంట్ ఇస్తే కండ్లు మండుతున్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ఉచిత కరెంట్ హామీలు ఉత్తవేనని ధ్వజమెత్తారు. కేసీఆర్ పాలనలో పుష్కలంగా నీరు, 24 గంటలు ఉచిత కరెంట్ ఇచ్చి రైతును రాజునే చేస్తుంటే.. కాంగ్రెస్ ఉచిత కరెంట్ వద్దు, 3 గంటలు చాలంటూ రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. 3 గంటలు చాలంటున్న కాంగ్రెస్ నేతలు గంట కరెంట్‌తో పావు ఎకరమైనా పారిస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు ఏసీ గదులను వదిలి రైతుల పొలాల దగ్గరికి వెళితే 24 గంటల కరెంట్ వస్తుందో లేదో తెలుస్తుందని సూచించారు.

గురుకుల అధ్యాపకులపై మానసిక ఒత్తిడి

విజయాల వెనుక ఉపాధ్యాయుల శ్రమ

- అయినా కష్టానికి తగిన ఫలితం అందడం లేదు
- వారి సమస్యలను తక్షణం పరిష్కరించాలి
- అన్ని గురుకులాల్లో ఒకే బోధన సమయం ఉండాలి
- రాష్ట్ర వ్యాప్తంగా నిరసన దీక్షలు, ధర్నా



ఆగస్టు 5న చలో హైదరాబాద్ మహాధర్నా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి

నవతెలంగాణ- విలేకరులు

"గురుకుల విద్యా సంస్థల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి.. సరిపడా ఉపాధ్యాయుల సంఖ్య లేక ఉన్న వారిపై అదనపు బాధ్యతలతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.. అన్ని గురుకులాల్లో బోధన సమయం ఒకే విధంగా ఉండాలి.. నాణ్యమైన విద్యతో గురుకులాలు సాధిస్తున్న విజయాల వెనుక టీచర్ల శ్రమ ఉంది. కానీ.. తగిన ఫలితం వారికి అందడం లేదు.. ప్రతి గురుకులంలోనూ ఇద్దరు కేర్ టేకర్లను నియమించాలి.." అని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం టీఎస్ యూటీఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మూడు దశల పోరాట కార్యక్రమాల్లో భాగంగా సోమవారం నిరసన దీక్షలు చేపట్టారు.

నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్ వద్ద టీఎస్ యూటీఎఫ్ జిల్లా గురుకులాల ఉపాధ్యాయుల జిల్లా కన్వీనర్ జి.రాంబాబు అధ్యక్షతన చేపట్టిన దీక్షకు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు. రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థలు నాణ్యమైన విద్యకు నమూనాగా ఉన్నాయని, ఈ విజయాల వెనుక ఉపాధ్యాయుల శ్రమ, అంకితభావం ఎంతో ఉందని తెలిపారు. కానీ, వారి శ్రమకు తగిన వేతనం, గుర్తింపు లభించడం లేదన్నారు. ఉపాధ్యాయులు శారీరక శ్రమతో పాటు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారని చెప్పారు. గురుకులాల అన్ని సొసైటీలలో ఏకరూప పరిపాలన అమలు చేయాలని, బోధన సమయాన్ని ఒకే విధంగా ఉండేలా మార్చాలని అన్నారు. అన్ని గురుకులాల్లో బదిలీలు- ఉద్యోగోన్నతులు వెంటనే చేపట్టాలని కోరారు. కేర్ టేకర్, డిప్యూటీ వార్డెన్‌లను ప్రత్యేకంగా నియమించి ఉపాధ్యాయులకు నైట్ డ్యూటీల నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, గెస్ట్, పార్ట్ టైం, ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులకు బేసిక్ పే, 12 నెలల వేతనం కల్పించాలని, సీఆర్టీల సర్వీస్ రెగ్యులర్ చేయాలని, అన్ని గురుకుల విద్యాలయాలకు శాశ్వత భవనాలు, స్టాఫ్ క్వార్టర్స్ నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎం.రాజశేఖర్‌రెడ్డి, జి.నాగమణి పాల్గొన్నారు.

గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద, హనుమకొండ ఏకశిలపార్కు వద్ద నిరసన దీక్ష, జనగామ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా, నిరసన దీక్ష చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో చావ రవి మాట్లాడుతూ.. గురుకుల విద్యా సంస్థలకు శాశ్వత భవనాలు నిర్మించాలని కోరారు. విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులను నియమించకపోవడంతో ఉన్న ఉపాధ్యాయులపై భారం పడుతున్నదన్నారు. రాష్ట్రంలోని అన్ని రకాల గురుకులాల సొసైటీలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి ఏకరూప పరిపాలనా అమలు చేయాలని కోరారు. లేదంటే ఆగస్టు 5న చలో హైదరాబాద్ మహాధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర కార్యదర్శులు ఎస్ మల్లారెడ్డి, సోమశేఖర్ మాట్లాడుతూ.. 2007లో రెగ్యులరైజ్ అయిన ఉపాధ్యాయులకు నోషనల్ సర్వీసు, పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.సత్యానంద్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులను తగినంత మందిని నియమించకపోవడంతో ఉన్నవారిపై భారం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు నిర్వహించారు. కాగజ్‌నగర్‌లో ఎమ్మెల్సీ దండె విఠల్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నాలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ.వెంకట్ పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా గురుకుల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏర్పుల గాలయ్య డిమాండ్ చేశారు. తమ సమస్యలను గొంతెత్తి బయటకి చెప్పడానికి కూడా స్వేచ్ఛ లేని పరిస్థితులు గురుకుల సొసైటీలో ఉన్నాయన్నారు.మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో టీటీడీ కళ్యాణమండపం వద్ద నిరసన దీక్ష నిర్వహించారు. వనపర్తి పట్టణంలోని పాత కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో గాంధీపార్కులో, నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్క్ ఎదుట దీక్ష చేశారు.

పాతబస్తీలో మెట్రో రైల్ నిర్మాణానికి అభ్యంతరం లేదు..

- సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సౌత్ కమిటీ కార్యదర్శి ఎం.డి.అబ్బాస్



నవతెలంగాణ-ధూల్‌పేట్

హైదరాబాద్‌లోని పాతబస్తీలో మెట్రో రైల్ నిర్మాణానికి ఎలాంటి అభ్యంతరమూ లేదని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సౌత్ కమిటీ కార్యదర్శి ఎం.డి.అబ్బాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాతబస్తీలో మెట్రో రైల్ నిర్మాణం చేపట్టేందుకు హెచ్‌ఎంఆర్‌ఎల్ సన్నాహక పనులు ప్రారంభించడాన్ని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సౌత్ కమిటీ ఆహ్వానిస్తోందన్నారు. ఓల్డ్ సిటీ పరిధిలో రవాణా సౌకర్యాలు లేక, మరోవైపు పెరుగుతున్న ట్రాఫిక్ కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఐదారేండ్లుగా త్వరగా మెట్రో రైలు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశామని గుర్తు చేశారు. ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా మధ్యలో 5.5 కిలో మీటర్ల బ్యాలెన్స్ మెట్రో అలైన్‌మెంట్ వెంటనే పూర్తిచేసి ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపరచాలని పేర్కొన్నారు.. ఎంజీబీఎస్ నుంచి దారుల్షిఫా జంక్షన్ - పురానీ హవేలీ - ఇత్తెబార్ చౌక్ - అలీజాకోట్ల - మీర్ మోమిన్ దర్గా - హరిబౌలి - శాలిబండ - శంషీర్‌గంజ్, అలియాబాద్ మీదుగా ఫలక్‌నుమా వరకు మెట్రో అలైన్మెంట్ పనులు ప్రారంభం కావడంతో సంతోషం వ్యక్తం చేశారు.

'ఆరోగ్య మిత్ర'లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- రూ. 28 వేల వేతనం ఇవ్వాలి : సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'ఆరోగ్య మిత్ర'లకు ఉద్యోగ భద్రత కల్పించాలనీ లేదంటే పోరుబాట తప్పదని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ హెచ్చరించారు. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆరోగ్య మిత్రల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య అధ్యక్షతన జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో భూపాల్ మాట్లాడారు. ఆరోగ్య మిత్రలకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో సుమారు 800 మంది 16 సంవత్సరాలుగా పనిచేస్తుంటే వేతనం రూ'15,600 మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం డేటా ఎంట్రీ ఆఫీసర్‌గా చేసినా..అందుకు తగిన వేతనం ఇవ్వకుండా అన్ స్కిల్డ్ వేతనం ఇవ్వడమేంటని ప్రశ్నించారు. వారికి రూ.28 వేల వేతనాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీ ట్రస్టు ఉద్యోగులుగా గుర్తించాలనీ, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఆరోగ్య మిత్రల పోరాటానికి సీఐటీయూ అండగా ఉంటుందని తెలిపారు.

సమ్మెకు సన్నద్ధం..

తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి అనేక సార్లు తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆ సంఘం నేతలు వాపోయారు. అనేక సంవత్సరాలుగా అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నామనీ, పెరుగుతున్న ధరలు, అవసరాల రీత్యా ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుకు పలుసార్లు సమస్యలను విన్నవించామని తెలిపారు. అనివార్యమైన స్థితిలో సమ్మె చేయాల్సిన స్థితి ఏర్పడుతున్నదనీ, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, తమ సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో ఆరోగ్య మిత్రల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. కుమార్, ఉపాధ్యక్షులు పి. విష్ణు, నాయకులు నరేష్ కుమార్, మహేందర్, చిరుమప్ప, గోవిందరెడ్డి, స్వామి, అనుజ, స్వప్న, రమాదేవి, సుమ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సార్ ప్రైమ్ కళాశాలలో ఫుడ్ పాయిజన్

40 మంది విద్యార్థినులకు అస్వస్థత

- వాంతులు, విరోచనాలు, ముక్కులో నుంచి రక్తం
- స్పృహ తప్పడంతో ఆస్పత్రికి తరలింపు
- ఆదివారం రాత్రి జరిగితే.. బయటకు పొక్కనివ్వని



నవతెలంగాణ-మట్టెవాడ

వేల రూపాయల ఫీజులు గుంజుతూ విద్యార్థులకు మంచి చదువుతోపాటు నాణ్యమైన భోజనం అందించాల్సిన పాఠశాల యాజమాన్యం పిల్లల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రాత్రి భోజనం తిన్న విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైనా విషయం బయటకు పొక్కనియ్యకుండా జాగ్రత్తపడింది. ఈ ఘటన హనుమకొండ జిల్లా భట్టుపల్లిలోని ఎస్సార్ ప్రైమ్ కళాశాలలో ఆదివారం రాత్రి జరగ్గా ఆలస్యంగా వెలుగుజూసింది. 40 మంది విద్యార్థులకు వాంతులు, విరేచనాలు, ముక్కు నుంచి రక్తం కారడంతో ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. వివరాలిలా ఉన్నాయి..

ఎస్సార్ ప్రైమ్ కళాశాలలో మెను ప్రకారం ఆదివారం రాత్రి విద్యార్థులకు చికెన్‌తో భోజనం పెట్టారు. తిన్న తరువాత విద్యార్థులు ఒకరి తరువాత ఒకరు వాంతులు చేసుకోవడంతోపాటు ముక్కులో నుంచి రక్తం కారడంతో స్పృహతప్పి పడిపోయారు. ఐఐటీ ఎంపీసీ మొదటి సంవత్సరం విద్యార్థినులు 17 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో యాజమాన్యం అంబులెన్స్, స్కూల్ బస్సులో ఉర్సుగుట్ట సమీపంలోని మెడికేర్ ఆస్పత్రికి తరలించింది. అత్యవసర విభాగంలో చేర్పించి చికిత్స అందించారు. ఆదివారం రాత్రి సంఘటన జరిగినప్పటికీ సోమవారం వరకు విద్యార్థుల తల్లిదండ్రులకు ఎటువంటి సమాచారమూ ఇవ్వలేదు. కొంత కోలుకున్న విద్యార్థినులు సోమవారం ఆస్పత్రి సిబ్బంది ఫోన్ల ద్వారా తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో బయటకు పొక్కింది. దాంతో కళాశాల యాజమాన్యంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పిల్లల కోసమని పండ్లు, ఇతర ఆహార పదార్థాలు తీసుకెళ్తే అనుమతించని యాజమాన్యం.. కలుషిత ఆహారం ఎలా అందించిందని నిలదీశారు. తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని.. అప్పులు చేసి లక్షల రూపాయలు వెచ్చించి చదివిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి చదువుతోపాటు పౌష్టికాహారం అందిస్తారనే ఆశతో ఎస్సార్ ప్రైమ్ కళాశాలలో చేర్పామని, కానీ నెలలోనే పిల్లలను ఆస్పత్రి పాలు చేశారని నర్సంపేటకు చెందిన ప్రయివేటు ఉపాధ్యాయుడు ఆవేదన చెందారు.

ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది

ఎస్సార్ ప్రైమ్ కళాశాలకు చెందిన 17 మంది విద్యార్థినులను ఆదివారం రాత్రి మెడికల్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. వారికి వైద్యులు మెరుగైన చికిత్స అందించడంతో ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. ఆదివారం రాత్రి వారు తిన్న ఆహారం వికటించడంతో వాంతులు, ముక్కులో నుంచి రక్తం కారడంతో అపస్మారక స్థితిలోకెళ్లిన విద్యార్థినులను ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఇంటెన్స్ కేర్ యూనిట్ నుంచి కోలుకున్న కొందరిని జనరల్ వార్డుకు మార్చాం.

– చిన్నప్పరెడ్డి, మెడికేర్ ఆస్పత్రి సూపరింటెండెంట్

పోరాటాల ఫలితమే వేతన పెంపు

- సీఎం ప్రకటించిన నాటి నుంచి వేతనం ఎరియర్స్‌తో సహా చెల్లించాలి
- మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలన్నింటినీ పరిష్కరించాలి : సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మధ్యాహ్న భోజన కార్మికుల నిరంతర పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం వారి వేతనాలను పెంచిందనీ, అయితే, సీఎం అసెంబ్లీలో ప్రకటించిన తేదీ నుంచి వేతనం బకాయిలతో సహా చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్ డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని సీఐటీయూ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్(సీఐటీయూ) సమావేశాన్ని ఇందూరు సులోచన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ హామీ అమలు కోసం పెండింగ్ బిల్లులు, ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేందుకే ఈ నెల 10,11 తేదీల్లో టోకెన్ సమ్మె నిర్వహించామన్నారు. ఈ నేపథ్యంలోనే విద్యా శాఖామంత్రి సబితా ఇంద్రారెడ్డి పెరిగిన వేతనాన్ని ఈ నెల నుంచే అమలు చేస్తామని ప్రకటించారని తెలిపారు. అయితే, ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిప్పటి నుంచి ఎరియర్స్‌తో సహా చెల్లించాలనీ, కొత్త మెనూకు, గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు. అంగన్‌వాడీ సెంటర్లకు సప్లై చేసినట్లుగా మధ్యాహ్న భోజన పథకానికి కూడా గుడ్లు, సరుకులు సప్లయ్ చేయాలనీ, ఇతర సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు.

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ. రమ మాట్లాడుతూ సీఐటీయూ నిర్వహించిన అనేక పోరాటాల ఫలితంగానే మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనం పెరిగిందన్నారు. పోరాడి వేతనాలు పెంచుకున్న కార్మికులకు జేజేలుపలికారు. ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారానికి కూడా ఇదే తరహా పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. 54,201 మంది మిడ్‌డేమీల్స్ కార్మికులు 25వేల పాఠశాలల్లో 24 లక్షల మంది విద్యార్థులకు భోజనం వండి పెడుతున్నారని చెప్పారు. పెరిగిన ధరలతో పోల్చితే గతంలో కేటాయించిన బడ్జెట్ సరిపోవడం లేదని వాపోయారు. ధరల పెరుగుదలతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతుందన్నారనీ, పైగా కొత్త మెనూ (మిక్స్‌డ్ వెజిటబుల్ కర్రీ, వెజిటబుల్ బిర్యానీ, వారానికి 3 కోడిగుడ్లు) పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్ పెంచకుండా కొత్త మెనూను పెట్టడం అసాధ్యమన్నారు. కొత్త మెనూకి బడ్జెట్ కేటాయించే వరకు పాత మెనూనే కొనసాగిస్తామన్నారు.కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుల్తాన్‌బి, ఉపాధ్యక్షులు సీహెచ్. ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శులు రాజేశ్వరి, సరస్వతి, సత్యనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు కృష్ణమాచారి, శారద, గోవర్ధన్, లక్ష్మి, స్వప్న, రజిత, కళావతి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

భిక్షాటన చేసిన జీపీ కార్మికులు

పోటీ కార్మికులకు దండాలు

- మా బతుకులు ఆగం చేయొద్దని వేడుకోలు
- కొనసాగుతున్న సమ్మె : మద్దతు తెలిపిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



నవతెలంగాణ- విలేకరులు

సమస్యలు పరిష్కరించాలని.. తమ బతుకులు బాగు చేయాలని గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం భిక్షాటన చేశారు.. పలుచోట్ల ఒంటి కాలుపై నిలబడి ధర్నా చేశారు. ర్యాలీలు నిర్వహించారు. కార్మికులు పలువురు ఎమ్మెల్యేలు, నాయకులు మద్దతు తెలిపారు.

ఆదిలాబాద్ జిల్లా కెరమెరి మండలంలో పచ్చి గడ్డి తింటూ నిరసన తెలిపారు. రెబ్బెనలో ఒంటి కాలుపై నిలబడ్డారు. చింతలమానేపల్లిలో కార్మికులు వంటావార్పు చేపట్టారు. నేరడిగొండ మండల కేంద్రంలో కార్మికులు వీధుల్లో తిరుగుతూ దుకాణాల్లో భిక్షాటన చేశారు. వికారాబాద్ పట్టణంలో కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి, కడ్తాల్ మండల కేంద్రంలో కార్మికుల భిక్షాటన చేశారు. మంచాలలో దీక్షలకు సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ మద్దతు తెలిపారు.

ట్రాక్టర్ డ్రైవర్‌గా మారిన సర్పంచ్

12 రోజులుగా జీపీ కార్మికులు సమ్మె చేయడంతో గ్రామాల్లో పారిశుధ్య పనులు నిలిచిపోయాయి. గ్రామాల్లో మురికి, చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వస్తుందని గ్రామస్తులు సర్పంచుల దగ్గరికి వెళ్లి వివరించారు. కార్మికులు ఎవరూ లేకపోవడంతో వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం పెద్ద ఉమ్మెంతల్ సర్పంచ్ శ్రీధర్‌గుప్తా తానే ట్రాక్టర్ డ్రైవర్‌గా మారారు. గ్రామంలో వీధి వీధి తిరుగుతూ చెత్తను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో గ్రామాల్లో ప్రజలు తమను ఇబ్బందులకు గురి చేసే అవకాశం ఉందన్నారు.

మహబూబ్‌నగర్ రూరల్ మండలంలో గ్రామపంచాయతీ కార్మికులు అర్ధ నగ్నంగా నిరసన తెలిపారు. బాలానగర్ మండలంలో రహదారిపై మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో భిక్షాటన చేశారు. తెలకపల్లి మండల పరిధిలోని రాకొండ గ్రామంలో పోటీ కార్మికులు తమ పనులు చేయొద్దంటూ జీపీ కార్మికులు వారికి దండం పెట్టి.. రోడ్డుపై బైటాయించారు.

ఖమ్మం జిల్లాలో ఎర్రుపాలెం మండలంలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క కార్మికులకు మద్దతు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భద్రాచలం రూరల్‌లో ఎమ్మెల్యే పొదెం వీరయ్య మద్దతు తెలిపారు. అశ్వారావుపేటలో కార్మికులు ర్యాలీ నిర్వహించారు.

యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్‌లో జీపీ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. రామన్నపేటలో ర్యాలీ నిర్వహించారు. నల్లగొండ జిల్లాలోని నకిరేకల్‌లో జీపీ కార్మికుల సమ్మెకు కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున మద్దతు తెలిపారు. చిట్యాలలో సమ్మెకు జర్నలిస్టులు మద్దతు తెలిపారు. కొండమల్లేపల్లిలో పట్టణంలో అధికారులు ఇతర గ్రామాల నుంచి కూలీలను తీసుకొచ్చి రోడ్లను శుభ్రం చేయిస్తుండగా.. కార్మికులు అడ్డుకున్నారు. అడ్డుకున్న కార్మికులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

సూర్యాపేట జిల్లా కోదాడలో జీపీ కార్మికుల సమ్మెకు కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోటగోపి సంఘీభావం తెలిపారు. పట్టణంలోని ప్రధాన రోడ్డుపై కార్మికులు భిక్షాటన చేసి, గరిడేపల్లి మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. అనంతగిరి మండల కేంద్రంలో గ్రామంలో చెత్తను ట్రాక్టర్‌తో తొలగిస్తుండగా కార్మికులు అడ్డుకున్నారు.

పంచాయతీ కార్మికుల నినాదాలతో దద్దరిల్లిన సిరిసిల్ల

సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం : కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు

నవతెలంగాణ - సిరిసిల్ల



గ్రామ పంచాయతీ కార్మికుల భారీ ర్యాలీ, నినాదాలతో సిరిసిల్ల పట్టణం దద్దరిల్లింది. వేతనాలు పెంచాలని, సమస్యలు పరిష్కరించాలని.. సీఎం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు బహిరంగ సభ నిర్వహించారు. అక్కడి నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి మానవహారంగా ఏర్పడ్డారు. జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల కార్మికులు పెద్దఎత్తున తరలివచ్చారు.

ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగుమంటి ఎల్లారెడ్డి అధ్యక్షత వహించగా.. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు కార్మికులనుద్దేశించి మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలకు ప్రత్యక్ష సేవలందిస్తున్న 50వేల మంది పంచాయతీ సిబ్బంది 12రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం వివక్ష చూపడమేనని అన్నారు. మోడీ స్వచ్ఛ భారత్, కేసీఆర్ పచ్చదనం పరిశుభ్రత పిలుపును చిత్తశుద్ధితో అమలు చేసిన పంచాయతీ కార్మికులకు దక్కిన ఫలితం ఏమీ లేదన్నారు. పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేస్తామని సీఎం వాగ్దానం చేసి 9ఏండ్లు గడిచినా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రూపొందించిన జీవో నెంబర్ 60 ప్రకారంగా గ్రామపంచాయతీ సిబ్బందికి రూ.19వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వేతనాలు పెంచకపోవడంతో సిబ్బంది ఆరోగ్యాలు, పిల్లల చదువులు, సరైన భోజనం చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదవశాత్తు కార్మికులు మరణించినా ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా కూడా ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మూషం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంపీటీసీ మల్లారపు అరుణ్ కుమార్, ఎర్రవెల్లి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులకు మరింత జలకళ

- రాష్ట్రానికి భారీ వర్షసూచన
- ఎల్లో, ఆరెంజ్ ఎలెర్ట్‌ల జారీ
- వాతావరణ శాఖ హెచ్చరిక



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల్లో మరింత జలకళ ఉట్టిపడనుంది. చెదురు,మదురు వర్షాల నేపథ్యంలో ఇప్పటికే కొన్ని ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు నిండుకుండలా తయారయ్యాయి. తాజాగా మరో మూడు, నాలుగు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ మేరకు ఆయా జిల్లాలు అప్రమత్తం కావాలంటూ సూచించింది. నిజానికి నిండు వేసవిలో అకాల వర్షాలు కురిసి కొంత ఉపశమనం కలిగిన మాట వాస్తవమే. ఎప్పుడైతే వానాకాలం పంటల సీజన్ ప్రారంభమైందో, అప్పటి నుంచి వానలు ముఖం చాటేశాయి. ఫలితంగా రైతులు కొంతఇబ్బంది పడాల్సి వస్తున్నది. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ వానలు పడ్డాయి. దీంతో చెరువులు, కుంటల్లో కొంత నీరు చేరింది. ఇకపోతే ప్రాజెక్టులను పరిశీలిస్తే శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి పదిరోజుల్లో పది టీఎంసీల నీరు వచ్చిచేరినట్టు అధికారిక సమాచారం. ప్రస్తుతం ఆ ప్రాజెక్టులో 30 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు చెబుతున్నారు. ఇందులో మూడు టీఎంసీల కాళేశ్వరం జలాలు ఉండగా, మిగతావి గోదావరి పరివాహక ప్రాంతం నుంచి వస్తున్న వరదగా నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం పోచంపాడు ప్రాజెక్టుకు ఎగువ నుంచి 23 వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. ముప్కాల్ పంప్‌హౌస్ నుంచి 4300 క్యూసెక్కుల కాళేశ్వరం జలాలను ఎత్తిపోస్తున్నారు. ఇకపోతే పునరుజ్జీవ పథకంలో భాగంగా ఎస్సారెస్పీ ప్రాజెక్టులోకి జులై ఏడో తేదీన మొదలైన కాళేశ్వరం జలాల ఎత్తిపోత తాత్కాలికంగా నిలిపేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రకటించారు ఎస్సారెస్పీ ప్రాజెక్టులోకి నీటిమట్టం 30 టీఎంసీలు చేరడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు.

రానున్న రోజుల్లో భారీ వర్షాలు

రాష్ట్రంలో వచ్చే నాలుగైదు రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలుజిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడినభారీ వర్షాలు కురుస్తాయనీ, మరికొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందంటూ ఆయా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలెర్ట్ రారీ చేసింది.

ఈ రెండు రోజుల్లో ఆదిలాబాద్, కుమ్రంభీం-ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జయశంకర్-భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు పడనున్నాయని సమాచారం. అలాగే ఉమ్మడి కరీంనగర్, వరంగల్, భువనగిరి, హైదరాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో పలుచోట్ల ఉరుములు, మెరుపుతోకూడిన వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్టు వాతావరణ శాఖ తెలియజేసింది. మంగళవారం నుంచి బుధవారం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం-ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న-సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి-కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్,. హన్మకొండ, జనగమా, సిద్దిపేట, కామారెడ్డి, హైదరాబాద్, భువనగిరి జిల్లాల్లో పలుచోట్ల భారీ వానలు పడనున్నాయి. ఈ మేరకు ఆయా జిల్లాలకు 'ఎల్లో' అలెర్ట్‌ను ప్రకటించింది. బుధవారం నుంచి గురువారం వరకు మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, హబూబాబాద్‌లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని సమాచారం.

ఆయా జిల్లాలకు 'ఆరెంజ్' అలెర్ట్‌ను జారీ చేసింది. ఇక ఆదిలాబాద్, ఆసిఫాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను విడుదల చేసింది. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వానలు కురవనున్నాయంటూ ఆరెంజ్ అలెర్ట్‌ను ప్రకటించింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, కొత్తగూడెం జిల్లాలకు భారీ వర్షసూచన ఉందనీ,ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను హైదరాబాద్ వాతావరణ శాఖ జారీ చేసింది.


సంపాదకీయం

శాస్త్రవేత్తల కృషికి ప్రోత్సాహమేది?

> మతాన్ని రాజకీయాలకు ఉపయోగించుకుంటూ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్న మోడీ... సైన్సుపరంగా చేసే ఆవిష్కరణలను ప్రోత్సహిస్తారని అనుకోవడం అసంభవం. ఇంకోవైపు సైన్సు అవార్డులను బీజేపీ ప్రభుత్వం నిలిపేసింది. ఉపయోగంలేని వాటికి కోట్ల రూపాయలు కట్టబెడుతూ దేశానికి పనికొచ్చే రంగాలకు నిధులివ్వడం లేదంటే... బీజేపీ పాలనలో దేశం పయనం ఏదిశగా పోతుందో అర్థం చేసుకోవచ్చు.

జాబిల్లిపై పరిశోధనల కోసం, భారత రోదసీ యాత్రలో మరో ముందడుగు వేసేందుకు లాండర్‌ను ప్రయోగించడంతో మనదేశం మంచి గుర్తింపును సాధించింది. ఇది విజయం సాధించగలిగితే చంద్రునిపై అడుగుపెట్టే దేశాలలో ప్రపంచంలో అమెరికా, సోవియట్ యూనియన్(రష్యా), చైనా తరువాత ఇండియా నాలుగోస్థానంలో నిలవబోతుంది. ఇంతటి అద్భుత విజయం వెనుక ఎంతో మంది శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, టెక్నీషియన్లు, ఇతర కార్మికుల శ్రమ ఎంతో ఉంది. 17 నెలలుగా జీతాలు లేకున్నా ఇంజినీర్లు చంద్రయాన్ -3 కోసం పనిచేశారు. దేశం సాధించబోయే విజయం కోసం అన్నిటిని దిగమింగుకుని రేయనకా, పగలనకా పనిచేశారు. వారిబాధలను పట్టించుకునేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సమయాన్ని కేటాయించకపోవడం దుర్మార్గం. అదానీ సేవలో తరిస్తున్న మోడీ... ఎన్నోమార్లు వేతనాల కోసం ఇంజినీర్లు అర్జీలు పెట్టుకున్నా కనికరించలేదు. ప్రపంచదేశాల్లో భారతదేశం సాధించేవన్నీ తన విజయాలుగా చెప్పుకుంటూ గొప్పలు పోతున్నారు. దీనికి సంబంధించి ఐఏఎన్ఎస్ వార్తా సంస్థ బయటపెట్టడంతో మోడీ ప్రభుత్వ నిర్వాకం తేటతెల్లమైంది.

ఇప్పటివరకు ఏ దేశం వెళ్లని... చంద్రుని దక్షిణ ధ్రువంపై పరిశోధనల కోసం ఇస్రో చంద్రయాన్-3 ప్రయోగాన్ని చేపట్టింది. లాడర్ నింగిలోకి ఎగరగానే దేశంలో ఉన్నవారే గాకుండా ప్రపంచవ్యాప్తంగా భారతీయులంతా సగర్వంగా తలెత్తుకున్నారు. ఈ చంద్రయాన్3 లాంచ్‌ప్యాడ్‌ను జార్ఖండ్‌లోని రాంచీలో ఉన్న హెవీ ఇంజినీరింగ్ కార్పొరేషన్ (హెచ్ఈసీ) సిద్ధం చేసింది. ఇది కేంద్ర ప్రభుత్వరంగ సంస్థే. గడువుకు ముందే హెచ్ఈసీ 2022 డిసెంబర్‌లోనే ఇస్రోకు అందజేసింది. ఇంత కష్టపడిన ఇంజినీర్లు, ఎగ్జిక్యూటివ్‌లకు గత 17నెలల నుంచి జీతాలు ఇవ్వకపోవడాన్ని ఏమనుకోవాలి. సంస్థలో ఉన్న ఉద్యోగులకు వేతనాలు చెల్లించడం లేదని ఏడాది కాలంగా జాతీయ మీడియాలో కథనాలు వస్తూనే ఉన్నాయి. దాదాపు రూ.1500కోట్ల విలువైన ఆర్డర్లు... ఇస్రో, రక్షణశాఖ, రైల్వే, కోల్ ఇండియా నుంచి వచ్చినప్పటికీ... నిధుల కొరత కారణంగా 80శాతం పనులు హెచ్ఈసీలో నిలిచిపోవడం గమనార్హం. రూ.1000 కోట్ల నిధులు అందించాలని ఎన్నోసార్లు కేంద్ర భారీ పరిశ్రమల శాఖను కోరినా ఫలితం లేకుండా పోయిందనేది హెచ్ఈసీ ఆవేదన. రెండున్నరేండ్లుగా కీలకమైన సీఎండీ పదవి ఖాళీగా ఉండటం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. జీతాల చెల్లింపుల్లో సమస్య ఉన్నా లాంచ్‌ప్యాడ్ సహా ఇతర కీలక సామాగ్రిని ముందే డెలివరీ చేసినట్టు హెచ్ఈసీ పేర్కొంది. చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావడం పట్ల సంతోషంగా ఉందని హెచ్ఈసీ ఇంజినీర్ సుభాష్ చంద్ర ప్రకటించడం వారి హుందాతనానికి నిదర్శనం.




చంద్రయాన్-2 ప్రయోగం సమయంలోనూ ప్రధాని మోడీ శాస్త్రవేత్తల కృషిని మనస్ఫూర్తిగా మెచ్చుకోలేదు. ల్యాండర్ సవ్యంగా దిగకపోవడం ఇస్రోచైర్మెన్ శివన్‌ను ఉద్వేగానికి గురిచేస్తే, మోడీ ఆయనను వెన్నుతట్టి ఓదార్చినట్టు వార్తలు మీడియాలో వచ్చినా అదంతా బూటకమని తేలింది. ఆనాడు నిద్రపోకుండా శాస్త్రవేత్తలతో కలిసున్న మోడీ... ప్రయోగం విఫలమైందన్న కారణంతో శాస్త్రవేత్తలపై రుసరుసలాడుతూ అక్కడి నుండి బయటకెళ్లిన వీడియోలు బయటకొచ్చాయి. విజయవంతమైతే తన కృషిగా చెప్పుకోవడం... విఫలమైతే మరొకరిపై నెట్టేయడం ఆ రోజే దేశమంతా చూసింది. అంతేకాదు. చంద్రయాన్-2 ప్రయోగం ద్వారా దేశానికి కీర్తిప్రతిష్ఠలు తెచ్చిపెడదామని అహెూరాత్రులు శ్రమించిన ఇస్రో శాస్త్రవేత్తల వేతనాల్లోనూ మోడీ ప్రభుత్వం కోత పెట్టింది. ఇస్రో ప్రయోగానికి ముందు ఒక్కొక్కరికి పదివేల రూపాయల వేతనాన్ని కట్ చేసి ఉత్తర్వులు ఇచ్చి శాస్త్రవేత్తల్లో ఆనందాన్ని లేకుండా చేసింది. ఇదేనా మోడీ ప్రభుత్వం శాస్త్రవేత్తలకూ, ఇంజినీర్లకు ఇచ్చే గౌరవం?

ప్రయోగకేంద్రాలను, కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలను పెట్టుబడుదారులకు అప్పజెప్పేందుకే మోడీ ప్రభుత్వం నిధుల జాప్యం చేసినట్టు తెలుస్తోంది. హెచ్ఈసీకి అడిగిన నిధులు ఇవ్వకపోవడానికి ఆ సంస్థను అదానీకి కట్టబెట్టబోతున్నారని సమాచారం. మతాన్ని రాజకీయాలకు ఉపయోగించుకుంటూ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్న మోడీ... సైన్సుపరంగా చేసే ఆవిష్కరణలను ప్రోత్సహిస్తారని అనుకోవడం అసంభవం. ఇంకోవైపు సైన్సు అవార్డులను బీజేపీ ప్రభుత్వం నిలిపేసింది. ఉపయోగంలేని వాటికి కోట్ల రూపాయలు కట్టబెడుతూ దేశానికి పనికొచ్చే రంగాలకు నిధులివ్వడం లేదంటే... బీజేపీ పాలనలో దేశం పయనం ఏదిశగా పోతుందో అర్థం చేసుకోవచ్చు. స్వావలంబన పేరుతో దేశ అవసరాలకు ఉపయోగపడే వాటిని విదేశీయులకు, పెట్టుబడిదారులకు కట్టబెడుతున్న మోడీ దుర్మార్గాన్ని వ్యతిరేకించాలి. కేంద్రప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవాలి. అదేవిధంగా స్వయంశక్తితో ఎదిగేందుకు ఇస్రోకు యావత్ జాతి మద్దతు కొనసాగాలి.

మూడవ ప్రపంచ దేశాల విదేశీ రుణం

> విదేశీ వ్యాపారంలో మూడవ ప్రపంచదేశాలకు ఏర్పడే చెల్లింపుల లోటు అంటే అది ఆ విదేశీ వ్యాపారంలో సంపన్న పెట్టుబడిదారీ దేశాల వద్ద ఏర్పడే చెల్లింపుల మిగులు మాత్రమే. మూడవ ప్రపంచదేశాల సరుకులతో పోల్చితే సంపన్న పెట్టుబడిదారీ దేశాలు ఉత్పత్తి చేసే సరుకులకు ప్రపంచం మొత్తం మీద ఉన్న డిమాండ్ ఎక్కువగా ఉండబట్టే వాటివద్ద ఆ చెల్లింపుల మిగులు ఏర్పడుతుంది. సంపన్న పెట్టుబడిదారీ దేశాల నుండి మూడవ ప్రపంచదేశాలు సరుకులను, సేవలను కొనుగోలు చేస్తాయి. అదే సంపన్న దేశాల వద్ద చెల్లింపుల మిగులు రూపంలో కనిపిస్తుంది.



ప్రభాత్‌పట్నాయక్

సామ్రాజ్యవాద దేశాలతోపాటు జి-20లో భారతదేశం గాని మరేదైనా మూడవ ప్రపంచదేశం గాని పాల్గొనడం వల్ల ఏమిటి ప్రయోజనం? మొత్తంగా మూడవ ప్రపంచదేశాలు ఎదుర్కొంటున్న ఉమ్మడి, తక్షణ సమస్యలను ఆ జి-20 సమావేశాల వేదిక మీద లేవనెత్తగలిగితేనే ఏదైనా ప్రయోజనం ఉంటుంది. భారతదేశం జి-20 దేశాల సమావేశానికి అధ్యక్ష హెూదాలో ఆతిథ్యం ఇవ్వనుంది. మూడవ ప్రపంచదేశాలు ఎదుర్కొంటున్న అత్యంత క్లిష్టమైన సమస్య విదేశీ రుణాల చెల్లింపు సమస్య. ఈ సమస్యను ఆ సమావేశాల్లో భారతదేశం తప్పనిసరిగా లేవనెత్తాలి. అప్పుడే ఆ జి-20 సమావేశాలలో పాల్గొన్నందుకు సార్థకత లభిస్తుంది. ఇంతకీ ఈ విదేశీ రుణాల చెల్లింపు సమస్య ఏమిటి?

సంపన్న పెట్టుబడిదారీ దేశాలు తమ దేశీయ వినిమయాన్ని గాని, తమ స్వంత పెట్టుబడులను గాని కుదించుకుని మిగిల్చిన ఆర్థిక వనరులను మూడవ ప్రపంచదేశాలకు రుణంగా ఇస్తున్నాయని చాలామంది అనుకుంటారు. మరి వాస్తవం ఏమిటి? మూడవ ప్రపంచదేశాలు అంతర్జాతీయ ఆర్థిక సంస్థలనుండి (ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంక్) రుణాలు తీసుకుంటాయి. విదేశీఎగుమతి, దిగుమతుల లావాదేవీలలో వచ్చిన ఆదాయం కన్నా చెల్లించవలసినదే ఎక్కువైనప్పుడు ఆ లోటును భర్తీ చేసుకోడానికి రుణం అవసరం అవుతుంది. ఒకవేళ తీసుకున్న రుణంలో లోటును భర్తీ చేయగా ఇంకా మిగిలిపోతే అప్పుడు ఆ మేరకు విదేశీమారక ద్రవ్యం నిల్వలకు తోడవుతుంది. అప్పుడు దానిమీద చక్రవడ్డీ చెల్లించాల్సి వస్తుంది. అందుకే మూడవ ప్రపంచదేశాలు విదేశీ చెల్లింపుల్లో లోటు ఏ మేరకు ఏర్పడుతుందో ఆ మేరకే విదేశీ రుణం తీసుకుంటాయి. ఈ విదేశీ రుణం ఏర్పాటు చేయడానికి సంపన్న పశ్చిమ దేశాలు తమ వనరులనుండి కొంత భాగాన్ని త్యాగం చేశాయి గనుక ఆ త్యాగానికి బదులు తీర్చుకోడానికి మూడవ ప్రపంచదేశాలు వడ్డీతో సహా ఆ రుణాలను తప్పకుండా తిరిగి చెల్లించాలి. - ఇది సామ్రాజ్యవాద దేశాలు, వారి తైనాతీలుగా వ్యవహరించే ఆర్థిక వేత్తలు ప్రచారంలో పెట్టే వాదన.

చాలా ప్రాథమికమైన ఆర్థిక సూత్రాల దృష్ట్యా చూసినా, ఈ వాదన పూర్తిగా తప్పు. అదెలాగో చూద్దాం... ఏదైనా ఒక సరుకు మార్కెట్‌లో సరఫరా అవుతున్నమేరకు దానికి డిమాండ్ లేదనుకుందాం. అప్పుడు ఆ తేడాను మూడు విధాలుగా సర్దవచ్చు. మొదటిది: ఆ సరుకు ధర తగ్గవచ్చు. రెండవది: ఆ సరుకును అంతటినీ మార్కెట్‌లోకి విడుదల చేయకుండా కొంతభాగాన్ని నిల్వగా అట్టిపెట్టవచ్చు. మూడవది: దాని ఉత్పత్తిని తగ్గించేయవచ్చు. అయితే, సాధారణంగా వినిమయ వస్తువుల ధరలను, సేవల ధరలను గుత్తాధిపతులు నిర్ణయిస్తారు. అందువలన వాటి ధరలు మార్కెట్‌లో పడిపోవు (ఆ గుత్తాధిపతులు కావాలని తగ్గిస్తే తప్ప). అదే విధంగా సరుకుల నిల్వలను ఎక్కుకాలం పాటు నిల్వ ఉంచుకోరు. వాటిని ఏదోవిధంగా తొందరగా వదిలించుకుంటారు. అందుచేత ఒకానొక సరుకుకు మార్కెట్‌లో డిమాండ్ గనుక తగ్గితే, ఆ సరుకు ఉత్పత్తిని తగ్గించడం జరుగుతుంది. అంటే మార్కెట్‌లో ఆ సరుకుకు ఎంత డిమాండ్ ఉండబోతోందో ఆ మేరకే ఆ సరుకు ఉత్పత్తి జరుగుతుంది. అందుకే పెట్టుబడిదారీ విధానాన్ని డిమాండ్-నియంత్రిత వ్యవస్థ అంటాం (సరుకు అవసరాన్ని బట్టి గాక ఆ సరుకును కొనగలిగేవారు ఎందరుంటారో ఆమేరకే ఉత్పత్తి చేయడం). పెట్టుబడిదారీ వ్యవస్థలో ప్రజల కొనుగోలుశక్తి తగ్గుతూనే ఉంటుంది గనుక స్థూల ఉత్పత్తి గాని, అదనపు ఉద్యోగాల కల్పన గాని జరగదు.

విదేశీ వ్యాపారంలో మూడవ ప్రపంచదేశాలకు ఏర్పడే చెల్లింపుల లోటు అంటే అది ఆ విదేశీ వ్యాపారంలో సంపన్న పెట్టుబడిదారీ దేశాల వద్ద ఏర్పడే చెల్లింపుల మిగులు మాత్రమే. మూడవ ప్రపంచదేశాల సరుకులతో పోల్చితే సంపన్న పెట్టుబడిదారీ దేశాలు ఉత్పత్తి చేసే సరుకులకు ప్రపంచం మొత్తం మీద ఉన్న డిమాండ్ ఎక్కువగా ఉండబట్టే వాటివద్ద ఆ చెల్లింపుల మిగులు ఏర్పడుతుంది. సంపన్న పెట్టుబడిదారీ దేశాల నుండి మూడవ ప్రపంచదేశాలు సరుకులను, సేవలను కొనుగోలు చేస్తాయి. అదే సంపన్న దేశాల వద్ద చెల్లింపుల మిగులు రూపంలో కనిపిస్తుంది. ఆ మేరకే ఆ సంపన్నదేశాలు రుణాలను మూడవ ప్రపంచదేశాలకు ఇస్తాయి. అంతే తప్ప తమ దేశీయ వినిమయాన్నో, దేశీయ పెట్టుబడులనో తగ్గించుకుని (త్యాగం చేసి) రుణాలు ఇవ్వవు (క్రెడిట్ కార్డుల సదుపాయం అంతిమంగా బ్యాంకులకే లాభం కాని వినియోగదారుడికి కాదు. మూడవ ప్రపంచదేశాల విదేశీ రుణం కూడా అలాంటిదే).

అంతే కాదు. సంపన్న దేశాలు మూడవ ప్రపంచ దేశాలకు ఇచ్చే రుణాలు వాస్తవానికి అవి అదనంగా చేసే పొదుపు మాత్రమే. ఉదాహరణకు ఒకానొక సంపన్న దేశం 100డాలర్లను రుణంగా ఇచ్చిందనుకుందాం. అది ఆ దేశం చేసిన పొదుపు. 100డాలర్ల మేరకు పొదుపు చేయగలగాలంటే ఆ దేశం ఎంత వినిమయం అదనంగా చేయాలి? లెక్క కోసం ఆ దేశం వినిమయం-పొదుపు నిష్పత్తి 100:25గా ఉందనుకుందాం (అంటే 25డాలర్ల పొదుపు చేయాలంటే 100డాలర్ల వినిమయం అదనంగా పెంచాలి). ప్రస్తుత ఉదాహరణలో 100డాలర్ల పొదుపునకు గాను ఆ దేశం 400డాలర్ల మేరకు దేశీయ వినిమయాన్ని పెంచాలి. అంటే ఒక సంపన్న దేశం మూడవ ప్రపంచదేశానికి ఇచ్చే రుణం తన దేశీయ వినిమయాన్ని తగ్గించుకుని త్యాగం చేసి ఇచ్చేది కాదు సరికదా, అందుకోసం తన దేశీయ వినిమయాన్ని మరింత పెంచుతుంది. ఈ రుణాన్నే ఇవ్వకపోతే ఆ సంపన్నదేశం తన దేశీయ వినిమయాన్ని అంతగా పెంచుకోగలిగేది కాదు. దేశీయ వినిమయం పెరగడం అంటే ఆ మేరకు ఆ సంపన్న దేశంలో ఉపాధి కూడా పెరుగుతుంది. ఆ విధంగా మూడవ ప్రపంచదేశాలకు ఇచ్చే రుణం ఫలితంగా సంపన్న దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలను మరింత బలపరుచుకోగలుగుతాయి. అంతే తప్ప త్యాగం చేసి కోల్పోయేది ఏమీ ఉండదు.

ఇప్పుడు ఈ సంపన్న దేశాలు మూడవ ప్రపంచ దేశాలకు ఇచ్చిన రుణం మొత్తాన్ని మాఫీ చేశాయి అనుకుందాం. దానివలన ఆ సంపన్న దేశాలు ఏం కోల్పోతాయి? రుణాన్ని మాఫీ చేసేనాటికన్నా ముందు సంపన్న దేశాలు ఉండే పరిస్థితికి, మాఫీ చేశాక ఏర్పడే పరిస్థితికి తేడా ఏముంటుంది? నిజానికి రుణం ఇచ్చిననాటికన్నా వాటిని మాఫీ చేసేనాటికి ఆ సంపన్నదేశాలలో వినిమయం గాని ఉపాధి కాని మెరుగుపడతాయి (వ్యక్తుల విషయంలో కూడా అప్పు తీసుకున్నవాడు వడ్డీ నిమిత్తం చెల్లించేది అసలు కన్నా కూడా ఎక్కువైపోయే సందర్భాలు చాలానే ఉంటాయి. అటువంటి సందర్భాల్లో అసలును మాఫీ చేయమని అడగడం కద్దు). ఇలా రుణాలను మాఫీ చేయాలనే డిమాండ్ బలంగా మూడవ ప్రపంచదేశాలవైపు నుండి తలెత్తకుండా ఉండాలనే సంపన్న దేశాల ప్రతినిధులు, వారి తైనాతీలుగా ఉండే ఆర్థికవేత్తలు, బ్రెట్టన్‌వుడ్ సంస్థలు ఈ "త్యాగం" సిద్ధాంతాన్ని ముందుకు తెస్తున్నాయి. నిజానికి ఈ తరహా సిద్ధాంతాలనే మార్క్స్ "వికృత ఆర్థిక సిద్ధాంతాలు" అని తూర్పారబట్టాడు. అంతేగాక సంపన్న దేశాలవద్ద ఉండే ఆర్థిక వనరులను తమ స్వంత అవసరాలకు వాడుకోకుండా రుణాలుగా ఇస్తున్నట్టు చిత్రించడం ద్వారా వాటివద్ద పరిమితంగానే ఆర్థిక వనరులు



ఉన్నాయన్న అభిప్రాయాన్ని కలిగిస్తున్నారు.

ప్రసిద్ధ ఇంగ్లీష్ ఆర్థిక వేత్త జాన్ మేనార్డ్ కీన్స్ మహామాంద్యం కాలంలో ఒక వ్యాఖ్య చేశాడు. అది పైకి చూడడానికి చాలా విడ్డూరంగా అనిపిస్తుంది. అతనేం అన్నాడో చూడండి... ప్రభుత్వ ప్రాజెక్టుల్లో కార్మికులను పనిలో పెట్టి వాళ్ళని ముందు కొన్ని గోతులు తవ్వమని, ఆ తర్వాత వాటిని పూడ్చివేయమని ఆదేశించి అందుకోసం వాళ్ళకి కూలీగా 100డాలర్లు చెల్లిస్తే దానివలన సమాజానికి లాభం కలుగుతుంది. అటువంటి పనికిమాలిన ప్రాజెక్టులకోసం చేసే 100డాలర్ల ఖర్చు వలన సమాజంలో అదనంగా 300డాలర్ల మేరకు వినిమయం పెరుగుతుంది. వినిమయం పెరిగిన మేరకు అదనపు ఉపాధి అవకాశాలు కూడా కలుగుతాయి. దాని వలన సమాజంలో మెరుగైన పరిస్థితులు ఏర్పడతాయి. ఇప్పుడు మూడవ ప్రపంచదేశాలకు ఇచ్చిన రుణాన్ని మాఫీ చేసే విషయంలోనూ ఇదే సామ్యం వర్తిస్తుంది. ఆ విధంగా మాఫీ చేసినా సంపన్న దేశాలు నష్టపోయేదేమీ లేదు.

బహుశా ఇదే దృక్పథంతో బ్రాండ్ట్ కమిషన్ సిఫార్సు చేసివుండాలి. సంపన్న దేశాలు తమ జీడీపీలో ఒక శాతం మొత్తాన్ని కడుపేద దేశాల రుణాల మాఫీ నిమిత్తం కేటాయించాలని ఆ కమిషన్ సిఫార్సు చేసింది. ఆ విధంగా మాఫీ చేయడం వలన సంపన్న దేశాలకు నష్టం రాదు సరికదా మాఫీ చేసిన మొత్తానికి మూడు, నాలుగు రెట్లు తమ స్వంత దేశాల్లో వినిమయం, ఉపాధి పెరుగుతాయి.

ఇంతదాకా మనం మూడవ ప్రపంచదేశాలు కేవలం సంపన్న పశ్చిమ దేశాలవద్దనే రుణాలు తీసుకుంటున్నాయి అన్న కోణం నుండి చర్చించాం. కాని కొంత రుణాన్ని అవి చైనానుండి కూడా పొందుతున్నాయి. సంపన్న దేశాల బ్యాంకుల మధ్యవర్తిత్వంతో అందుకు సంబంధించిన లావాదేవీలు జరుగుతాయి. చైనాతో బాటు కొన్ని చమురు ఉత్పత్తి చేసే దేశాలు కూడా ఈ రుణాలిస్తాయి. అయితే చైనాకు గాని చమురు ఉత్పత్తి చేసే దేశాలకు గాని పైన చెప్పిన వాదనలు వర్తించవు. దానికి కారణం చైనా గాని, చమురు ఉత్పత్తి దేశాలు గాని డిమాండ్-నియంత్రిత వ్యవస్థలుగా లేవు (వినిమయ సరుకుల ఉత్పత్తి, సేవల ఉత్పత్తి ప్రధానంగా ఉండేది సంపన్న పశ్చిమ దేశాలలో. అక్కడ డిమాండ్-నియంత్రిత వ్యవస్థ ఉంటుంది. కాని చైనాలో, చమురు ఉత్పత్తి దేశాలలో వాటితోబాటు వ్యవసాయం లేదా సహజవనరుల ఉత్పత్తి కూడా ఉంటుంది). అందుచేత మూడవ ప్రపంచ దేశాలు చైనాతో, చమురు ఉత్పత్తి దేశాలతో రుణాల విషయంలో వేరే విధంగా ఏర్పాటు చేసుకోవాలి. పశ్చిమ దేశాల బ్యాంకుల ద్వారా కాకుండా ఆ దేశాలతో నేరుగా సంప్రదింపులు జరిపి రుణాల విషయంలో మాఫీని గాని రాయితీలను గాని పొందాలి. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థమీద సంపన్న పశ్చిమదేశాల పెత్తనం బలహీనపడుతోంది గనుక చైనాతో గాని చమురు ఉత్పత్తి దేశాలతో గాని నేరుగా సంప్రదింపులు జరపడానికి అవకాశాలు మెరుగయ్యాయి.

ఇక సంపన్న దేశాలిచ్చిన రుణాల విషయంలో ఆ దేశాలేవో త్యాగాలు చేసేసి రుణాలిస్తున్నాయన్న తప్పుడు అభిప్రాయాన్ని వదిలించుకుని రుణాలను తిరిగి చెల్లించే విధివిధానాలను తమ తమ దేశాల ఆర్థిక వ్యవస్థల ప్రయోజనాలకు అనుగుణంగా ఉండేవిధంగా మార్చడానికి ఒత్తిడి చేయాలి. ఐఎంఎఫ్ ప్రతిపాదించే "ఉద్ధరణ" ప్యాకేజీలు నిజానికి రుణాలు తీసుకునే దేశాల ఆర్థిక వ్యవస్థలను, ఆ దేశాల ప్రజల జీవన పరిస్థితులను దారుణంగా దెబ్బతీస్తున్నాయి.

అయితే ఏ ఒక్క మూడవ ప్రపంచదేశమూ సంపన్న దేశాలకు ఈ విధమైన ప్రతిఘటనను ఇచ్చి తన దేశ ప్రయోజనాలకు అనుగుణంగా ఉండే విధంగా రుణ బకాయిల చెల్లింపుల షరతులను తిరగరాయగలిగిన పరిస్థితి లేదు. కాని ఉమ్మడిగా అన్నిదేశాలూ కలిసికట్టుగా నిలవగలిగితే కొన్ని రాయితీలనైనా సాధించవచ్చు. ఉదాహరణకు: అన్ని దేశాలూ ఉమ్మడిగా పట్టుపడితే, రుణ బకాయిల చెల్లింపునకు ఇప్పుడు విధిస్తున్న గడువులకు బదులు, ప్రతీ దేశమూ తన ఎగుమతుల ద్వారా లభించే ఆదాయంలో ఒకానొక శాతాన్ని రుణబకాయిల నిమిత్తం చెల్లించేట్టు కొత్త నిబంధనలు ఉండాలని ఒత్తిడి చేయవచ్చు. అలాగే చెల్లించవలసిన మొత్తాన్ని కూడా గణనీయంగా తగ్గించుకోవచ్చు. ఇది సాధ్యపడాలంటే రుణగ్రహీత దేశాల మధ్య ముందస్తు సంప్రదింపులు జరగాలి. ఆ తర్వాత రుణదాతలతో బేరసారాలు జరగాలి. జి-20లో సభ్య దేశంగా ఉన్న భారతదేశం ఇటువంటి దిశగా చొరవ తీసుకోవాలి. **(స్వేచ్ఛానుసరణ)**

కమ్ముకుంటున్న 'కరువు' మేఘాలు



అన్నదాతల ఇంట్లో సిరులు కురిపిస్తూ దేశం, రాష్ట్రం అన్నపూర్ణగా వెలుగొందేలా చేసే వానాకాలం సీజన్ గడిచిపోతోంది. మన దేశంలో ఉత్తరాదిన అతివృష్టి, దక్షిణాదిన అనావృష్టి తాండవించే ఛాయలు కమ్ముకున్నాయి. ఈ సీజన్‌లో వాతావరణ పరిస్థితులు, అడపా దడపా పడే వర్షాలతో రాష్ట్రంలో పంటల సాగు చేయడంలో అనూహ్య పరిణామాలు కొనసాగుతున్నాయి. జూన్, జూలై నెలలో వర్షాలు తగినంత లేకపోవడంతో విత్తనాలు వేసినా మొలకెత్తకపోవడం, అక్కడక్కడ మొలకెత్తినవి కూడా ఎండిపోవడం జరుగుతున్నది. దీంతో మళ్లీ మళ్లీ విత్తనాలు, వరి నార్లు పో(వే)యాల్సి వస్తుంది. ఇలా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 36లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యా యని సమాచారం. అందులో సుమారు 4లక్షలకు పైగా ఎకరాలు దెబ్బతిన్నట్టు తెలుస్తోంది. వరి 2లక్షల ఎకరాలు, పత్తి లక్షన్నర ఎకరాలు, మొక్కజొన్న, కంది ఇతర పంటలు కలిపి మరో 50వేల ఎకరాలలో మూడుసార్లు విత్తనాలు వేయడం గమనార్హం. వర్షాకాలం సీజన్‌లో అరకొర వర్షపాతంతో రైతులు వారి పొలాల్లో మూడుసార్లు విత్తనాలు నాటినవి తడిలేక మొలకెత్తకపోవడంతో రైతులకు ఆర్థిక భారం పెరిగిపోతుంది. ఇప్పటికీ వానలులేక పంటల సాగుకు తీవ్ర ఆలస్యమవుతున్నది. దీంతో రైతులు ప్రతిరోజు విత్తనాలు నాటి మేఘాల వైపు చూస్తున్నారు. ప్రతిరోజూ వాతావరణం మేఘావృతం అవ్వడం... ఉక్కపోతగా ఉంటుంది. కానీ వర్షం మాత్రం పడటం లేదు. మబ్బు కావడమే తప్ప భారీ వర్షాల జాడే లేదు. ఇలా మన రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల్లో రాష్ట్ర రైతాంగం బెంబేలెత్తిపోతున్నది. వర్షం కురవకపోగా, వర్షాకాల సీజన్ దాటిపోతున్న తరుణంలో కరువు ఛాయలు కమ్ముకుంటున్నాయని ఆవేదన చెందుతున్న పరిస్థితి ఉంది. ఇది ఇలాగే ఉంటే కరువును ఎదుర్కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడానికి సంసిద్ధం కావాల్సి ఉంది.

వర్షపాతం ఆధారంగా కరువును అంచనా వేస్తారు.



మేకిరి దామోదర్
9573666650

దానికి కొన్ని ప్రత్యేక నిబంధనలున్నాయి. వరుసగా ఇరవై ఒక్క రోజులు వర్షం పడకపోతే కరువు ఛాయలు నెలకొన్నట్టుగా భావిస్తారు. అలాగే ఇరవై ఒక్క రోజుల నుండి 28 రోజులు వర్షం కురవ(పడ)కపోతే "కరువు" కింద అంచనా వేస్తారు. ఇకపోతే 28 నుంచి 43 రోజులు వానరాకపోతే "తీవ్రమైన కరువు"గా నిర్ణయిస్తారు. అలాగే పడాల్సిన దానికన్నా 19శాతం లోపు వర్షపాతం తక్కువ పడితే "లోటు" వర్షపాతంగా, 35శాతం లోపు పడితే "కరువు" ప్రాంతంగా 35 పైన పడకపోతే "తీవ్రమైన కరువు"గా భావిస్తారు. వర్షం పడాల్సిన దానికంటే 25శాతం లోపు ఉన్న జిల్లాలు మన రాష్ట్రంలో ఇప్పుడు 30 ఉండగా 20 శాతం లోపు జిల్లాలు సంగారెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్, నారాయణఖేడ్, నల్గొండ, నాగర్‌కర్నూలు జిల్లాలున్నాయి. ప్రభుత్వ గణాంకాల మేరకు వానాకాలంలో 1.34కోట్ల ఎకరాల్లో పంటలు వేయాలి. కానీ వర్షాభావంతో సాగు విస్తీర్ణం తగ్గినట్టు తెలుస్తోంది. ఈ పరిస్థితులు ఇలానే మరో పది రోజులు కొనసాగితే, వరి మినహా తక్కువ కాలంలో పండే మెట్ట పంటల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలి. ఆ వైపుగా రైతులను చైతన్యపరచాల్సి ఉందని వ్యవసాయశాఖ నిపుణులు సూచిస్తున్నారు. ఇలాంటి కరువు పరిస్థితుల నుండి ప్రభుత్వాలు గుణపాఠం నేర్చుకొని ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు వానాకాలంకంటే ముందే మరమ్మతులు చేస్తే ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొనే అవకాశం తక్కువ ఉండేది. కొద్దిపాటి వర్షం పడినప్పటికీ ఆ నీరును వృథా కాకుండా చివరి ఆయకట్టు వరకు సాగునీరు వెళ్లేలా ప్రణాళికలు, విధి విధానాలు అమలు జరపాల్సి ఉంది. రుతుపవనాల రాక ఆలస్యంతో పాటు ఎల్‌నినో వాతావరణ పోకడతో మన దేశంలో 70శాతం వర్షపాతానికి కారణమయ్యే నైరుతి రుతుపవనాలను దెబ్బతీసినట్టు సమాచారం. వర్షాలు తగ్గడానికి దీని ప్రభావం ఉండచ్చనే అంచనా. ఇది ఆహార ఉత్పత్తులపైన కూడా పడితే పంటల దిగుబడులు తగ్గి నిత్యవసరాలకు కూడా కొరత ఉండే ప్రమాదం ఉంది. దీని ఫలితంగా ధరలు కూడా పెరిగే అవకాశం కూడా కనిపిస్తున్నది. ఈ ప్రత్యేక అసాధారణ, వాతావరణ పరిస్థితులు, కరువు పరిణామాల నుండి రైతాంగాన్ని, ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది.

వ్యవసాయశాఖ, రెవెన్యూ శాఖలను వెంటనే అప్రమత్తపరిచి తాజా పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, కరువు కోరల నుండి రైతాంగాన్ని, ప్రజలను కాపాడాలి. వెంటనే రాష్ట్రం ఈ ప్రత్యేక నివేదికలు కేంద్రానికి పంపిస్తూ, రాజకీయాలకతీతంగా రాబోయే విపత్తు నుండి ప్రజలను కాపాడాల్సి ఉంది. మొన్నటిదాకా కరోనా విజృంభనతో అతలకుతలమైన ప్రజలు, ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న వేళ మరోరూపంలో కరువు మేఘాలు కమ్ముకుంటున్నాయి. ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండటం ఎంతో అవసరం. ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తే ఆహార, ఆర్థిక సంక్షోభం వైపు దారి తీస్తుంది. ప్రభుత్వాలకు స్థితప్రజ్ఞత, ముందుచూపు ఎంతో అవసరం. ఇది రైతుల సమస్య మాత్రమే కాదు. యావత్ భారతజాతి సమస్యగా భావించాలి.

జనగణన ఒక జాతీయ అవసరం

> మాజీ దౌత్యవేత్త, ప్రముఖ రచయిత పవన్ కుమార్ వర్మ "ఈ దేశంలో కుల వ్యవస్థ ద్వారా నిర్మితమైన ఆర్థిక జరుగుబాటు ఉన్నది, అందుచేత వీలైనంత మేరా సమాజంలో ఏ రకమైన అంతరాలు ఉన్నవో తెలుసుకుంటే వాటికి పరిష్కారాలు కనుక్కోవడం సులభం" అని అభిప్రాయపడ్డారు. భూమి, ఉత్పత్తి కారకాలు ఇప్పటికీ కొందరి చేతిలోనే బంధీఅయి ఉన్న సందర్భంలో ఇలాంటి గణాంకాలు సేకరించడం వల్ల పరిపాలనకు సౌలభ్యం ఏర్పడుతుంది. కానీ ఇలాంటి లెక్కలు సేకరించిన తర్వాత బయటపడిన వాస్తవాలు రాజకీయంగా కొందరికి తిరోగమన ఫలితాలు ఇస్తాయేమోనన్న భయం పాలకులను వెంటాడుతున్నట్లు ఉంది.



జి. తిరుపతయ్య
9951300016

అన్ని వనరుల్లో మానవ వనరు అత్యంత ప్రధానమైనది. దానిని క్రమబద్ధీకరించుకోవడం ఎంతో అవసరం. మానవ వనరుకు సంబంధించిన దశ, దిశ ఎప్పటికప్పుడు స్థిరీకరించుకోవాలంటే దానికి సంబంధించిన సమాచారం క్రమం తప్పని విధంగా సర్వ జనుల కనుసన్నల్లో ఉండాల్సిందే. ఓ దశాబ్దం క్రితం నుండి 'ప్రివెంటివ్ హెల్త్ చెకప్' అనే కాన్సెప్ట్ బహుళ ప్రాచుర్యంలోకి వచ్చింది. ఆ తర్వాతి నుండి మనుషులు సంవత్సరానికో లేదా డాక్టర్ల సూచన మేరకో మెడికల్ టెస్టులన్నీ చేయించుకుని ఏవైనా రుగ్మతలు తలెత్తే ప్రమాదాలు కనపడితే సరైన ట్రీట్‌మెంట్ తీసుకోవడం ద్వారా తమ ఆయుః ప్రమాణాలను పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇలా ప్రివెంటివ్ హెల్త్ చెకప్ చేయించుకున్న వారిలో 90శాతం మంది అకస్మాత్తుగా సంభవించే గుండెనొప్పి లాంటి ప్రమాదాల నుండి బయటపడుతున్నారట! నిజానికి మోటార్ వెహికల్స్ సర్వీసింగ్‌కు సంబంధించినంత ఫాలోఅప్ మనుషుల ఆరోగ్యానికి లేదు. అలా ఒక క్రమబద్ధమైన ఫాలోఅప్ ఉంటే ఆయుఃవృద్ధితో పాటు జీవన ప్రమాణాలు కూడా పెరుగుతాయి. ఇదే రకమైన అంశాన్ని దేశానికి వర్తింపజేస్తే ప్రతిఫలాలు ఎలా ఉంటాయో ఆలోచించండి. కనీసం పదేండ్లకోసారైనా దేశ జనాభాకు సంబంధించిన గణాంకాలన్నీ సేకరించకపోతే భవిష్య ప్రణాళికలు, పథకాలు, విధానాలు, దిద్దుబాటు చర్యలు వంటివన్నీ ఎలా రూపొందించుకుంటాం? కానీ ఈ అంశంపై కేంద్ర పాలనాధికార వ్యవస్థ నిర్లక్ష్యం వహిస్తున్న సంకేతం కనిపిస్తున్నది. రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా తాజా ఉత్తర్వుల ప్రకారం 2024 జనవరి 1 వరకు అడ్మినిస్ట్రేటివ్ బౌండరీలన్నింటిని తటస్థీ కరిస్తున్నట్లు (ఫ్రీజ్) ప్రకటించారు. దీంతో ఆ తేదీ వరకు ఏ రకమైన జనాభా లెక్కల ప్రక్రియ మొదలు కాదు అని అర్థమైంది. 2020లో జరగవలసి నటువంటి జనాభా లెక్కలు కరోనా మహమ్మారి కారణంగా వాయిదా వేయబడ్డవి. అయితే ఇదే సమయంలో జనాభా లెక్కలు పూర్తి చేయవలసి ఉన్న అమెరికా చైనా బ్రెజిల్ వంటి దేశాలు ఆ పనిని ఇప్పటికే పూర్తిచేశాయి. మన పొరుగు దేశమైన బంగ్లాదేశ్ 2022లో జనగణన పూర్తి చేసింది. 1979లో చివరిసారిగా జనాభా లెక్కలు నిర్వహిం చిన ఆఫ్ఘనిస్తాన్ లాంటి అస్తవ్యస్తమైన దేశం తప్ప చాలా దేశాలు ఆ ప్రక్రియను పూర్తి చేశాయి.

భారతదేశంలో యంగ్ ఇండియా, అనగా ఎక్కువ మంది యువకులు ఉన్న దేశం, అని చెప్పుకుంటున్నాం. కానీ అనేక స్వచ్ఛంద సంస్థల రిపోర్టుల ద్వారా సమాజంలోని వివిధ అంశాలలో భయపెట్టే వాస్తవాలు బయట పడుతున్నవి. ఉదాహరణకు పిల్లల్లో పెరుగుతున్న పౌష్టికాహార లోపం, వయసుకు తగ్గ బరువు లేకపోవడం, వయసుకు మించిన రోగాల బారిన పడడం, నాణ్యమైన విద్యా ప్రమాణాలు గ్రామీణ భారతంలో పూర్తిగా పడిపోవడం, ఫర్టిలిటీ రేటు, వృద్ధాప్య సంరక్షణ వంటివన్నీ ఉన్నవి. జనాభా లెక్కలు అంటే కేవలం మనుషుల సంఖ్య, స్త్రీ పురుష నిష్పత్తి మాత్రమే కాదు. ఏయే ప్రాంతాల్లో ఎంత జనసాంద్రత ఉన్నది వారి జీవన విధానాలు ఎలా ఉన్నవి, ఏయే వృత్తులలో ఎంతమంది నిర్దిష్టంగా ఉన్నారు, నిత్యం పెరుగుతున్న వలసల కారణంగా ఏయే ప్రాంతాలు, రంగాలు ప్రభావితం అవుతున్నవి, క్రమం తప్పని నిర్దిష్టమైన ఆదాయాలు కలిగిన జనాభా ఏప్రాంతంలో ఉన్నది, పూర్తిగా అసంఘటితమైన జనాభా ఎక్కడ ఉన్నది, వారి వెనుకబాటుతనానికి కారణాలేమిటి అనే అనేక అంశాలను ఒడిసి పట్టినప్పుడే కదా కావలసిన దిశా నిర్దేశం చేసుకోవడానికి వీలుంటుంది. వృద్ధులు, వితంతువులు, అనాథలు, స్పెషల్ ఛిల్డ్రన్‌గా పిలువబడే వారందరి సమాచారం రాష్ట్రాలు అమలుపరిచే కొన్ని పథకాలు లేకుంటే బయటపడే అవకాశం లేదు. ఈ జనాభా లెక్కల గణాంకాలు కేవలం ప్రభుత్వానికి మాత్రమే కాదు అనేక డిపార్ట్‌మెంట్లకు సంస్థలకు ఈ డేటా ఎంతో ఉపయోగపడుతుంది. ఏయే ప్రాంతాలలో ఎలాంటి కంపెనీలు నెలకొల్పాలి, ఎలాంటి వయసున్న వారికి ఏ విధమైన వస్తు సేవల అవసరాలు ఎక్కడెక్కడ ఉన్నవి అనే అంశాలు ముందస్తుగానే తెలిస్తే



కావలసిన విధంగా సంస్థలను నెలకొల్పడానికి అవకాశం ఉంటుంది. ఆర్థిక పెట్టుబడి మాదిరిగా మానవ వనరు కూడా ఒక చోట స్థిరంగా ఉండటం లేదు. అంచేత పాలనా సౌలభ్యం కోసం నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణ, నిధుల కేటాయింపులూ జరగాలి. కాకిలెక్కలు గాకుండా కచ్చితమైన వివరాలుంటే, పోలీసు వ్యవస్థకు కూడా చాలా వెసులుబాటుంటుంది.

1881నుండి భారత దేశంలో జనాభా లెక్కలు ప్రారంభమయ్యాయి. అప్పటినుండి నిరాఘాటంగా కొనసాగిన ఈ ప్రక్రియ రెండవ ప్రపంచ యుద్ధ సమయంలోనూ ఆగిపోలేదు. అలాంటిది ఇప్పుడు తాత్సారం చేయబడుతుంది. కరోనా మహమ్మారి ప్రభావం తగ్గిపోయింది, జనాభా లెక్కల సేకరణకు కావలసినంత యంత్రాంగం ఉన్నప్పటికీ కేంద్ర అధికార సంస్థలు వెనకడుగు వేయడానికి కేవలం రాజకీయ కారణాలే కనిపిస్తున్నవి. జనాభా లెక్కల గడువు ఏర్పడిన తర్వాత సేకరించవలసిన వివరాలపై వివాదాలు మొదలయ్యాయి. ముఖ్యంగా వెనుకబడిన తరగతుల వివరాలను గత 70ఏండ్ల కింద మాత్రమే నమోదు చేశారు. ఆ తర్వాతి కాలాలలో దానిని విస్మరించారు. అంచేత ఇప్పుడు వెనుకబడిన తరగతుల, వివిధ ప్రాంతాల కులాలకు సంబంధించిన డేటా సేకరిం చాలని అనేక రాజకీయ పార్టీలు పట్టుబట్టాయి. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధమైన రిజర్వేషన్లు, నిధుల కేటాయింపులు జరుగుతున్నాయి. వీటిల్లో సమతుల్యత సాధించాలంటే జనాభా లెక్కల వివరాలుండాలి. "ఒకరు డిమాండ్ చేస్తే మేము ఎందుకు చేయాలి" అన్న ధోరణితో దానిని నిరాకరించడమే గాక జనాభా లెక్కల సేకరణని వాయిదా వేస్తూ వస్తున్నారు. ఇది చాలా తప్పు. మాజీ దౌత్యవేత్త, ప్రముఖ రచయిత పవన్ కుమార్ వర్మ "ఈ దేశంలో కుల వ్యవస్థ ద్వారా నిర్మితమైన ఆర్థిక జరుగుబాటు ఉన్నది, అందుచేత వీలైనంత మేరా సమాజంలో ఏ రకమైన అంతరాలు ఉన్నవో తెలుసుకుంటే వాటికి పరిష్కారాలు కనుక్కోవడం సులభం" అని అభిప్రాయపడ్డారు. భూమి, ఉత్పత్తి కారకాలు ఇప్పటికీ కొందరి చేతిలోనే బంధీఅయి ఉన్న సందర్భంలో ఇలాంటి గణాంకాలు సేకరించడం వల్ల పరిపాలనకు సౌలభ్యం ఏర్పడుతుంది. కానీ ఇలాంటి లెక్కలు సేకరించిన తర్వాత బయటపడిన వాస్తవాలు రాజకీయంగా కొందరికి తిరోగమన ఫలితాలు ఇస్తాయేమోనన్న భయం పాలకులను వెంటాడుతున్నట్లు ఉంది. ఆదివాసీలు గిరిజనుల రాజకీయ ప్రభావం ఈ మధ్య కాలంలో పెరిగింది. వారికి సంబంధించిన వివరాల్లో మార్పులు రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తాయోనన్న భయమూ ఓ కారణమే! మనది మదర్ ఆఫ్ డెమాక్రసీ అని చెప్పుకుంటున్నారు కాని దానిని డెమాక్రసీ ఆఫ్ ఈక్వేషన్స్ (అస్థిత్వ సమీకరణల ప్రజాస్వామ్యం)గా ఏనాడో మార్చేశారు. ఎన్నికలకు ముందు రెండేండ్ల నుండే సమీకరణల ఆధారంగా పాలన సాగిస్తే అది నిజమైన ప్రజాస్వామ్యమెలా అవుతుంది. "కుల వ్యవస్థ కొనసాగాలి కానీ అందులో ఉన్న లొసుగులను మరిచిపోయి అందరూ మతం పేరిట ఐక్యంగా ఉండాలన్న" ద్వంద్వ వైఖరి వల్ల ఇది జరుగుతున్నది. లింగ, కుల, మత, ప్రాంతాల వారిగా ఎవరెవరి ఆర్థిక స్థోమతలేవో తెలిపే సాధనం ఈ జనగణన ప్రక్రియ. జనాభా లెక్కలు సేకరించకుండానే "ఫలానా మతం వారు బహు భార్యత్వాన్ని పాటిస్తూ వారి జనాభాను విపరీతంగా పెంచుకుంటున్నారు" అనే విధమైన సంకేతాలిస్తూ, కొన్ని జాతులను, మతాలను మినహాయి స్తూనే ఉమ్మడి పౌరస్మృతి ప్రస్తావనను ముందుకు తేవడం విచారకరం. క్రమం తప్పని జనగణన చేయక పోవడం దేశానికి అపకారంతో సమానం. కారణాలేవైనా దీనికి ఒడిగట్టడం నేరం.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 59,980	▼ 20
22 క్యారెట్లు	- 54,980	▼ 20
కిలో వెండి	- 81,800	▼ 300

గచ్చిబౌలి పీఎస్‌లో కస్టోడియల్ డెత్

(మొదటిపేజీ తరువాయి)

బయటకు వెళ్లి వస్తామంటే.. నితీష్‌తోపాటు అక్కడే సెక్యూరిటీగా పనిచేస్తున్న దీపక్, పింటు అడ్డుకున్నారు. దీంతో కార్మికులకు సెక్యూరిటీ గార్డులకు మధ్య గొడవ జరిగింది. ఇద్దరు కార్మికులు, సెక్యూరిటీ గార్డులు కొట్టుకున్నారు. ఈ విషయంపై డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు నితీష్‌తో పాటు దీపక్, పింటును గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. గాయపడిన కార్మికులను ఆస్పత్రికి తరలించారు. ఆదివారం ఉదయం 7.30 నుంచి 8 గంటల సమయంలో పోలీస్ స్టేషన్‌లో ఉన్న నితీష్ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. వెంటనే పోలీసులు సమీపంలోని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ చనిపోయాడు. అయితే, గచ్చిబౌలి పోలీసుల తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

కస్టోడియల్ డెత్‌గా కేసు : డీసీపీ శిల్పవల్లి

సెక్యూరిటీ గార్డు మృతి కస్టోడియల్ డెత్ అవుతుంది కాబట్టి దీనిపై కేసు నమోదు చేశాం. సైబరాబాద్ సీపీ ఆదేశాల మేరకు బాలానగర్ జోన్‌కు చెందిన ఏసీపీ అధికారితో దర్యాప్తు చేయిస్తున్నాం. మృతదేహానికి మేజిస్ట్రేట్, టీం ఆఫ్ డాక్టర్ల ఆధ్వర్యంలో పోస్టుమార్టం చేయిస్తాం. పూర్తి విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.

విద్యారంగం అస్తవ్యస్తం

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్ష నిర్వహించలేదు. ఇది విమర్శలకు తావిస్తున్నది. విద్యారంగం పరిస్థితి, ఉపాధ్యాయుల సమస్యలు, పర్యవేక్షణ వ్యవస్థ, విద్యార్థుల ఇబ్బందులు, సకాలంలో పుస్తకాలు, యూనిఫారాలు అందజేయడం వంటి వాటిపై సమీక్ష నిర్వహించి అధికారులకు దిశానిర్దేశం చేయాల్సిన సీఎం ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. బదిలీలు, పదోన్నతుల్లేక ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇవి హైకోర్టులో కేసు వల్ల వాయిదా పడుతూ వస్తున్నాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం దానిపై కేంద్రీకరించి కోర్టు అనుమతి పొందడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ఇంకోవైపు విద్యాశాఖపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశాన్ని ఈనెల ఏడున హైదరాబాద్‌లో నిర్వహించారు. దీనికి మంత్రి కేటీఆర్ హాజరు కాలేదు. దీంతో ఆ సమావేశం పూర్తిస్థాయిలో అన్ని అంశాలనూ చర్చించకుండానే ముగిసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'మన ఊరు-మనబడి, మన బస్తీ-మనబడి' కార్యక్రమం సైతం పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. తొలిదశలో చేపట్టిన 9,123 బడుల్లో పనులు పూర్తి కాలేదు. నిధుల కొరతతో కొన్ని బడుల్లో ఇంకా పనులే ప్రారంభం కాలేదన్న విమర్శలు వస్తున్నాయి. ఇటీవలే కేసీఆర్ మనవడు హిమాన్షు కేశవనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేశారు. ఆ బడి పరిస్థితి చూస్తే కన్నీళ్లు వచ్చాయంటూ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అన్నారు. అయితే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఇలాగే ఉందంటూ ఉపాధ్యాయులు వాపోతున్నారు. అయినా వాటి బలోపేతంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించడం లేదు. ఇంకోవైపు రాష్ట్రంలో 22 వేల ఉపాధ్యాయ ఖాళీలున్నాయి. మరోసారి టెట్ నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో విద్యావాలంటీర్లను తీసుకోవడానికి కూడా కసరత్తు చేయడం లేదు. దీంతో సబ్జెక్టు టీచర్ల కొరతతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలనీ, ఆలస్యమైతే విద్యావాలంటీర్లను నియమించాలని పలు సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

రివర్స్ పంపింగ్‌కు బ్రేక్

- 10 రోజుల్లో ఎస్సారెస్పీలో నింపింది 2.6 టీఎంసీలు
- సీఎం కార్యాలయ ఆదేశాలతో కాళేశ్వర్ నీటి పంపింగ్ నిలిపివేత



నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కాళేశ్వరం జలాల రివర్స్ పంపింగ్‌ను ఆపేశారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి ఎత్తిపోస్తున్న ముప్కాల్ పంప్‌హౌస్ మోటార్లను ఆపారు. సీఎం కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల నేపథ్యంలో సోమవారం పంపింగ్ నిలిపివేశారు. ఈనెల 7వ తేదీన లాంఛనంగా కాళేశ్వరం జలాలను ముప్కాల్ పంప్‌హౌస్ ద్వారా మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, స్పీకర్ పోచారం ప్రారంభించారు. ఈ పది రోజుల్లో పంపింగ్ ద్వారా శ్రీరాంసాగర్‌లోకి 2.6 టీఎంసీల నీటిని ఎత్తిపోసినట్టు పంప్‌హౌస్ అధికారులు తెలిపారు. సోమవారం సాయంత్రం శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో 30.147 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గోదావరి ఎగువ ప్రాంతం నుంచి ఉదయం 20 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరగా.. సాయంత్రానికి 15 వేల క్యూసెక్కులకు తగ్గింది. ముప్కాల్ పంప్‌హౌస్ ద్వారా సోమవారం మధ్యాహ్నం వరకు 4350 క్యూసెక్కుల మేర నీటిని ఎత్తిపోశారు. సాయంత్రానికి పంపింగ్ నిలిపివేశారు. రోజూ అర టీఎంసీ నీటిని ప్రాజెక్టులోకి విడుదల చేస్తామని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రకటించినప్పటికీ.. రోజుకు 0.2 నుంచి 0.3 టీఎంసీలు మాత్రమే విడుదల చేశారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు మాత్రమే పంప్‌లను నడిపారు. పంప్‌హౌస్ నుంచి కాళేశ్వరం నీటిని విడుదల సమయంలో ప్రాజెక్టులో నీరు 20.89 టీఎంసీల నీరు నిల్వ ఉండగా.. ప్రస్తుతం అది 30.14 టీఎంసీలకు పెరిగింది. పంప్‌హౌస్ నుంచి 2.6 టీఎంసీ నీరు ప్రాజెక్టులో చేరగా.. 6.65 టీఎంసీల నీరు ఎగువ ప్రాంతాల నుంచి వచ్చి చేరింది.

రివర్స్ పంపింగ్ నిలుపుదలపై మంత్రి ప్రశాంత్‌రెడ్డి ప్రకటన విడుదల చేశారు. 'వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వానాకాలం సాగు కోసం 40 టీఎంసీలు అవసరమవుతాయనే అంచనాతో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం ద్వారా రివర్స్ పంపింగ్ స్టార్ట్ చేశాం. ప్రస్తుత రివర్స్ పంపింగ్ నీటితో, వరద నీటి ద్వారా ఎస్సారెస్పీ నీటి మట్టం 30 టీఎంసీలకు చేరుకున్నది' అని వెల్లడించారు. వర్షాకాల సాగుకు రైతులకు సాగునీటికి ఢోకా లేదని తెలిపారు. పైగా 'కాళేశ్వరం జలాలు రోజుకు అర టీఎంసీ చొప్పున పది రోజులుగా ఎస్సారెస్పీలోకి నింపామని' మంత్రి ప్రకటనలో పేర్కొన్నారు. రెండు, మూడు రోజులుగా ఎస్సారెస్పీ పరిసర ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండటం.. ప్రాజెక్ట్‌లోకి ఎగువ నుంచి వరద నీరు చేరుతుండటంతో పంపులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. కొద్ది రోజులపాటు వర్షాలు, ఎగువ నీటిని అంచనా వేసి అవసరం ఉంటే మళ్ళీ రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని నింపే ప్రక్రియ పున:ప్రారంభిస్తామని ప్రకటించారు.

ఈవీఎం-వీవీప్యాట్
సరిపోల్చడంపై సమాధానమివ్వాలి
కేంద్ర ఎన్నికల కమిషన్‌కు మూడు వారాల గడువు.. సుప్రీంకోర్టు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎంలు), ఓటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ (వీవీపీఏటీ) నుంచి లెక్కించాలని డిమాండ్ చేస్తూ ఎన్జీవో అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించాలని కేంద్ర ఎన్నికల కమిషన్ (సీఈసీ)ని సుప్రీంకోర్టు సోమవారం కోరింది. వ్యవస్థను చొరబడకుండా చేయడానికి పోల్ బాడీ తప్పనిసరిగా పని చేస్తుందని పేర్కొన్నప్పటికీ, యంత్రాల యూనిట్లు ఒకదానితో ఒకటి లెక్కించబడాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం, దాదాపు 2 శాతం ఈవీఎంల కౌంట్‌లు వీవీప్యాట్‌తో సరిపోలుతున్నాయని ఏడీఆర్ తరపు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ పేర్కొన్నారు. దీనికి సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బేలా ఎం త్రివేదిలతో కూడిన ధర్మాసనం స్పందిస్తూ "మీరు అతిగా అనుమానిస్తున్నారు. సీఈసీ ఇప్పటికే ఈ సిస్టమ్‌పై పని చేస్తుందని మేము ఖచ్చితంగా అనుకుంటున్నాము. గత పిటిషన్ విచారణలో తాము దానిపై పని చేస్తున్నామని కమిషన్ చెప్పింది" అని పేర్కొంది. 2 శాతం కంటే తక్కువ ఈవీఎంలు వివిప్యాట్‌తో సరిపోలుతున్నాయని ప్రశాంత్ భూషణ్ వాదించగా, వాటికి సరిపోల్చాల్సిన మానవశక్తి అవసరంతో సహా అనేక ఇతర అంశాలను కూడా ఈసీఐ పరిగణనలోకి తీసుకోవాలని కోర్టు పేర్కొంది.

భూషణ్ స్పందిస్తూ ఈవీఎంలను ట్యాంపర్ చేయడం, హ్యాక్ చేయడం సాధ్యం కాదని తాను నమ్ముతున్నప్పటికీ, వ్యవస్థకు మరింత విశ్వసనీయతను



కల్పించడానికి కొన్ని విధానపరమైన మార్పులు అవసరమని అన్నారు. "వీవీప్యాట్‌ని ఈవీఎంలతో పోల్చాలని మేము కోరుకుంటున్నాం. తద్వారా ఎలాంటి వ్యత్యాసాలు ఉండవు" అని ఆయన అన్నారు. దీనికి స్పందించిన ధర్మాసనం వ్యవస్థను మెరుగుపరచడానికి తీసుకున్న చర్యలను ఎన్నికల సంఘం వివరించాలని పేర్కొంది. "ఈ పిటిషన్ కాపీని ఎన్నికల సంఘం స్టాండింగ్ కౌన్సెల్‌కు అందజేయండి. వాటిని పరిశీలించేందుకు మూడు వారాల సమయం ఇస్తాం. వారి సమాధానాలు సిద్ధంగా ఉన్నాయని మేం భావిస్తున్నాం" అని ధర్మాసనం తెలిపింది.

2019 నుంచి ఇలాంటి పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని, తదుపరి విచారణ తేదీలో ఈ పిటిషన్‌లన్నింటినీ కలిపి తీసుకోవచ్చని న్యాయస్థానం తన ఆదేశాలలో పేర్కొంది. 2019 డిసెంబర్‌లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో 347 నియోజకవర్గాల్లో ఓట్ల లెక్కింపునకు, ఓట్ల సంఖ్యకు మధ్య ఆరోపించిన వ్యత్యాసాలపై విచారణ కోరుతూ ఏడీఆర్, కామన్ కాజ్ దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించాలని సుప్రీం కోర్టు ఈసీఐని కోరింది.

భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికలలో డేటాలోని వ్యత్యాసాలను పరిశోధించడానికి పటిష్టమైన విధానాన్ని రూపొందించడానికి ఈసీఐకి ఆదేశాలు ఇవ్వాలని కోరింది. 2019 డిసెంబర్‌లో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా చేసిన మరో అభ్యర్థనను కూడా సుప్రీం కోర్టు విచారించింది. మొయిత్రా తన అభ్యర్థనలో ఆలస్యమైన ప్రస్తుత పద్ధతికి బదులుగా 48 గంటలలోపు తుది ఎన్నికల ఫలితాలు, ఓటు షేరును తప్పనిసరిగా ప్రచురించాలని కోరింది.

బెంగాల్‌లో టీఎంసీతో పొత్తు ఉండదు
అక్కడ బీజేపీ, తృణమూల్‌కు వ్యతిరేకంగా పోరాడుతాం
సంఖ్యను పెంచుకోవడానికి ప్రతిచోటా చిన్న పార్టీల కోసం బీజేపీ వెతుకుతుంది
సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పశ్చిమ బెంగాల్‌లో అధికార తృణముల్ కాంగ్రెస్ తో ఎటువంటి పొత్తు ఉండదని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి స్పష్టం చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికలలో ఐక్యత కోసం ప్రతిపక్ష పార్టీలు సమావేశాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో, పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీతో ఎలాంటి పొత్తు ఉండదని సోమవారం సీతారాం ఏచూరి పేర్కొన్నారు. వామపక్షాలు, కాంగ్రెస్‌లతో పాటు లౌకిక పార్టీలు రాష్ట్రంలో బీజేపీతో పాటు టీఎంసీని ఎదుర్కొంటాయని తెలిపారు. టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ, ఇతర నేతలు హాజరయ్యే రెండు రోజుల సమావేశ వేదిక వద్ద విలేకరులతో మాట్లాడిన ఏచూరి 2004లో వామపక్ష-కాంగ్రెస్ కూటమిని అధికారంలోకి తీసుకొచ్చిన విధానాన్ని ప్రస్తావించారు. "ప్రతి రాష్ట్రంలోనూ పరిస్థితి భిన్నంగా ఉంటుంది. ఈ పరిస్థితుల్లో బీజేపీకి ప్రయోజనం చేకూర్చే ఓట్ల విభజన తక్కువగా ఉండేలా చూడడమే మా ప్రయత్నం. ఇది కొత్త విషయం కాదు. 2004లో వామపక్షాలకు 61 సీట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించి 57 గెలిచాం... ఆ తరువాత మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ఏర్పడి 10 సంవత్సరాలు నడిచింది" అని అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో వామపక్షాలు, కాంగ్రెస్‌లతో పాటు లౌకిక పార్టీలు బిజెపి, టిఎంసిలకు వ్యతిరేకంగా పోరాడుతాయని ఆయన అన్నారు. ఇది ఏ రూపంలో ఉంటుందో తర్వాత నిర్ణయించబడుతుందని పేర్కొన్నారు. అలాగే 2004లో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు దారి తీసిన మార్గం కూడా ఇదేనని అన్నారు. రాష్ట్రంలో ఇటీవల ముగిసిన పంచాయతీ ఎన్నికలలో జరిగిన హింసాకాండపై వామపక్షాలు కూడా మమతా బెనర్జీపై విమర్శలు ఎక్కుపెట్టాయి.

బీజేపీతో పాటు 31 పార్టీలు ఉన్నాయని వాదిస్తున్నందుకు ఏచూరి ఈశాన్య రాష్ట్రాల్లోని అతిపెద్ద పార్టీలు, శివసేన (ఉద్ధవ్ ఠాక్రే), అకాలీదళ్‌తో కలిసి లేవని అన్నారు. ఇప్పుడు వారు తమ సంఖ్యను పెంచుకోవడానికి చిన్న పార్టీలను తమవైపు లాక్కొనేందుకు ప్రతిచోటా వెతుకుతున్నారని ఏచూరి పేర్కొన్నారు. ప్రధాని మోడీపై ప్రతిపక్షాల ముఖం ఏమిటనే ప్రశ్నకు ఏచూరి సమాధానం ఇస్తూ 2004లో అటల్ బిహారీ వాజ్‌పేయి స్థాయికి మించి లెఫ్ట్-కాంగ్రెస్ కూటమి విజయం సాధించిందని గుర్తు చేశారు. "ప్రతిపక్షాల ఐక్యత 2004 ఎన్నికల్లో లాంటిది. ప్రతిపక్షాల ముఖం విషయానికొస్తే, వాజ్‌పేయి వంటి ప్రజాకర్షక నాయకుడు బీజేపీకి ముఖంగా ఉన్నప్పుడు కూడా, 2004లో మన్మోహన్ సింగ్ ప్రధాని అయినప్పుడు మేము వారికి సమాధానం ఇచ్చాం" అని ఆయన అన్నారు. బెంగళూరులో జరిగే రెండు రోజుల సమావేశానికి 26 ప్రతిపక్ష పార్టీల అగ్రనేతలు హాజరుకానున్నారు. అక్కడ ఉమ్మడి కనీస కార్యక్రమంపై చర్చ ప్రారంభించి, 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఎదుర్కోవడానికి ఉమ్మడి ఆందోళన ప్రణాళికను ప్రకటించే అవకాశం ఉంది.

ఖమ్మం జిల్లా రైతులతో ఎంపీ రవిచంద్ర భేటీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పావడ్‌వల్లి-జాన్‌వహెడ్-మిర్యాలగూడ ప్రతిపాదిత రైల్వేలైన్ అలైన్మెంట్ మార్చాలని కోరుతూ ఖమ్మంరూరల్, ముదిగొండ, నేలకొండపల్లి మండలాలకు చెందిన రైతులు సోమవారం ఎంపీ రవిచంద్రను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపాదిత రైల్వేలైన్ అలైన్మెంట్ వల్ల బడుగు, బలహీన వర్గాలకు చెందిన సన్న, చిన్న కారు రైతులకే ఎక్కువగా నష్టం వాటిల్లనున్నందని తెలిపారు. అందువల్ల దీన్ని మార్చాల్సిన ఆవశ్యకతపై గురించి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, బండి పార్థసారథిరెడ్డిలతో కలిసి సీఎం దష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కషి చేస్తానని హామీనిచ్చారు.

ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా...

(మొదటిపేజీ తరువాయి)

మేరకే ఇస్తున్నామని ట్రాన్స్‌కో, జెన్కో సీఎండీ ప్రభాకర్ రావు వెల్లడించిన విషయాన్ని గుర్తుచేశారు. మీడియా వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రభాకర్ రావు పారియారని ఎద్దేవా చేశారు. రైతువేదికల వద్ద విద్యుత్ సరఫరాపై చర్చించాలన్న బీఆర్‌ఎస్ పిలుపును స్వాగతించారు. ఈ రకంగానైనా, ఇన్నాళ్లకు రాష్ట్రంలో పాలన, అవినీతి తదితర అంశాలపై చర్చించే అవకాశం దొరికిందన్నారు. ఇవే వేదికల వద్దకు వచ్చే బీఆర్‌ఎస్ నాయకులను నిలదీయాలనీ, నిర్బంధించాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయనపిలుపునిచ్చారు.

త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరాపై నియంత్రణ పాటిస్తున్నామనీ, 24 గంటల విద్యుత్‌ను సింగిల్ ఫేజ్‌గా ఇస్తున్నామంటూ ట్రాన్స్ కో సీఎండీ, అధికారులు చెబుతున్నారని తెలిపారు. తమ పార్టీ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సబ్ స్టేషన్‌లో లాగ్‌బుక్‌ల ద్వారా విద్యుత్ సరఫరా బండారాన్ని బయటపెట్టారని తెలిపారు. ఆ దెబ్బకు రాష్ట్రంలోని అన్ని సబ్‌స్టేషన్ల నుంచి లాగ్‌బుక్‌లను సీజ్ చేశారని చెప్పారు. ఎనిమిది గంటల నుంచి 10 గంటలలోపే కరెంటును సరఫరా చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నారని వెల్లడించారు.

'నిరంతర సరఫరా కోసం విద్యుత్ కొనుగోలు చేస్తున్నామనీ, అందుకోసం రూ.16 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్టు రికార్డుల్లో చూపిస్తున్నారు. ఎక్కువ గంటలు సరఫరా చేస్తున్నట్టు చూపించి కేసీఆర్ కుటుంబం దోచుకుంటున్నది. కేంద్రంలో గత కాంగ్రెస్ పాలనలో దేశంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెరిగింది. దీంతో కేంద్రం తక్కువ ధరకే విద్యుత్‌ను అమ్మేందుకు ముందుకొచ్చింది. అయినా కేసీఆర్ సర్కార్ కొనుగోలు చేయలేదు. కేటీపీఎస్ 2015లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి రూ.5,280 కోట్లకు టెండర్ పిలిచింది. ఉత్తరాఖండ్ ప్రభుత్వం 2,400 మెగావాట్ల థర్మల్ పవర్ ఉత్పత్తికి రూ.14 వేల కోట్లకు టెండర్ పిలిచింది. ఒక్క మెగావాట్‌ను రూ.5.50 కోట్లకు ఉత్పత్తి చేయొచ్చని బీహెచ్‌ఈఎల్ టెండరు దక్కించుకుంది. ఎన్టీపీసీ 1,600 మెగావాట్ల ఉత్పత్తికి రూ.10,997 కోట్లకు టెండరు పిలిచింది. అంటే రూ.6.80 కోట్లకే ఒక ఒక మెగావాట్ ఉత్పత్తి చేసేలా టెండరు వేసింది....' అని రేవంత్ వెల్లడించారు.

సూపర్ క్రిటికల్ టెక్నాలజీ ద్వారానే థర్మల్ విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు నాటి యూపీఏ ప్రభుత్వం 2011-12లో చట్టం తెచ్చిందని రేవంత్ గుర్తుచేశారు. సబ్ క్రిటికల్ టెక్నాలజీతో కాలుష్యం పెరిగిపోతున్నదనీ, బొగ్గు వినియోగం ఎక్కువ తుందని ప్రపంచం తిరస్కరించిందని తెలిపారు. అయితే సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ గుజరాత్ ఇండియా బుల్స్ వద్ద రూ.1,000 కోట్లు లంచం తీసుకుని ఆ టెక్నాలజీని తెచ్చారని ఆరోపించారు. దీన్ని దీన్ని 7,290 కోట్లకు బీహెచ్‌ఈఎల్‌కు అప్పగించారు. అయితే ఇందులో బీహెచ్‌ఇఎల్ కేవలం ఎలక్ట్రో మిషన్లను మాత్రం తయారు చేయగా, మిగిలిన నిర్మాణ తదితర పనులను ప్రయివేటుకు అప్పగించారని తెలిపారు. పైకి ప్రభుత్వరంగ సంస్థ బీహెచ్‌ఇఎల్‌కు ఇస్తున్నట్టుగా చూపిస్తూ, పరోక్షంగా తమ అనుయాయులకే పనులను అప్పగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో 1,080 మెగావాట్ల భద్రాద్రి థర్మల్ ప్రాజెక్టు టెండరు విలువను పెంచి... ఒక మెగావాట్‌ను ఉత్పత్తి చేసేందుకు రూ.9.70 కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. మొత్తంగా కేసీఆర్ కేటీపీఎస్‌లో రూ.945 కోట్లు, భద్రాద్రిలో రూ.4,538 కోట్లు, యాదాద్రిలో రూ.9,384 కోట్లు అంటే రూ.14 వేల కోట్లకుపైగా అవినీతికి పాల్పడ్డారని రేవంత్ తెలిపారు. అంటే 30 శాతం కమిషన్ నొక్కిన దొంగ కేసీఆరే అని తెలిపారు. ఉత్పత్తి వ్యయం పెరగడంతో ఆ భారం రకరకాల ఛార్జీల రూపంలో ప్రజల నుంచి వసూలు చేస్తున్నారని చెప్పారు.

కేటీఆర్‌ను అడ్డుకోండి....

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి కేటీఆర్‌ను ఎక్కడికక్కడ అడ్డుకోవాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఏది కావాలంటే అది తెచ్చుకోగల సమర్థుడైన రాహుల్ గాంధీ త్యాగాల కుటుంబం నుంచి వచ్చారని తెలిపారు. ప్రజల కోసం భారత్ జోడో యాత్రతో మంచుకొండల్లో, మండుటెండల్లో తిరిగిన ఆయన్ను విమర్శించే స్థాయి పగలు, రాత్రికి తేడా తెలియని కేటీఆర్ కు లేదని విమర్శించారు. దుడ్లు, బుడ్లు, బెడ్లు తప్ప ఆయనకు ఏమి తెలియదని ఎద్దేవా చేశారు.

నిజంగా బంగారు తెలంగాణ అయితే....

రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చామని చెబుతున్న సీఎం కేసీఆర్ అదే నిజమైతే తాను గజ్వేల్ నుంచి పోటీ చేసి... సిట్టింగ్ లందరికీ సీట్లు ఇవ్వాలని రేవంత్ సవాల్ విసిరారు. గజ్వేల్ నుంచి పోటీ చేయకుండా కేసీఆర్ ఎందుకు పారిపోతున్నారని ప్రశ్నించారు. సిట్టింగ్‌లందరికి సీట్లిచ్చేందుకు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు.

ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రమాదం

- లారీ ఢీకొని ముగ్గురు మృతి
- ఇద్దరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-శామీర్‌పేట

లారీ అదుపు తప్పి డివైడర్ పై నుంచి దూసుకెళ్లి అవతలి వైపు వెళ్తున్న బొలెరో వాహనాన్ని, టాటా కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణం కోల్పోయారు. ఈ ఘటన మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓఆర్ఆర్‌పై 66స్టోన్ వద్ద సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం 7గంటల సమయంలో ఔటర్‌రింగ్ రోడ్డు 66స్టోన్ వద్ద కీసర వైపు వెళతున్న ఓ లారీ అదుపు తప్పి డివైడర్ పైనుంచి దూసుకెళ్లి అవతలి వైపు వెళ్తున్న బొలెరో వాహనాన్ని, కారును ఢీకొట్టింది. దాంతో లారీ డ్రైవర్ సహా ఇబ్రహీంపట్నం రాయపోల్‌కు చెందిన బొలెరో వాహనంలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి తరలించారు. కారులో ప్రయాణిస్తున్న కరీంనగర్‌కు చెందిన డాక్టర్ కిషోర్‌రెడ్డి, ఈసీఐఎల్‌కు చెందిన డ్రైవర్ నాగులుకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని శ్రీకార ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వృత్తివిద్యా ఉపాధ్యాయుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పాఠశాల విద్యాశాఖ వృత్తి విద్యా ఉపాధ్యాయుల సంఘం (పీఆర్‌వీటీయూటీఎస్) నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గొడిశల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పోతిగంటి వెంకట్‌రెడ్డి తిరిగి ఎన్నికయ్యారు. సోమవారం హైదరాబాద్‌లో పీఆర్‌వీటీయూటీఎస్ సమావేశంలో పీఆర్టీయూటీఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి పాల్గొన్నారు. వృత్తి విద్యా ఉపాధ్యాయులకు హైకోర్టు 1990, అక్టోబర్ 30 నుంచి సర్వీసును ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరిన విషయంపై జీవో ఇప్పిస్తామంటూ వారు చెప్పారు. వృత్తి విద్యా ఉపాధ్యాయులను స్కూల్ అసిస్టెంట్లుగా గుర్తించేందుకు ప్రయత్నిస్తామని రఘోత్తంరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బలగం సినిమాలో నటించిన వృత్తి విద్యా ఉపాధ్యాయ సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు భిక్షమయ్యను సన్మానించారు.

రుణమాఫీ చేయాలి : పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రైతులకు రూ.ఒక లక్ష రుణమాఫీ చేయాలని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ పాలనలో మార్క్‌ఫెడ్ నిరుపయోగంగా మారిందనీ, సబ్సిడీ విత్తనాలు ఇవ్వడం లేదని విమర్శించారు.

19 నుంచి పాలిటెక్నిక్ కాలేజీల్లో స్లైడింగ్
28 వరకు స్పాట్ అడ్మిషన్లకు అవకాశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం తుదివిడత కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా సీట్లు కేటాయించిన అభ్యర్థులకు మంగళవారం వరకు రిపోర్టు చేసేందుకు గడువున్నది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, పాలిసెట్ ప్రవేశాల కన్వీనర్ వాకాటి కరుణ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 19, 20 తేదీల్లో కాలేజీల్లో అంతర్గత బ్రాంచీల మార్పు (స్లైడింగ్)నకు అవకాశముందని తెలిపారు. ఆ సీట్ల మార్పునకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఈనెల 23న సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. అలాట్‌మెంట్ ఆర్డర్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఈనెల 24 వరకు కాలేజీల్లో రిపోర్టు చేసేందుకు అవకాశముందని వివరించారు. ఈనెల 28 వరకు ప్రభుత్వ, ప్రయివేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. అయితే స్పాట్ అడ్మిషన్లకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేసుకుంటేనే అర్హులని తెలిపారు. పూర్తి వివరాలకు హ్ట్టప్స్://టిస్ పోలీసెట్.నిక్.ఇన్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. అయితే స్పాట్ అడ్మిషన్లలో ప్రవేశం పొందే అభ్యర్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం వర్తించబోదని స్పష్టం చేశారు.

వెంకన్నను ఉద్యోగం నుంచి తొలగించాలి
చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి : పీడీఎస్‌యూ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వెంకన్న కోచింగ్ సెంటర్ నడుపుతున్న వెంకన్నను ఉద్యోగం నుంచి తొలగించి, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి మహేష్, ప్రధాన కార్యదర్శి ఎస్వీ శ్రీకాంత్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వెంకన్న కోచింగ్ సెంటర్ గత పదేండ్లుగా హైదరాబాద్‌లోని విద్యానగర్ వద్ద హిందీ మహావిద్యాలయ పక్కన నడుపుతున్నారని తెలిపారు. ఆయన ప్రభుత్వ ఉద్యోగి అని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా విధుల్లో ఉన్నారని వివరించారు. ప్రభుత్వ లెక్చరర్‌గా ఆయన విధులను నిర్వహించకుండా, అక్కడి విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా పేద, బడుగు, బలహీన వర్గాలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఆయన ఏ ఇతర ప్రయివేటు విద్యాసంస్థల్లోగానీ, కోచింగ్ సెంటర్లో గానీ బోధించరాదని తెలిపారు. కానీ ఆయన ప్రభుత్వ విధులను నిర్వహించకుండా ప్రయివేట్ కోచింగ్ సెంటర్ పెట్టి ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. దానికి ఎటువంటి అనుమతుల్లేవని తెలిపారు. అయినా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, విద్యార్థుల దగ్గర రూ.వేలల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. గత పదేండ్లుగా ఆయన ప్రభుత్వ ఉద్యోగ విధులకు హాజరవ్వకుండా, ప్రయివేట్ కోచింగ్ సెంటర్ నడుపుతున్నా ఉన్నతాధికారులు చూసీ చూడనట్టు ఉంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంకన్నను ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తూ రూ.కోట్లు అక్రమంగా సంపాదించిన వెంకన్నపై చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే పెద్దఎత్తున దశలవారీగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

నవతెలంగాణ
ఎల్బీనగర్-చార్మినార్
మంగళవారం । 18 జులై । 2023 6

ఘటాల ఊరేగింపులో పాల్గొన్న కాంగ్రెస్ నేత యుగంధర్ రెడ్డి



నవతెలంగాణ-బాలానగర్

ఆషాడ మాసం అమ్మవారి బోనాల జాతర సందర్భంగా బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్ గూడలో ఫలారం బండి ఊరేగింపును సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు రాత్రి ఫలారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని పలు బస్తీలల్లో అంగరంగ వైభవంగా కొనసాగించారు. యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలందరూ సుభిక్షంగా, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని దర్శించుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎడ్ల ప్రభాకర్, బాలానగర్ డివిజన్ మాజీ ఉపాధ్యక్షుడు ఆకుల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సామ మహేశ్వర్ రెడ్డి శుభాకాంక్షలు



నవతెలంగాణ-వనస్థలిపురం

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రచార కమిటీ కో చైర్మెన్‌గా నియమితులైన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సామా మహేశ్వర్ రెడ్డి సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సామా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తాను కాంగ్రెస్ ప్రజలకు చేస్తున్న సేవలకి ఆకర్షితునై, కాంగ్రెస్ పార్టీలో తన కింద కార్యకర్తలకి సేవలు అందిస్తున్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మహా సముద్రం అని, ప్రతీ పిల్ల కాలవ సముద్రంలో కలవాల్సిందేనని తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో చైతన్య , సూర్య , నర్సింహా , హేమంత్ , వంశీ తదితరులు ఉన్నారు.

ముగిసిన లాల్‌దర్వాజ బోనాల ఉత్సవాలు

- చివరి రోజు ఘటాల ఊరేగింపు
- ఉప్పుగూడ మహంకాళి దేవాలయంలో రంగం కార్యక్రమం





నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

లాల్‌దర్వాజా శ్రీ సింహవాయిని మహంకాళి అమ్మవారి ఆషాఢమాసం బోనాల ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. తొమ్మిది రోజులుగా అమ్మవారిని రోజుకొక రూపం శాకంబరిగా.. సరస్వతి మాతగా.. దుర్గామాతగా.. అన్నపూర్ణాదేవిగా.. శక్తి స్వరూపిణిగా అలంకరించి. అమ్మవారిని కొలిచారు. ఆలయ అధికారిక పోతరాజు అశ్విన్ కుమార్ ముదిరాజ్ పూల బండ గ్రౌండు నుంచి బస్తీలోని వాడవాడల తిరుగుకుంటూ మేళ తాళాల మధ్య డప్పు వాయిద్యాలతో వీరంగం చేస్తూ అమ్మవారిని దర్శించుకున్నారు .

ఘటాల ఊరేగింపు

బస్తీలోని ఉమ్మడి దేవాలయాల ఉత్సవ కమిటీకి సంబంధించిన అన్ని దేవాలయాల నుంచి ఘటాల ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పలు రాష్ట్రాల నుంచి వచ్చిన వివిధ రకాల కళాకారులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుగా డప్పు వాయిద్యాలు వాయిస్తూ దేవతామూర్తుల శకటాల మధ్య ఘటాల ఊరేగింపు నిర్వహించారు. వేలాది మంది భక్తులు పరిసర ప్రాంతాల నుంచి వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి ఈ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

అందరూ చల్లగా ఉండాలి

ఉప్పుగూడ మహంకాళి దేవాలయంలో సాయంత్రం నాలుగున్నర గంటలకి భవిష్యవాణి కార్యక్రమం నిర్వహించారు. సుశీలమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో అమ్మవారి అవతారంలో సుశీలమ్మ మాట్లాడారు. ఈ సంవత్సరం పూజలు ఘనంగా జరిగాయని, వారానికి ఒక పూజ లెక్క చాలా బాగా జరిపించారని, తనకు సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజలకు, భక్తులకు ఎలాంటి కష్టనష్టాలు వచ్చినా తన దగ్గరికి వచ్చి పూజించాలని, మిమ్మల్ని కాపాడడానికి ఎల్లవేళలా ఉన్నానని పలికారు.

ఆలయ చైర్మెన్ మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ ఆషాడ మాసం బోనాలు ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఈ బోనాలకు ప్రభుత్వం ద్వారా, మున్సిపల్ సిబ్బంది ద్వారా, పోలీస్ శాఖ ద్వారా సహాయ సహకారాలు రావడంతో ఎలాంటి సమస్యలు లేకుండా జరుపుకున్నామని చెప్పారు. అమ్మవారు శాంతించాలని, తమకు అదే పదవేలని, అమ్మవారి కరుణాకటాక్షాలు ఇలాగే ఉంటే ఇకముందు ఇలాగే జరిపిస్తామని తెలిపారు. బస్తీ వాసులను రాష్ట్ర ప్రజలందర్నీ అమ్మవారు చల్లంగా చూడాలని, వర్షాలు బాగా పడాలని, దేశం రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని అమ్మవారిని తాము కోరుకున్నామన్నారు. తాము తలపెట్టిన శివాలయం కూడా వచ్చే సంవత్సరంలోగా పూర్తి చేస్తామని తెలిపారు. దానికి సంబంధించి ప్రజల సహకారం చాలా ఉందని, అమ్మవారి కరుణాకటాక్షాలు కూడా ఉంటే శివాలయ నిర్మాణం కూడా తొందరగా జరుగుతుందని అన్నారు .ఈ

చదువుతోనే బంగారు భవిష్యత్తు

- ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా



నవతెలంగాణ- చైతన్యపురి

చదువుతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుం దని ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్తా అన్నారు. ఆర్కే పురం డివిజన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అల్కాపురిలో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యా ర్థిని, విద్యార్థులకు ప్రతిభా పురస్కార కార్యక్రమం సోమ వారం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో ఉందన్నారు. ప్రతీ విద్యార్థి గమ్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధన దిశగా కృషి చేయాలన్నారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తాడేపల్లి వెంకటేశం, జిల్లా మాజీ అధ్య క్షులు శ్రీ అర్థం లక్ష్మయ్య , ఆర్కేపురం డివిజన్ అధ్యక్షులు పొద్దుటూరు శ్రీనివాస్ గుప్త, ప్రధాన కార్యదర్శి నాగేం ద్రయ్య , వేణుమాధవ్ , మహిళా డివిజన్ గౌరవ అధ్యక్షులు లక్ష్మీ సుబ్రహ్మణ్యం, సద్గుణ, ధనలక్ష్మి, శ్రీలత, వాణిశ్రీ , పద్మావతి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి



నవతెలంగాణ-తుర్కయాంజల్

తుర్కయాంజల్ మున్సిపాల్టీ 7వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆ వార్డు యువజన విభాగం నూతన అధ్యక్షుడిగా నియమితులైన వినోద్ అన్నారు. సోమవారం ఆయన తన నివాసంలో నవతెలంగాణతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకముంచి తనకు ఈ పదవి కట్టబెట్టినందుకు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-చైతన్యపురి

సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి వద్ద ఉన్న అనాధలకు, రోగుల సహాయకులకు మంగళవారం అన్నదానం నిర్వహిం చామని రెడీ టు సర్వ్ ఫౌండేషన్ చైర్మెన్ శంకర్ గౌడ్ తెలిపారు. ఇలాంటి గొప్ప కార్యక్రమం చేయడం దేవుడిచ్చిన వరం అన్నారు. ముఖ్య అతిథిగా ఫిలిం డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జబర్దస్త్ ఆర్టిస్ట్ చిట్టి బాబు మాట్లాడుతూ ఒక్కో ప్రభుత్వ ఆస్పత్రి వద్ద గత పది సంవత్స రాలుగా అనాధలకు, రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారని, పేద రోగులకు అవసర మయ్యే మందులు అందిస్తారని, దిక్కు మొక్కు లేని వృద్ధులకు వృద్ధాశ్రమం కూడా నడిపిస్తున్నారని తెలిపారు. ఇలాంటి వారిని ప్రోత్సహించడానికి సర్వదా తాము ముందుం టామని, అలాగే ప్రజలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిలిమ్ డైరెక్టర్ ఇంద్ర సేన, సినీ ఆర్టిస్ట్ జగదీశ్వరి, కోఆర్డినటర్ ప్రకాష్ యాదవ్, శివ చైతన్య, శివ నేత, సుశాంత్, నవీన్, బీటీ నాయుడు, నరేంద్ర వర్మ,నరేష్ గౌడ్, పరమేష్ ,నితిన్, రెడి టూ సర్వ్ ఫౌండేషన్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు దోహదం

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-నాగోల్

శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో తోడ్పడుతుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం నాగోల్ డివిజన్‌లోని జైపూర్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతి థిగా హాజరై ప్రారంభించారు. అనంతరం సంఘం అధ్యక్షులు శ్యామల యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమా నమని అన్నారు. విజయపురి కాలనీలో సీసీ కెమె రాల ఏర్పాటు ద్వారా అసాంఘిక కార్యకలాపాల నివారణకు, మహిళల రక్షణకు ఎంతగానో ఉపయో గపడతాయని పేర్కొన్నారు. కాలనీ వాసులంతా కలిసి ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం సంతోషించదగ్గ విషయమని కాలనీ వాసులను అభినందించారు. ఈ ప్రాంత వాసులకు ఎటువంటి అవసరం ఉన్నా తనను సంప్రదించి తన దృష్టికి తెస్తే వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యా దవ్, బీఆర్ఎస్ నాగోలు డివిజన్ అధ్యక్షులు చిరంజీవి, డివిజన్ సీనియర్ నాయకులు అనంతుల రాజి రెడ్డి, నాయకులు రామకృష్ణారెడ్డి జంగయ్య రవి రమేష్ శిల్పా రెడ్డి శంకర్లతోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.



అన్నదానానికి మించిన మానవసేవ లేదు

- వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి

నవతెలంగాణ-వనస్థలిపురం

అమావాస్య పురస్కరించుకుని జాగతి అభ్యుదయ సంఘం అధ్యక్షుడు భావన శ్రీనివాస్ పేదలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సోమవారం వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి, ట్రైనింగ్ ఐపీఎస్‌లు ఉమేష్ గోలి, రాజ్ కుమార్ మీనాలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆకలితో ఉన్న పేదలకు అన్నం పెడితే దానికన్నా పుణ్యం లేదన్నారు. అన్నదానానికి మించిన మానవసేవ మరొకటి లేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఎస్సైలు మాధవరెడ్డి, జగన్, హెడ్ కానిస్టేబుల్ రమణ, కానిస్టేబుల్స్ శ్రీనివాస్ గౌడ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీ ప్రత్యేక నిధులు

- కౌన్సిలర్ పందెం పుష్పమ్మ కొండల్ యాదవ్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న పహడి షరీఫ్‌లోని 13వ వార్డుకు చేవళ్ళ ఎంపీ జీ.రంజిత్ రెడ్డి సీసీ రోడ్డు,డ్రయినేజీ నిర్మాణ పనులకు రూ.2.87లక్షల ప్రత్యేక నిధులు మంజూరు చేశారని కౌన్సిలర్ పందెం పుష్పమ్మ కొండల్ యాదవ్ తెలిపారు. కౌన్సిలర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెనుక బడిన ప్రాంతాల అభివద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు. అందులో భాగంగానే తమ వార్డులో ప్రజల మౌలిక సదుపాయాల కల్పన కోసం తమ కోరిక మేరకు ఎం.పి.రంజిత్ రెడ్డి ప్రత్యేక నిధులు మంజూరు చేయటం పట్ల హర్షం వ్యక్తంచేశారు. అంతేకాకుండా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి సహకారంతో అనేక అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బోనాలు మన సంస్కృతికి ప్రతీక

- ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్



నవతెలంగాణ-సంతోషనగర్

బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని సంతోష్‌నగర్ మాదన్నపేట్ పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్ అన్నారు. సోమవారం కుర్మాగూడ డివిజన్ మాదన్నపేట్ జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయం వద్ద బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఆయన కుటుంబ సమేతంగా కలిసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల ఉత్స వాలను వైభవంగా నిర్వహించామని, మన సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పే విధంగా సీఎం కేసీఆర్ బోనాల పండుగను అధికారికంగా ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. బోనాలను అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారని, బోనాల తొట్టెల ఊరేగింపును ఘనంగా నిర్వహించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చంద్రయన్ హట్స్ అధ్యక్షులు భూమయ్య, సిహెచ్ రాములు, సునీల్ మురళి తదితరులు పాల్గొన్నారు.



గాయత్రినగర్‌లో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ- వనస్థలిపురం

బి.ఎన్.రెడ్డి డివిజన్‌లోని గాయత్రి నగర్‌లో భవన నిర్మాణ తాపీ మేస్త్రి సంఘం ఆవరణలో సోమవారం గద్దె విజయ్ నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కిడ్నీ వ్యాధులు ,గుండె వ్యాధులు ,లివర్ వ్యాధులు, షుగర్ వ్యాధులు, బీపీకి, సంబంధించిన టెస్ట్‌లు, వైద్య సేవలు ఉచితంగా ముత్తూట్ ఎం జార్జ్ ఫౌండేషన్ సంస్థ వారి సహకారంతో అందజేశారు. కార్యక్రమంలో జాగృతి అభ్యుదయ సంఘం అధ్యక్షుడు భవన శ్రీనివాస్ గ సామాజిక కార్యకర్త, మోహన్ రెడ్డి, కార్పెంటర్ శీను ,శివ నేత, కాజా , దుర్గ ప్రసాద్ , శ్యామ్, భవన నిర్మాణ తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షులు చలపతి, ప్రధాన కార్యదర్శి రాంబాబు, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొనగా 150 మందికి ఉచితంగా టెస్టులు నిర్వహించారు.



ప్రసాద వితరణ

నవతెలంగాణ-సంతోష్ నగర్

ఆర్యవైశ్య సంఘం లాల్ దర్వాజ గౌలిపుర ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు సందర్భంగా లాల్ దర్వాజ మోడ్ వద్ద స్వాగత వేదిక ఏర్పాటు చేసి మధ్యాహ్నం 3 గంటలనుంచి రాత్రి 8 గంటలవరకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సంఘ సలహాదారులు శ్రీరాం కోటయ్య సరాబు విశ్వేశ్వరయ్య, గుగ్గిళ్ల అశోక్ కుమార్, సంఘ అధ్యక్షులు శ్రీధర మల్లికార్జున్, కార్య దర్శి సరాబు సంతోష్, కోశాధికారి కొల్యూరి నర్సింహులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇరుకుల్ల బిక్షపతి ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

తాటి చెట్టును నరికిన వ్యక్తి పై కేసు నమోదు



నవతెలంగాణ-హాయత్‌నగర్

తాటి చెట్టును నరికిన వ్యక్తి పై హాయత్ నగర్ ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎక్సైజ్ సీఐ లక్ష్మణ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం వనస్థలిపురం సామనగర్‌లో సర్వే నంబర్ 39/39 లో సాహెబ్ నగర్ కల్లు సొసైటీకి చెందిన తాటిచెట్టును పట్టాదారు పి.నర్సింహ రెడ్డి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా నరికివేసినట్టు అందిన పిర్యాదు మేరకు హయత్ నగర్ ఎక్సైజ్ అధికారులు సంఘటన స్థలానికి వెళ్లి పూర్తిగా విచారణ జరిపారు. ముందస్తు ప్రభుత్వ అనుమతి లేకుండా తాటి చెట్టును నరకడం చట్టరీత్యా నేరమని, రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరిగిపోతుండటం వల్ల భూమి యజమానులు రాత్రికి రాత్రి తాటి, ఈత చెట్లను చట్ట విరుద్ధంగా నరికివేస్తున్నట్లు తమకు పిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా హరిత హారం కార్యక్రమంలో భాగంగా లక్షల తాటి, ఈత చెట్లను నాటి వనాలను అభివృద్ధి చేస్తుందని, వీటి సంరక్షణ మన బాధ్యత అని, గీతా వృత్తి దారుల సంఘాలు వీటిని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు జి. హనుమంతు, జి. సరళ ఎక్సైజ్ సిబ్బంది రమేష్, ఫయాజ్, సత్యనారాయణ తదతరులు పాల్గొన్నారు.



చైతన్యపురి డీఐగా నాగరాజు గౌడ్

నవతెలంగాణ-చైతన్యపురి

చైతన్యపురి పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా (డీఐ) నాగరాజు గౌడ్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. 2009 బ్యాచ్‌కు చెందిన నాగరాజు గౌడ్ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన నాగరాజు గౌడ్ ను చైతన్యపురి డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా నియమిస్తూ రాచకొండ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

ధ్యానాంజనేయ స్వామిని దర్శించుకున్న బీజేపీ నాయకులు



నవతెలంగాణ-సంతోష్ నగర్

మధ్యప్రదేశ్ బీజేపీ ఇన్‌చార్జి పి. మురళీధర్ రావు జన్మదినం సందర్భంగా ఆయన కర్మాన్‌ఘాట్ హనుమాన్ ఆలయంలోని దేవుళ్లను, దేవతామూర్తులను దర్శించుకుని అర్చన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగె శంకర్, శూరకర్ణారెడ్డి, జక్కిడి మధుసూదన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, హేమంత్ రెడ్డి, బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, సామ రంగారెడ్డి, బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్, కొత్త అశోక్ గౌడ్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

బోనాల పండుగకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు

- సీపీ సీవీ ఆనంద్
- ఘటాల ఊరేగింపులో పాల్గొన్న సీపీ



నవతెలంగాణ-సంతోష్ నగర్

తెలంగాణ ప్రాంతంలో అత్యంత వైభవంగా జరుపుకునే బోనాల ఉత్సవాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తుందని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అన్నారు. సోమవారం యాకూత్‌పురా నియోజకవర్గం శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి మందిరం హరిబౌలి శాలిబండలో అమ్మవారి ఘటాల ఊరేగింపులో ఆయన పాల్గొన్నారు. అలాగే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పీస్ కమిటీ సభ్యులందరికీ సీపీ ప్రత్యేకంగా బోనాలు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల వేడుకలు ప్రతీకగా నిలుస్తాయన్నారు. అక్కన్న మాదన్న ఆలయానికి రావాడం చాలా సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ చరిత్రలోనే బోనాలు అత్యంత వైభవంగా కలిసికట్టుగా ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలందరికీ పోలీస్ డిపార్ట్మెంట్ సహకారం ఉంటుందన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా జీహెచ్ఎంసీ వాటర్ వర్కర్స్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రూపవతి ఏనుగును అందంగా తీర్చిదిద్ది ఘట్టాల ఊరేగింపు శాంతియుతంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో పోలీస్ అధికారులను కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసితో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ సాయి చైతన్య, పీస్ కమిటీ అధ్యక్షులు శ్రీ కిసాన్ శర్మ, కమిటీ సభ్యులు, సంతోష్ నగర్ మదనపేట్ సౌత్ ఈస్ట్ జోన్ పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రటరీ గోవింద్ సాగర్, ట్రాఫిక్ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, యువకులు, పెద్దలు, భక్తులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



నేడు నాగోల్ పోలీస్ స్టేషన్ ప్రారంభం..?



నవతెలంగాణ-నాగోల్

నూతనంగా ఏర్పాటు చేసిన నాగోల్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ప్రారంభిస్తున్నట్లు సమాచారం. నాగోల్ డివిజన్‌లోని నాగోల్ గ్రామంలో నవచైతన్య యువజన సంఘం కోసం నిర్మించిన రెండంతస్తుల భవనాన్ని తాత్కాలికంగా పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడానికి ఎంపిక చేశారు. దీంతో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులతో పాటు పోలీస్ స్టేషన్‌ను కావలసిన వసతులను పూర్తి చేశారు. అన్ని హంగులతో సోమవారం నాటికి పూర్తి కావడంతో మంగళవారం నాగోల్ పోలీస్ స్టేషన్ ప్రారంభించేందుకు ఉన్నతాధికారులు ఆదేశించినట్టు తెలిసింది. నూతన నాగోల్ పోలీస్ స్టేషన్‌కు ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్‌లతో కలిపి 55 మంది సిబ్బందిని నియమించినట్టు సమాచారం. అదేవిధంగా ఎల్బీనగర్ ప్రస్తుత డీసీపీ కార్యాలయంపై నూతనంగా నిర్మాణం చేపట్టిన భవనాన్ని కూడా మంగళవారం రోజు ప్రారంభించనున్నట్టు తెలిసింది.

పోచమ్మ దేవాలయంలో వైభవంగా బోనాలు

- పోతురాజుల వీరంగం..
- స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు





నవతెలంగాణ-వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఏ టైప్ క్వార్టర్స్ కూడా కాలనీ ఫేస్ 2 లోని శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆనంద రాజ్ నేతృత్వంలో బోనాలు నిర్వహించారు. పలహారం బండి, పోతురా జుల వీరంగం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి పలహారం బండిని ప్రారం భించారు. వందలాదిమంది భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ గుప్తా, నాయకులు శ్రీధర్ గౌడ్, మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా కొల్లు బాలరాజ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఉప్పల్

భారతీయ జనతా పార్టీ మేడ్చల్ ఓబీసీ అధికార ప్రతినిధి కొల్లు బాలరాజ్ జన్మదిన వేడుకలు ఉప్పల్‌లో అంగరంగ వైభవంగా కార్యకర్తల మధ్య సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా ఆయనను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా కొల్లు బాలరాజు మాట్లాడుతూ..కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

అన్ని దానాల కన్నా ..అన్నదానం మిన్న



నవతెలంగాణ-కాప్రా

అమావాస్య రోజు అన్నదానం చేయడం ఎంతో శ్రేష్టమైనదని శ్రీ విజయ వినాయక స్వామి ఆలయ చైర్మెన్ చికోటి ప్రవీణ్ అన్నారు. సోమవారం ఈసీఐఎల్ చౌరస్తాలోని సాయిబాబా మందిరంలో వాసవీ మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన అమావాస్య అన్నదాన కార్యక్రమానికి హాజరై అన్నదానం వితరణ చేశారు. ఈ సందర్భంగా సాయిబాబా మందిరంలో పూజ చేశారు. అనంతరం నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. ప్రతినెలా పేద, వృద్ధులకు అందజేసే వెయ్యి రూపాయల పింఛను అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి రామిని తిరుమలేశ్ గుప్తా, కార్యనిర్వాహక కార్యదర్శి గంపా కృష్ణ గుప్తా, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

● ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. సమస్యల పరిష్కారమే ధ్యేయం చేపట్టిన పాదయాత్ర 12వ రోజు ఉప్పల్ డివిజన్ పరిధిలోని ఉప్పల్ హిల్స్‌కుంట, లక్ష్మీ నరసింహ కాలనీ, కురుమనగర్, బంగారు మైసమ్మ దేవాలయం బస్తీ, ఉప్పల్ బస్తీలలో పాద యాత్ర చేశారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసు కున్నారు. ఉప్పల్ కురుమనగర్, ఉప్పల్‌హిల్స్‌లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. మ్యాన్ హోల్స్ ఏర్పాటు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, సీసీరోడ్లు ఏర్పాటు, వేలాడుతున్న వైర్లను తొలగింపు, వీధి దీపాలు ఏర్పాటు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను ప్రజలు కోరారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా డ్రయినేజీ వ్యవస్థను ఆధునికరించాలని తెలిపారు. రోడ్లపై ప్యాచ్ వర్క్ పూర్తి చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కురుమనగర్‌లో మహిళా భవనం, కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేసి ప్రహరీగోడ నిర్మించాలని కోరారు.లక్ష్మీ నరసింహ కాలనీలో అంగన్వాడీ సెంటర్ భవనం నిర్మించి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని స్థానిక కాలనీలవాసులు ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందజేశారు. అందుకు ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం కురుమ నగర్ బంగారు మైసమ్మ దేవాలయం ఆవరణం లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పాదయాత్రలో పరిష్కరించిన విషయాలను తెలియజేశారు. ఆయన వెంట కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధన్‌పాల్ రెడ్డి, ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆరటికాయల భాస్కర్ ముదిరాజ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు వేముల సంతోష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మస్క సుధాకర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గరిక సుధాకర్, లేతాకుల రఘుపతిరెడ్డి, చింతల నరసింహారెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, బేతాళ బాలరాజు, డివిజన్ అధ్యక్షులు మేకల ముత్యంరెడ్డి, వేముల సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు జేసీబీ రాజు, యాదిరెడ్డి, వెంకటరెడ్డి, అన్య వెంకటేష్ ఉన్నారు.

న్యాయమైన సమ్మె పట్ల వివక్ష తగదు

● జేఏసీని చర్చలకు పిలిచి సమస్యను పరిష్కరించాలి
● కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బాలపీరు డిమాండ్



నవతెలంగాణ-ఘట్కేసర్

గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న న్యాయమైన సమ్మె పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం సరైంది కాదని మేడ్చెల్ కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బాలపీరు అన్నారు. రాష్ట్రంలోని 12,769 గ్రామాల్లో 50వేల మంది పంచాయతీ సిబ్బంది ఎండా, వానా, చలిలో ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు. వారిలో నూటికి 80శాతం మంది దళితులేనని వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. సోమవారం ఘట్కేసర్ మండల కార్యాలయం గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె 12వ రోజు చేరడంతో వారికి మద్దతుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలపీరు మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులు పంపు ఆపరేటర్లు, కారోబార్లు, ఎలక్ట్రిషియన్లు, బిల్ కలెక్టర్లు వంటి విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. కరోన సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలకు సేవలందించారని గుర్తు చేశారు. మోడీ స్వచ్ఛ భారత్, కేసీఆర్ చెప్పిన పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. 2014, 2018లో జరిగిన ఎన్నికల్లో పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేస్తామని సీఎం వాగ్దానం చేశారని తెలిపారు. 9 ఏండ్లు గడిచినా నేటికీ పర్మినెంట్ చేయలేదని విమర్శించారు. ప్రభుత్వం తెచ్చిన జీవో 60 ప్రకారంగా రూ.19వేల వేతనం ఇవ్వాలన్నారు. ప్రస్తుతం రూ.8500 మాత్రమే ఇస్తున్న దుస్థితి నెలకొన్నది ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతుండడంతో నానా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. వేతనాలు పెంచకుండా పని భారం పెంచడానికి జీవో 51 రూపొందించి ఒకే కార్మికుడు అనేక పనులు చేయాలనే మల్టీపర్పస్ విధానాన్ని తెచ్చిందని విమర్శించారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేసి పాత పద్ధతిని కొనసాగించాలన్నారు. ప్రమాద వశాత్తు కార్మికులు మరణించినా కనీస ఎక్స్‌గ్రేషియో ఇవ్వలేకపోవడం సిగ్గుచేటన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించకపోవడం అన్యాయం కాదా? అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే చర్యలకు ఒడిగట్టిందన్నారు. కార్పొరేట్లకు ఉపయోగపడే 4 లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికుల కడుపు కొట్టిందన్నారు. 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచిన ఘనత బీజేపీ సర్కార్‌దేనని ఎద్దేవా చేశారు. 9రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీపీ జేఏసీని చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు మధు మహేశ్వరి, సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్ సబిత, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చింతల యాదయ్య, కార్మికులు శివ, బాలరాజు, శీను, వేణుబాబు, ముత్యాలమ్మ, భారతమ్మ, లక్ష్మమ్మ, మైసమ్మ, జంగయ్య, దాసు, ప్రవీణ్, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తాం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఉప్పల్

మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉప్పల్ మసీద్ ఇస్లామిక్ సెంటర్‌లో ఈద్ మిలాద్ మసీదు ఐదో వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల కోసం ఎంతో కృషి చేస్తుందని తెలి పారు. ప్రభుత్వం ముస్లింలకు అందించే సంక్షేమ పథకాలను వివరించారు.కార్యక్రమంలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ అధ్యక్షుడు హజరత్ మౌలానా ఖలీ ద్‌సైఫ్, ఉల్లా రహమా నీ సాహెబ్, ఉప్పల్ నియోజ కవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు బద్రుద్దీన్, మసీద్ మహమ్మదీయా ఉప్పల్ అధ్యక్షుడు సయ్యద్ ఉమర్ షఫీ, ఆదిల్, గౌస్, బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వంరెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, కాటి పల్లి రవీందర్‌రెడ్డి, నాగిరెడ్డి, లోకేష్, ముస్లిం మతం పెద్దలు, ముస్లింలు ఉన్నారు.

'వాకథాన్ వాక్ ఫర్ నేచర్' కార్యక్రమంలో మర్రి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆస్య ఫౌండేషన్ వారు నిర్వహించిన వాకథాన్ వాక్ ఫర్ నేచర్ కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంటు, కంటోన్మెంట్ అసెంబ్లీ ఇన్‌చార్జి, మర్రి లక్ష్మణ్ రెడ్డి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ అండ్ అరుంధతి హాస్పిటల్ అధినేత మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా, సినీ నటుడు అర్జున్ దాస్, వనమాలి రామయ్య, బిగ్ బాస్ ఫేం మానస్ తదితరులతో కలిసి హాజరయ్యారు. దేశ వ్యాప్తంగా ఎంపిక చేయబడిన ఒక్కో నియోజకవర్గంలో 2 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే 10 మంది విద్యార్థులకు అంటే 1000 మంది విద్యార్థులకు రూ.6500 స్కాలర్ షిప్‌లు అందించడం, రెండు కోట్ల మొక్కలు నాటడానికి చేసే ప్రయత్నం ఈ వాకథాన్ ఉద్దేశం. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తమ ఎంఎల్ఆర్ గ్రూప్ విద్యా సంస్థల్లో జాతీయ సేవా పథకం తరపున ప్రతి ఏడాదీ విజ్ఞాన సదస్సు నిర్వహించి, ఒక్కో విద్యార్థికి రూ.వెయ్యి విలువ గల ప్రాజెక్టు కిట్‌ని అందజేస్తామని తెలిపారు. తమ అమ్మ మర్రి అరుంధతి పేరు మీద ఆస్పత్రి నెలకొల్పి ప్రజలందరికీ ఉచితంగా శస్త్ర చికిత్సలు అందజేస్తున్నామని, ఆస్య ఫౌండేషన్ ద్వారా అరుంధతి హాస్పిటల్ ఉచిత సేవలు ఎక్కువ మంది పేద ప్రజలకు అందించాలని కోరారు.



తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో అటవీ, పర్యావరణ శాస్త్ర, సాంకేతిక, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి గొల్లూరి అంజయ్య మర్యాద పూర్వకంగా కలిసి బోనాల పండుగ శుభాంక్షలు తెలిపారు.
-నవతెలంగాణ-కాప్రా

పారిశుధ్యం నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

● ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారి



నవతెలంగాణ-ఉప్పల్

పారిశుధ్యంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారి అన్నారు. సోమవారం డీఈ సాలిడ్ వేస్ట్ మేనేజమెంట్ చందనతో కలిసి రామంతపూర్ ఏరియాలోని డిమార్ట్ వద్ద గల గార్బేజ్ వనరబుల్ పాయింట్ (జీవీపీ) వద్ద తనిఖీ చేశారు. ఇంటిలోని చెత్తను జీహెచ్ఎంసీ ఆటో లో వేయకుండా బయట పడేయడానికి వచ్చిన వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి ఒక్కొక్కరికి రూ.500 జరిమానా విధించారు. చెత్తను వారి ఏరియాకు వచ్చే స్వచ్ఛ ఆటోలో వేసేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఏ జవాన్లకు సూచించారు. వారు వ్యాపారస్తులకు ఇంటి యజమానుల అవగాహన కల్పించాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తే భారీ జరిమానా విధించి షాపు లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

కంబర్లండ్ యూనివర్సిటీలో స్పాట్ అడ్మిషన్స్

● హైదరాబాద్ విద్యార్థులకు ప్రత్యేక అవకాశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

అమెరికాలో 182 ఏండ్లకు పైగా చరిత్ర ఉన్న కంబర్లండ్ యూనివర్సిటీలో ప్రవేశాల కోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్టు యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ రెగీ బ్లెయిర్, అసోసియేట్ ప్రోవోస్ట్, జనరల్ కౌన్సెల్ డాక్టర్ మార్క్ హన్‌షా తెలిపారు. అమీర్‌పేటలోని ఆదిత్య పార్క్ హోటల్‌లో సోమవారం వారు విలేకర్లతో మాట్లాడారు. "నాష్‌విల్లెకు కేవలం 25 మైళ్ల దూరంలో ఉన్న ఈ యూనివర్సిటీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఏండ్లుగా ముఖ్యమైన గమ్యస్థానంగా ఉంది. ఈ ఏడాది సరికొత్త గ్రాడ్యుయేట్ కోర్సులు ప్రవేశ పెట్టడంతో, భారతీయ విద్యార్థుల అవసరాలను తీర్చేందుకు మరిన్ని అవకాశాలు ఉంటాయి. అంతర్జాతీయ విద్యార్థుల ఉనికి మా క్యాంపస్‌ను మరింత బలోపేతం చేస్తుంది. మా విద్యా అనుభవాన్ని మరింత సుసంపన్నం చేస్తుంది" అని అసోసియేట్ ప్రోవోస్ట్ డాక్టర్ మార్క్ హన్‌షా తెలిపారు. హైదరాబాద్‌లో ఉన్న అంతర్జాతీయ భాగస్వామి యూనివర్సిటీ హబ్ ఇప్పుడు పెరుగుతున్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్ రంగాల్లో చేరేందుకు విద్యార్థులకు కావాల్సిన సహాయం చేస్తోంది. అమెరికాలో వ్యాపార, సాంకేతిక రంగాల్లో శరవేగంగా ఎదుగుతున్న కేంద్రాల్లో నాష్‌విల్లే ఒకటని హన్‌షా చెప్పారు. కంబర్లండ్‌లోని ఎంఎస్ఐటీఎం డిగ్రీ, మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇన్ ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్ (ఎంఎస్ఈఎం) రెండింటినీ హైబ్రిడ్ మోడల్లో నిర్వహిస్తున్నారు. వీటిలో క్లాసులు ఆన్‌లైన్‌లో ఉంటాయి. కొన్ని కోర్సులు మాత్రం కళాశాలలోనే ప్రత్యక్షంగా చెబుతారు. యూనివర్సిటీకి చెందిన లీడర్‌షిప్, ప్రోగ్రాం ప్రొఫెసర్లు విద్యార్థులతో కలిసి ఈ సరికొత్త డిమాండు ఉన్న కోర్సులపై దష్టి పెట్టి, విద్యార్థులకు ముఖ్యంగా అంతర్జాతీయ సంబంధాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, క్రిటికల్ థింకింగ్‌పై అవగాహన కల్పిస్తారు. 'ఈ ప్రోగ్రాంలు, ఇలాంటి ఇతర కోర్సులు అందించడం ద్వారా విద్యార్థులకు వారి కెరీర్ అవకాశాలను మరింత ముందుకు తీసుకెళ్తాం. వారికి కోర్సు ముగిసిన వెంటనే మంచి భవిష్యత్, ఆ తర్వాత కూడా అంతులేని అవకాశాలను సష్టించడమే మా లక్ష్యం" అని బ్లెయిర్ అన్నారు.

అమ్మవారి పూజలో .. మాజీ మేయర్ రామ్మోహన్



నవతెలంగాణ-కాప్రా

మీర్పేట్ హెచ్‌కాలనీ డివిజన్ పరిధిలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో భక్తిశ్రద్ధలతో చేసే బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం పలహారంబండి అమ్మవారి ఉరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ బొంతు రామ్మో హన్, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, హెచ్‌ఐ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు గడ్డం యాదయ్యలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జీటీఎస్ సిగ్నోడియ కుటుంబం ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ- బోడుప్పల్

మానవులుగా మనకు ఎవరు ఏమి ఇచ్చినా సరే మళ్లీ కావాలంటాం.. కానీ కడుపునిండా అన్నం పెడితే మాత్రం ఏమీ అడగరని నిరూపిస్తున్నారు 'ఉపేందర్ కుమార్ అగ ర్వాల్' కుటుంబ సభ్యులు. జీటీఎస్ సిగ్నోడియా కుటుం బం ఆధ్వర్యంలో రెండేండ్ల క్రితం మేయర్ జక్క వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారభించారు. నాటి నుంచి పేదలకు ప్రతినెలా అమావాస్య రోజున కడుపునిండా అన్నం పెట్టే కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుంది. మేడిపల్లిలోని ఏవీ ఇన్ఫోప్రైడ్ సమీపంలోని శివాలయం దగ్గర ప్రతీ అమావాస్య రోజు 500 మందికి అన్నదానం చేస్తున్నారు. అన్నదానం అంటే ఏదో ఓ రకం కాకుండా అన్నం, పప్పుకూర, స్వీట్ రైస్, పులిహోర, సాంబారుతో పెడుతుండడం విశేషం. ఉపేందర్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ..పురాణాల్లో అమావాస్య రోజున దాన ధర్మాలు చేస్తే విశేష ఫలితం కలుగుతుందని చెప్పబడినదని, అందుకే 2సంవత్సరాలు గా అమావాస్య రోజున పేద ప్రజలకు అన్నదానం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అక్షయ్ అగర్వాల్ ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపాల్టీ డబ్ల్యూఎస్ కాలనీలో నివాసం ఉంటున్న కుంభం సత్యనారాయణ ముదిరాజ్ సోమవారం మరణించారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ వైస్ చైర్మెన్ పలుగుల మాధవరెడ్డి సత్యనారాయణ మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్రక్రియలకోసం మృతుడి కుమారుడు శ్రీనివాస్ ముదిరాజ్‌కు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాల్టీ బీసీ సెల్ అధ్యక్షులు బర్ల హరిశంకర్ ముదిరాజ్, మాజీ వార్డ్ సభ్య రాలు దేవరకొండ పద్మారాజాచారి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సోషల్ మీడియా సభ్యులు ఎండీ సిరాజ్, యూనివర్సల్ యూత్ సభ్యులు భానుక నవీన్, కుంభం ప్రసాద్ ముదిరాజ్, దేవరకొండ శ్రీధర్ ఉన్నారు.

'ఇండ్లు కోల్పోతున్న వారికి నష్టపరిహారం ఇవ్వాలి'



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్‌కేసర్ కొండాపూర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న వారికి సరైన నష్టపరిహారం ఇవ్వాలని ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ అధ్యక్షతన సోమవారం అఖిలపక్ష సమావే శం నిర్వహించారు. ఈ నెల 21 వరకు నిర్వహించే కార్యక్రమాలపై ఈ సమావే శంలో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కొండాపూర్ రైల్వే గేటు నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు. న్యాయం చేయకపోతే బాధితులతో కలిసి ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు విపర్ల హనుమాన్, కాంగ్రెస్ నాయకులు వేముల మహేష్‌గౌడ్, తెలంగాణా జనసమితి అధ్యక్షు డు మారం లక్ష్మా రెడ్డి , సీపీ(ఐ)ఎం నాయకులు చింతల యాదయ్య సబిత, ఏఐటీయూ సీ నాయకులు జయచంద్ర, స్థానికులు వీడ బ్ల్యూఎస్ కాలనీ అభివృ ద్ధి కమిటీ అధ్య క్షుడు కేశవ పట్నం ఆంజనే యులు, సెక్రట రీ శశిధరన్, అబ్బసాని పొ న్నయ్య, నాగభూషణం, దంతూరి గోపా ల్, బర్ల రాధాకృష్ణ, ఏంపి కయ్యూం, సోమ సాని వెంకటేష్ ,మనుక కుమార్ ,సారా శ్రీనివాస్ గౌడ్ చిన్న రాజబోయిన రామ్ చందర్, నాంపల్లి సంతోష్ ,మామిడ్ల ముత్యాలు,బర్ల సహదేవ్ , దంతూరి సుధాకర్ ,మొలగరం రామ్, మోహన్, రవి, పరమేష్, మహేష్, అంజన్‌కుమార్, ఉన్నారు.



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయూ) మేడ్చల్ జిల్లా ఆరోగ్య కమిటీ కన్వీనర్‌గా కుషాయిగూడ ముద్ర రిపోర్టర్ విజయ్ ఎన్నికయ్యారు.
- నవతెలంగాణ- కాప్రా

అక్రమ నిర్మాణాలు..ఇకపై సాగనివ్వం



● రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్

నవతెలంగాణ- జవహర్‌నగర్

అక్రమ నిర్మాణాలు ఇకపై సాగనివ్వబోమని, సర్కారు భూమిలో కబ్జాదారులు ఇటుక పెట్టినా ఇబ్బందులు ఎదుర్కొంటారని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్ హెచ్చరించారు. సోమవారం కార్పొరేషన్‌లోని సర్వే నెం. 395 లో అక్రమంగా నిర్మించిన ఇంటిని జేసీబీతో కూల్చివేశారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడు తూ.. ప్రభుత్వ భూమిలో అక్రమంగా లేఔట్లు వేస్తూ పేద ప్రజలకు అప్పనంగా కట్టబెడు న్నారని పేర్కొన్నారు. కోట్లు కొల్లగొ డుతున్న కబ్జాదారులపై ఉన్నతాది .కారులు ఇప్పటికే నజర్ పెట్టారని అన్నారు. అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరిం చారు. ఇప్పటికే కొంత మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశామని తెలిపారు. భవిష్యత్‌లో ఇలాంటి నిర్మాణాలు చేపడితే చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామాల్లో పర్యటన

● ఇచ్చిన హామీలను అమలు చేస్తాం ● కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి



నవతెలంగాణ-శామీర్‌పేట

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామాలలో పర్యటిస్తున్నామని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శామీర్ పేట్ మండలంలోని బాబాగూడ, బొమ్మరాసిపేట్, పొన్నాల గ్రామాలలో సోమవారం మంత్రి మల్లారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న ఆలయాలు, రోడ్డులేని చోట సొంత నిధులతో సీసీ రోడ్డులు నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. ఇటీవల ఇచ్చిన హామీ పనులను రేపటి నుంచి ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ మహేందర్ రెడ్డి, ఎంపీపీ ఎల్లుబాయి బాబు, స్థానిక ఎంపీటీసీలు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబెర్స్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొల్లు బాలరాజు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో



బీజేపీ మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి కొల్లు బాలరాజు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సోమవారం విజయపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా ముందుగా ఆయన కాలనీ ఉప్పలమ్మ దేవాయలంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు, కాలనీ వాసులు కొల్లు బాలరాజుకు శాలువా కప్పి, పూల మాలలు వేసి ఘనంగా సత్కరించి.. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో కాలనీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి, మహేందర్ రెడ్డి, కోశాధికారి ప్రవీణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.ప్రభాకర్ రెడ్డి, సహాయ కార్యదర్శులు మాధవరెడ్డి, సత్యనారాయణ,దామోదర్ పాల్గొన్నారు.

శ్రీవైష్ణవ సేవా సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-సిటీబ్యూరో



శ్రీవైష్ణవ సేవా సంఘం బోడుప్పల్ నూతన కార్యవర్గ కమిటీ అదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. ఈ కమిటీ అధ్యక్షులుగా వంగీపురం అమరనాథ్, ప్రధాన కార్యదర్శిగా కందాల రాఘవేందర్, ఉపాధ్యక్షులుగా శృంగారం చక్రవర్తి, కోశాధికారులుగా మోర్గడి రాఘవాచార్యులు, పీఎల్ఎస్ చారి సహాయ కార్యద ర్శులుగా వేదాంతం శ్రీనివాస రాఘవాచార్యులు, కలకోట కృష్ణమోహన్, చిలక మర్రి అరవింద్, పీఆర్వోగా మూర్భాడి ప్రవీణ్ కుమార్, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల ఇన్‌చార్జిగా వంగీపురం శశాంక్, ఆర్గ నైజింగ్ సెక్రటరీలుగా కాటూరి రఘు, కందాల వంశీ, ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్య క్రమంలో మాజీ అధ్యక్షులు భట్టర్ మురళీధరాచార్యులు, మాడభూషిని వెంకటాచారి, ఓలేటి శ్రీనివాసాచార్యులు, ఆచి చంద్రకాంత్, కందాల రామాచారి పాల్గొన్నారు.

పంకజ్ గుప్తతో సమావేశమైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హెచ్ఎంటీ ప్రస్తుత కార్మికులు, పదవి విరమణ పొందిన కార్మికులు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారానికి హెచ్ఎంటీ బెంగళూరు కార్యాలయంలో సంస్థ చైర్మెన్ పంకజ్ గుప్తతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సంస్థ కార్మికుల అధ్యక్షుడిగా సంస్థ ఎదురుకుంటున్న పలు సమస్యలను చైర్మెన్ దృష్టికి తీసుకువెళ్లారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థలలో హెచ్ఎంటీ ఎంతో విశిష్టమైనదన్నారు. ఈ రోజు సంస్థ దీన స్థితిలో ఉందని, ఈ సంస్థను, దీనిపై ఆధారపడిన కార్మికులను ఆదుకునే బాధ్యత యాజమాన్యంపై ఉందని వారు తెలిపారు. పదవీ విరమణ తర్వాత చాలా మంది ఉద్యోగులు నాలుగు సం॥ తర్వాత కూడా వారి సరైన టెర్మినల్ ప్రయోజనాలను పొందలేదు. కొన్ని సందర్భాల్లో 2011నుండి ఎర్న్‌లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ చెల్లించబడలేదు.

టెర్మినల్ ప్రయోజనాల అందటం లేదు

రిటైర్డ్ ఉద్యోగుల్లో చాలా మంది తమ సరైన టెర్మినల్ ప్రయోజనాలను పొందకుండానే మరణించారని, మొత్తం ఉద్యోగులకు అన్యాయం చేస్తూ న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్న వారికి మాత్రమే యాజమాన్యం టెర్మినల్ ప్రయోజనాలను క్లియర్ చేస్తోందన్నారు. ప్రావిడెంట్ ఫండ్ విషయంలో అమలులో ఉన్న నిబంధనల ప్రకారం పెండింగ్‌లో ఉన్న గ్రాట్యుటీ వడ్డీని చెల్లిస్తామని మేనేజ్‌మెంట్ ప్రకటించాలని కోరారు. అదేవిధంగా ఆన్ రోల్ ఉద్యోగులు కూడా



చాలా ఇబ్బందులు పడుతున్నారని, జీతాలు సక్రమంగా అందడం లేదని, మెడికల్ బిల్లులు రీయింబర్స్‌మెంట్ రావడం లేదని, ఉద్యోగులు ఆలోచిస్తూ మనోవేదనకు గురవుతున్నరన్నారు.



సమస్యలన్ను పరిష్కరించాలని ఎమ్మెల్యే చైర్మెన్‌ని కోరారు

రిటైర్డ్ ఉద్యోగుల టెర్మినల్ ప్రయోజనాలను ఆర్జిత సెలవు ఎన్‌క్యాష్‌మెంట్ ఇతర పెండింగ్ క్లియర్ చేయడం. ఆన్ రోల్ ఉద్యోగుల జీతం బకాయిలు, మెడికల్ బిల్లు బకాయిలు, 2007 వేతనం, అమలు వేతన సవరణ, పెంపుదల, పదవీ విరమణ వయస్సు 58-60 సం॥ పొడిగింపు. అనంతరం ఎమ్మెల్యే కార్మికుల సమస్య పరిష్కారానికి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు. ఈ సమావేశంలోఎస్.సి.ఎమ్.ఓ. అధ్యక్షుడు చంద్రశేఖర్, బెంగళూరు అధ్యక్షులు హరీష, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి, సి.ఎచ్.ఓ. ప్రసన్న, హైద్రాబాద్ కార్యనిర్వాహక అధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి శ్రీశైలం, న్యాయ సలహాదారుడు ప్రసాద్ కార్మికులు పాల్గొన్నారు.

ఈ నిర్లక్ష్యానికి కారకులు ఎవరు..?



- జేసీబీతో మట్టి నింపుతుండగా విద్యుత్ ప్రమాదం

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నేరేడ్‌మేట్ డివిజన్ మధురానగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులు నిర్వహిస్తున్నారు. జేసీబీతో మట్టి నింపుతుండగా ప్రమాదవశాత్తు, కరెంటు వైర్లకు తాకి మంటలు చెలరేగాయి, కరెంటు వోల్టేజ్ ఫుల్ రావడంతో ఇండ్లలో ఉన్న టీవీలు, ఫ్రిజ్‌లు, బల్బులు కాలిపోయాయి. లక్షల్లో నష్టం వచ్చిందని కాలనీ వాసులు, బాధితులు ప్రేమ్, ప్రమోద్, నితీష్, భాస్కర్, చారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ సీసీ రోడ్డు పనులు జరుగుతుండగా ఇన్‌ఛార్జి, సూపర్ వైజర్ ఎవరు అందుబాటులో లేకపోవడంతో ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు పనులు కొనసాగిస్తున్నరన్నారు. ఎవరికైనా ప్రాణహాని జరిగితే ఎవ రూ బాధ్యులు అని స్థానిక ప్రజలు ప్రశ్నించారు. సీసీ రోడ్డు కాంట్రాక్టర్ అందుబాటులో లేకపోవడంతో తూతూ మంత్రంగా ఇష్టానుసారంగా పనులు చేస్తుండటంతో తమకు ఇబ్బందిగా మారుతుం దని స్థానికులు ఆరోపించారు. అసలే వర్షాకాలం, ఏ వైరు ఎక్కడ తగులుతుందోనన్న భయంతో బిక్కుబిక్కుమంటూ కాలనీ వాసులు భయపడుతున్నారు.



మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా..

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీ నూతనంగా ఏర్పడిన అసోసియేషన్ వారు సోమవారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన అసోసియేషన్ సభ్యులను శాలువాతో సత్కరించారు. అనంతరం కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రశాంత్ నగర్ కాలనీలో నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రశాంత్ నగర్ కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఏ చిన్న సమస్యయిన తన దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని, ప్రశాంత్ నగర్ కాలనీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ నగర్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు డాక్టర్ బలరాం, ఉపాధ్యక్షలు సీవి సోమేశ్వర రెడ్డి, జనరల్ సెక్రటరీ రాం ప్రసాద్, జాయింట్ సెక్రటరీ కృష్ణ రావు, ఎక్స్ క్యూటివ్ మెంబెర్స్ సుధాకర్ రెడ్డి, ఎల్లా రావు , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఫలహారపు బండి ఊరేగింపు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బోనాల ఉత్సవాలు నిలుస్తాయని మల్కాజిగిరి పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, అడ్వకేట్ బండి శ్యామ్ గౌడ్ అన్నారు. సోమవారం సాయంత్రం చింతల్ డివిజన్ పరిధి చంద్ర నగర్‌లో స్థానిక యూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారపు పండి ఊరేగింపు కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దయతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు పాడి పంటలతో, సుఖశాంతులతో చల్లంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతల్ డివిజన్ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు బాల్ రెడ్డి, కమిటీ సభ్యులు రఘు యాదవ్, లక్ష్మణ్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, బాలరాజు, మురళి, బసంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీసాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ సర్కిల్ రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పంచశీల కా లనీ, చెన్నారెడ్డి నగర్ ప్రాంతాల సం యుక్త ఆధ్వర్యంలో శ్రీ సాయి గణేష్ ఉ త్సవ కమిటీ నేతృత్వంలో ప్రతి నెల అ మావాస్య రోజున పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ పేదలకు అన్నదానం చేయడం కోసం కమిటీ ఏర్పాటు చేసుకొని గత కొన్నేళ్లుగా తమ వంతు సహాయ సహకారాలు చేస్తున్నామని తెలిపారు. ఇటువంటి సామాజిక సేవలకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సలహాదారులు, జింకల వెంకటేష్ ముదిరాజ్, రాజేశ్వర్, సభ్యులు రాములు, సూర్యనారాయణ, అశోక్, పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్: అమావాస్య సందర్భంగా సోమవారం అంబేద్కర్ నగర్ ఓల్డ్ అల్వాల్‌లో పాలకుర్తి నరేష్ ఆధ్వర్యంలో తడక పాండు సహకారంతో అన్నదాన



కార్యక్రమం నిర్వహించారు. ప్రతి అమా వాస్య తప్పకుండా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా రాజు మడి పడిగే, గౌరీశెట్టి, మునీందర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రేయోభిలాషులు, కుల బంధువులు రజిని, శ్రీనివాస్ గుప్త, వెంకటేష్ గుప్తా, నరసింహ, శ్రీనివాస్ గౌడ్, సూరి తదితరులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట: ఆశాడ మాస అమావాస్య చివరి సోమవారము సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీవారి ఆలయ స మీపంలో గల శ్రీ శివ పంచాయతన సహిత శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయం లో కమిటీ సభ్యులు ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. అనంతరం కమిటీ సభ్య లు తౌట నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాల య చైర్మెన్ మునిపల్లి జనార్ధన్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు బేతి గోపాల్, పల్లే దత్తత్రేయ, జి.యల్ నర్సింహులు, బోడ సాయిలు, బోగ రాజేష్, రాము తదితరులు పోల్గొన్నారు.



ఏబీసీ ఫౌండేషన్‌లో బోనాల సంబరాలు



నవతెలంగాణ-కల్చరల్

భారత్ ఆర్ట్స్ అకాడమీ ఏబీసీ ఫౌండేషన్ నిర్వహణలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రవీంద్రభారతి ప్రధాన వేదిక పై బోనాల సంబరాలు జరిగాయి. కార్యక్రమానికి భారత్ వరల్డ్ రికార్డ్స్ అధ్యక్షుడు లయన్ కె.వి రమణరావు అధ్యక్షత వహించగా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ కోలేటి దామోదర్ గుప్తా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే అతిపెద్ద పండుగ బోనాల



యొక్క విశిష్టతను వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలే కాకుండా ప్రపంచంలోని తెలుగు ప్రజలందరూ జరుపుకునే పండుగ అన్నారు. హైదరాబాద్ నగర అదనపు డీసీపీ రామదాసు తేజావత్ ప్రముఖ సినీనటి శ్రీమతి దివ్యవాణి, దైవజ్ఞశర్మ తదితరులు మాట్లాడుతూ భారత్ ఆర్ట్స్ అకాడమీ ఏబీసీ ఫౌండేషన్‌లు చేస్తున్న తెలంగాణ బోనాల జాతర కార్యక్రమాలతో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ, కళాకారులకు వేదికలను కల్పిస్తూ వారిలో



ఉన్నటువంటి ప్రతిభను వెలికితీస్తున్నారని లలిత రావు, రమణా రావులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వెస్టన్ డాన్స్ గురువులు సంపత్, చిట్టి, శ్రీశైలం సంగీత గురువులు శ్రీమతి పద్మజాశర్మ,శ్రీమతి విష్ణుప్రియ ప్రముఖ నాట్యగురువులు శ్రీమతి కనకదుర్గ, శ్రీమతి విజయలక్ష్మి శ్రీమతి సంధ్యారాణి, శ్రీమతి మౌనిక తదితర గురువులు పాల్గొని తమ చిన్నారులతో వివిధ సాంస్కృతిక అంశాలను ప్రదర్శింపజేశారు. ఈ కార్యక్రమాన్ని భారత ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షురాలు లలితా రావు , రచయిత మారుతి వరుణ్, నాట్య గురువు మాగంటి వసుధ పర్యవేక్షించారు.

ఆరోగ్య కేంద్రంలోని సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లపూర్ డివిజన్ పరిధిలోని పర్వత నగర్ ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను సోమవారం కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌కి పలు సమస్యలపై పర్వత నగర్ సంక్షేమ సంఘం సభ్యులు, ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్‌తో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వినతి పత్రంలో తెలిపిన సమస్యలు స్టాఫ్ నుర్సు పెంచాలని, అలాగే హాస్పిటల్ ప్లంబింగ్ వర్క్ డ్రైనేజి సిస్టం, పలు సమస్యలకు



ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు దృష్టికి తీసుకెళ్లి సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు జాహెద్ షరీఫ్ బాబా, జ్ఞానేశ్వర్, పార్వతమ్మ, సుంకన్న, శ్రీనివాస్ యాదవ్, రాము యాదవ్, కొండన్న, లక్ష్మి, చిట్టెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

శృతి లయ బద్ధంగా సినీ గీత విభావరి



నవతెలంగాణ-కల్చరల్

సినీ సంగీత సంస్థ శృతి లయలు నిర్వహణలో సదా ఇన్ఫ్రా డెవలపర్స్ సౌజన్యంతో శ్రీత్యాగరాయ గాన ప్రధాన వేదిక పై రాగాల పల్లకిలో శృతి లయలు శీర్షికన సినీ సంగీత విభావరి జరిగింది. ఫణి ఓరుగంటి తన తండ్రి టి కె.శ్రీనివాస్‌తో కలసి భలే మంచి రోజు పాటను పోటా పోటీగా పాడి ప్రశంసలు అందుకున్నారు. ఉమా మాధవి సహగాయకులు ఆదిత్య రాజన్, పాల్గుణ, మాధవి, రఘు పతి, రవి ఆచార్యలతో కలసి నాటి పాటలను మధురంగా ఆలపించారు. ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన పన్నెండు గంటల గాన విభావరిలో శ్రీ వేణి, అపర్ణ, శ్వేత, భూషణ్ తదితర గాయనీ గాయకులు నలభై మంది పాల్గొన్నారు. వేదిక పై సదా ఇన్ఫ్రా దేవలపేర్స్ ఏండీ ఫణి ఓరుగంటి అనాధాశ్రమం ప్రతినిధులకు ఆర్థిక సహాయం అందజేశారు.

వంద రోజులు పూర్తి చేసుకున్న డా.బీఆర్ అంబేద్కర్ కార్యక్రమం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిత్య పూల మాల కా ర్యక్రమం ఏప్రిల్ 10 నుండి 18 జూలై 2023కు 100 రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని, సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం భీమా గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో జై భీ మ్ మహాసేన ఉమ్మడి రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి చంటి అంజన్న తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భారతదేశ ప్రజ లమైన మనకు స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ భారత దేశ జనాభా 30-40 కోట్ల నుండి 150 కోట్లకు పెరిగినప్పటికీ ప్రజలను పరిపాలించడానికి ఏర్పడిన భారత రాజ్యాంగం యొక్క విలువలు విశిష్టతలు ఇప్పటి వరకు ప్రజలకు తెలియకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఇప్పటికైె భారత రా జ్యాంగాన్ని ఆయా రాష్ట్రా లలో ఆయా భాషలలో ఆరో తరగతి నుం చి పదో తరగతి వరకు ప్రత్యేక పాఠ్య పుస్తకాలలో చేర్చి, దేశ భావి భారతీ యులైన బాల, బాలికలకు అందించాలన్నారు. దేశాన్ని ప్రపం చంలో అగ్రదే శంగ తయారు చేయాలని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ దళిత ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారత ప్రభు త్వానికి డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



నిత్య పూల మాల కార్యక్రమానికి నేటితో 18 జూలై 2023 వరకు 100 రోజు లు పూర్తి చేసుకున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం భీమా గార్డెన్స్‌లో భారీ సభను ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్ర మానికి కవులు, కళాకారులు, మేధావులు, వివిధ సంఘా లు, రాజకీయ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. కార్యక్ర మంలో పాల్గొ న్నవారు ఆల్ ఇండియా రాష్ట్ర దళిత సేన నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ జె. జేమ్స్, కుత్బుల్లా పూర్ దళిత సంఘాల అధ్యక్షుడు గట్టు అశోక్, మాజీ అధ్య క్షుడు మద్దెల సత్యనారాయణ, యేసు రత్నం ఏడుకొండలు, ప్రభుదాస్ శ్రీనివాస్, అనిల్, మేకలు ఎల్లయ్య పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ, అన్నదానం



నవతెలంగాణ- కేపీహెచ్‌బీ

భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, మధ్యప్రదేశ్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మురళీధర్ రావు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి అసెంబ్లీ బీజేపీ ఇంచార్జి మాధవరం కాంతారావు కూకట్‌పల్లిలో గల శివానంద రిషాబిటేషన్ సెంటర్‌లో సోమవారం రోగులకు పండ్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. అనంతరం ఆయన మురళీదర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బాలాజీ నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు శ్రీకర్ రావు, దేశబత్తుల సుధారవి, దేశబత్తుల రవి కుమార్, గురు ప్రసాద్, అంబ్రేష్ రాజు, శ్రావణ్, రాములు, హరిబాబు, శేఖర్, సూరిబాబు, మల్లేష్, ప్రేమ్, లహరి పాల్గొన్నారు.

ఆలయాల సందర్శనతో మానసిక ప్రశాంత



- మైనంపల్లి హనుమంతరావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మచ్చ బొల్లారం 133 డివిజన్‌లోని కుటియా ఆలయంలో సోమవారం చండీ హెూమం జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హను మంతరావు, కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్‌తో కలిసి హజరై శ్రీ శ్రీ చండీ పరమేశ్వరి మాత ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం పాత అల్వాల్‌లోని శ్రీ పోచమ్మ ఆలయంలో హారతి కార్యక్రమా నికి అయన హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాల పురోభి వృద్ధికి ఎల్లవేళలా తన సంపూర్ణ సహాకారం అందిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: శ్రీశైలంలోని శ్రీ మ ల్లికార్జున భ్రమరాంబికా దేవి స్వామి వారి దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, దొడ్ల వెంక టేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-కల్చరల్

లయన్స్ క్లబ్ అఫ్ హైద్రబాద్ శతాబ్ది నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార ఉత్సవం క్లబ్ కార్యాలయంలో జరిగింది అధ్యక్షురాలు గా పేరి విజయలక్ష్మికార్యదర్శి గా ఏ. లక్ష్మి, కోశాధికారి గా దీప్తి, మెంబర్‌షిప్ చైర్మన్ గా పీ.నాగేశ్వర రావు లు ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిధిగా డాక్టర్ సి. ఏం. ఏ. దుర్గా ప్రసాద్ పాల్గొని పేరి నాగేశ్వరరావు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నగరంలో నగరం బయటా నిర్వహిస్తూ క్లబ్‌కు పేరు ప్రఖ్యాతికి తన వంతు కృషి చేస్తున్నారని అభి ఒదించారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్ సౌజన్యంతో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు 250 మొక్కల పంపిణీ, దత్తత తీసుకున్న స్కూల్ పిల్లలకు పుస్తకాలుతో పాటు కొందరికి ఫీజ్ అందజేశారు. ఈ



సందర్భంగా పేరి విజయ లక్ష్మి సౌజన్యం అందించి నలభై లక?లతో కొత్తపేటలోని ప్రభుత్వ పాఠశాల నందు వంటసాల ను నిర్మించినందుకు అతిధులు కొనియాడారు రేఖా రాణి, పుల్లారెడ్డి,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

154వ స్టోర్‌ను ప్రారంభించిన రాయల్ ఓక్



- రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని స్టోర్లకు ప్రణాళిక

నవతెలంగాణ-సిటీబ్యూరో

భారతదేశంలోని ప్రముఖ ఫర్నిచర్ బ్రాండ్ రాయల్ ఓక్ ఫర్నిచర్, హైదరాబాద్‌లో తమ 154వ స్టోర్‌ను ప్రారంభించింది. ఈ స్టోర్‌ను ప్రముఖ నటి అనుపమ పరమేశ్వరన్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాయల్ ఓక్ ఫర్నిచర్ చైర్మెన్ విజయ్ సుబ్రమణియం, మేనేజింగ్ డైరెక్టర్ మథన్ సుబ్రమణియం, డైరెక్టర్ మహేశ్వరి విజయ్, హెడ్-రిటైల్ హెచ్.ఎస్ సురేష్, స్టేట్ హెడ్ ప్రద్యుమ్న కరణంతోపాటు సేల్స్ అండ్ మర్చండైజింగ్ హెడ్ ప్రశాంత్ ఎస్ కొటియన్ పాల్గొన్నారు. దాదాపు 7000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ స్టోర్ విస్తత శ్రేణిలో లివింగ్ రూమ్స్, బెడ్‌రూమ్స్, డైనింగ్ రూమ్స్ మరెన్నో వాటికి తగిన ఫర్నిచర్ అందిస్తామని రాయల్ ఓక్ ఫర్నిచర్ చైర్మన్ విజయ్ సుబ్రమ ణియం తెలిపారు. వినియోగదారులు సోఫా లు, రిక్లైనర్స్, డైనింగ్ టేబుల్స్ , మ్యాట్రెసస్, బెడ్స్, ఇంటీరియర్ డెకార్, సమగ్ర శ్రేణి ఆఫీస్, అవుట్ డోర్ ఫర్నిచర్‌తో సహా అనేక రకాల స్టైలిష్, ఫంక్షనల్ వస్తువులను కస్టమర్‌లకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. మణికొండలో రాయల్ స్టోర్ ప్రతీ సంవత్సరం రూ. 1 లక్ష కంటే ఎక్కువ మంది సందర్శకులను ఆకర్షించనుందని తెలిపారు. ఈ స్టోర్, సరసమైన ధరలలో అత్యుత్తమ ఫర్నిచర్ అందిస్తున్నామన్నారు. నగర వ్యాప్తంగా దాదాపు 30 వరకు స్టోర్స్‌ను ప్రారంభించనున్నట్టు చెప్పారు. ఈ స్టోర్‌లో ప్రత్యేకంగా 'కంట్రీ కలెక్షన్' అమెరికా, ఇటలీ, వియత్నాం, టర్కీ,జర్మనీ, మలేషియా, ఇండియా నుంచి పూర్తి వినూత్నమైన ఫర్నిచర్ సైతం లభిస్తుందన్నారు. కొత్తగా ప్రారంభించిన స్టోర్ గురించి రాయల్ ఓక్ టీమ్‌ను అనుపమ ప్రత్యేకంగా అభినందించారు.



అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

బోనాల పండుగ సందర్భంగా నేరేడుమెట్‌లోని మూడు గుళ్ల ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. చిన్నారులు తమ కళా ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మౌలాలి కార్పొరేటర్ సునీత యాదవ్ హాజరై చిన్నారులను అభినందించారు.

ఘనంగా బోనాలు..ఫలహారం బండి ఊరేగింపు

- వేడుకల్లో పాల్గొన్న మమత సంతోష్ గుప్తా దంపతులు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గోషామహల్ నియోజకవర్గంలో నిర్వహించిన బోనాలు, పలహారం బండి ఊరేగింపు వేడుకల్లో మాజీ కార్పొరేటర్ మమత సంతోష్ గుప్త. బీఆర్ఎస్ నాయకులు సంతోష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయంలో అన్నదానం



నవతెలంగాణ- కంటోన్మెంట్

అమావాస్య పురస్కరిం చుకొని న్యూ బోయిన్‌పల్లి బాపూజీ నగర్ శ్రీ దేవి నల్ల పోచ మ్మ ఆలయంలో సోమవారం మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ఆలయ కమిటీ సభ్యు లతో కలిసి అన్నదాన కార్యక్ర మాన్ని ప్రారం భించారు. అంతక ముందు ఆయ న ఆలయంలో ప్రత్యేక పూజలు పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రతాప్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయ కుడు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

కాంప్లెక్స్ ఎరువులను వినియోగించి పంట ఉత్పత్తిని పెంచండి

- క్రిషానా ఫోస్కెమ్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు



నవతెలంగాణ-అడిక్‌మెట్

క్రిషానా ఫోస్కెమ్ లిమిటెడ్ వారి ఈ కాంప్లెక్స్ ఎరువులను విస్తృతంగా వినియోగించి తమ పంట ఉత్పత్తిని గణనీయంగా పెంచుకోవాలని అని క్రిషానా ఫోస్కెమ్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ వి.కె.గోయల్ తెలిపారు. క్రిషానా ఫోస్కెమ్ లిమిటెడ్, ఓస్వాల్ ఫోస్కెమ్ (ఇండియా) లిమిటెడ్ వారి అనుబంధ సంస్థ వారు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన రెండు కాంప్లెక్స్ ఎరువులను భారత్ డీఏపీ, భారత్ యన్‌పీకే పేరుతో సరికొత్త ఎరువులు ఉత్పత్తులను ఆదివారం కవాడిగూడలోని హెూటల్ మ్యారేట్‌లో సంస్థ డైరెక్టర్ శ్రీవిఎస్ఆర్ నాయుడు మునర ఆగ్రో టెక్నాలజీ లిమిటెడ్ డైరెక్టర్ జెయస్ఎ మూర్తి ,క్రిషానా ఫోస్కెమ్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ వి కె గోయల్ హాజరై మార్కెట్లోకి ప్రవేశపెట్టారు. ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో ఈ సరికొత్త ఉత్పత్తులు పంట ఉత్పత్తిని గణనీ యంగా పెంచుతుందని, తద్వారా వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చడానికి ఎంతగానో దోహద పడు తుందన్నారు. డైరెక్టర్ వీఎస్ఆర్ నాయుడు మాట్లాడుతూ ఈ రెండు సరికొత్త ఉత్పత్తులు తమ కంపెనీ కున్న విస్తృతమైన డీలర్ నెట్ వర్క్ ద్వారా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా రాష్ట్ర రైతాంగానికి సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. తమ డీలర్లు రైతాంగానికి ఎరువులు మంచి సరసమైన ధరలలో అందించడమే కాకుండా వారికి అవసరమైన సాంకేతిక సలహాలు కూడా అందిస్తారని చెప్పారు.ఎరువులను సమతుల్య మోతాదులో ఎలా వినియోగించాలి అన్న అంశాలపై అవగాహన కలిపిస్తారని వివరించారు.



జైపూర్ కాలనీలో సీసీ కెమెరాలు ప్రారంభం

- పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త

నవతెలంగాణ-నాగోల్

హైదరాబాద్‌లోని నాగోల్ జైపూర్ కాలనీలో జైపూర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సోమవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐవీఎఫ్ అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో. వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గణాదర్ గౌరవ చైర్మెన్ యాదగిరి, అధ్యక్షుడు కుమార్, రాహుల్, యాది లాల్, కటకం నర్సింగరావు, శిల్పా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, సహమలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కారుడోరు తగిలి కిందపడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-కాప్రా/సిటీబ్యూరో

ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి ఓ కారు డ్రైవర్ నిర్లక్ష్యంతో కారు డోర్ తగిలి కిందపడి మృతి చెందిన సంఘటన కుషాయిగూడా పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కుషాయిగూడా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సైనిక్ పురిలోని ఓ ప్రయివేటు సంస్థలో కే.సురేష్ అనే వ్యక్తి పనిచేస్తుండగా ఆయన భార్య విద్యా సురేష్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. దంపతులు సైనిక్‌పురిలోని రాఘవేంద్రా కళ్యాణ్ ఎస్టేట్‌లో నివాసముంటున్నారు. అయితే సోమవారం మధ్యాహ్నం 12గంటల సమయంలో ఈసీఐఎల్‌లోని మొబైల్ రిపేయిర్ దుకాణానికి వెళ్లిన సురేష్ సమీపంలోని 'ఫాస్ట్‌ఫుడ్' సెంటర్ వద్ద నిల్చున్నాడు. అదే సమయంలో ఓ స్విఫ్ట్‌కారు అక్కడకు వచ్చింది. అందులో వున్న డ్రైవర్ రాజూరీ జగదీష్ నిర్లక్ష్యంగా ఒక్కసారిగా కారు డోర్ తీయడంతో అది సురేష్‌కు తగిలింది. దాంతో ఒక్కసారీగా కిందపడిపోయిన సురేష్‌కు తీవ్రగాయా లయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే ఈసీఐఎల్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఆయన భార్య విద్యా సురేష్ ఆస్పత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించగా సురేష్ మృతి చెందినట్టు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసనమోదు చేసుకున్న పోలీసులు కారు డ్రైవర్‌ను రాజూరీ జగదీష్‌గా గుర్తించారు. అన్ని కోణాల్లో విచారిస్తున్నామని సీఐ తెలిపారు.

నూతన మంచినీటి, డ్రయినేజీ పైప్ లైన్‌ల నిర్మాణం



నవ తెలంగాణ - బాలానగర్

కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని జేపీఆర్ కాలనీలో నూతనంగా నిర్మాణం చేయనున్న డ్రయినేజీ పైప్ లైన్ పనులను బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, సంబంధిత జలమండలి అధికారులు, స్థానిక అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నూతన పైప్ లైన్ల ఏర్పాటుతో అనేక సంవత్సరాలుగా జేపీఆర్ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలు తీరబోతున్నాయన్నారు. పైప్ లైన్ల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. స్థానిక జేపీఆర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి సంతోషం వ్యక్తం చేస్తూ, కాలనీలో పాత డ్రయినేజీ పైప్ లైన్ స్థానంలో నూతన డ్రయినేజీ పైప్ లైన్ వేయాలని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకెళ్ళ డంతో వెంటనే బడ్జెట్‌లో పెట్టించి మంజూరు చేయించి నందుకు ఎమ్మెల్యే కృష్ణారావుకు, స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజ, రంగంపేటచ శ్రీనివాస్ ముదిరాజ్, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కి గుడ్ బై చెప్పనున్న మాజీ ఎంపీపీ

- విలేకరుల సమావేశంలో ప్రకటించిన రొక్కం భీమ్ రెడ్డి



నవతెలంగాణ-తుర్కయాంజల్

కాంగ్రెస్ పార్టీలో తనకు తగిన మర్యాద దక్కనందుకు ఆ పార్టీకి రాంరాం చెప్పానున్నట్టు మాజీ ఎంపీపీ, సీనియర్ నాయకులు రొక్కం భీమ్ రెడ్డి అన్నారు. సోమవారం తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి రొక్కం సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భీంరెడ్డి మాట్లాడుతూ మల్ రెడ్డి బ్రదర్స్ అబద్దాల కోరులని వారి వల్ల కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రెండున్నర సంవత్సరాల కు ఇస్తానన్న మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి ఇవ్వకుండా మాయమాటలు చెప్పి కాలయాపన చేశారని అన్నారు. చైర్ పర్సన్ పదవిపై కాంగ్రెస్ పార్టీ పెద్దల దృష్టికి ఎన్నో దఫాలుగా తీసుకెళ్లినా న్యాయం జరగలేదని పేర్కొన్నారు. మల్ రెడ్డి బ్రదర్స్ కి మతిభ్రమించి కౌన్సిలర్లని చూడకుండా హీనంగా మాట్లాడారన్నారు. పాలకవర్గంలో ఉన్న సొంత పార్టీ కౌన్సిలర్లకు సమాచారం లేకుండా అభివృద్ధి పనులు చేస్తున్నారని మండిపడ్డారు. మల్‌రెడ్డి బ్రదర్స్ కి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలు భవిష్యత్తులో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని జోష్యం చెప్పారు. రానున్న రెండు రోజుల్లో నియోజకవర్గం స్థాయిలో జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వందలాది మంది కార్యకర్తలతో పాటు తుర్కయాంజల్ మున్సిపాలిటి కి చెందిన కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు తనతోపాటు పార్టీని వీడుతున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొక్క రవీందర్ రెడ్డి, మల్లేష్, కో ఆప్షన్ సభ్యులు పోరెడ్డి నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్క రామ్ రెడ్డి, కాకుమాను చెన్నయ్య, బొక్క గౌతంరెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, రొక్కం చంద్రశేఖర్ రెడ్డి, నారని శేఖర్ గౌడ్ పాల్గొన్నారు



నిరాశ్రయులు, అనాథలకు దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరంలో ఫుట్‌పాత్ల మీద జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులకు దుస్తులు, బిస్కెట్ ప్యాకెట్స్, నీళ్ల ప్యాకెట్స్ పంపిణీ చేసినట్టు స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు వై.సంజీవ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో రోజు రోజుకు అనాథలు, నిరాశ్రయులు పెరిగిపోతున్నారని.. వీళ్లకు ఆశ్రయం కలిపించి, ఆహార, బట్టలు, వైద్యం అందించి నూతన జీవితాన్ని అందించి భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.. ప్రభుత్వ పెద్దలు సహకారం అందిస్తే ఈ అభాగ్యుల జీవితాలకు సరికొత్త భవిష్యత్తును అందించే కార్యాచరణ రూపొందించడానికి స్కై ఫౌండేషన్ సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ దుస్తుల పంపిణి కార్యక్రమంలో ప్రెసిడెంట్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మజ్లిస్ ఎమ్మెల్యే సంచలన నిర్ణయం..!

- రాజకీయాలకు స్వస్తి పలుకుతానన్న అభిప్రాయం..
- ఆడియో వైరల్

నవతెలంగాణ - ధూల్ పేట్

పాతబస్తీ ఎంఐఎంకు కంచుకోట. వాటిలో ప్రధానమైనది రాష్ట్ర నగరానికి చిహ్నమైన చార్మినార్. చార్మినార్ పై జెండా ఎగురవేయాలని ఎంఐఎంకు బీజేపీ పోటీ ఇస్తూనే ఉంది. మరో పక్క కాంగ్రెస్ తమదైన శైలిలో పోటీ ఇచ్చేందుకు ప్రతీ ఎన్నికలో ముందుకొస్తున్నది. అయితే హైదరాబాద్ చార్మినార్ ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మదఖాన్ సంచలనం నిర్ణయం తీసుకున్నట్టు పుకార్లు వెలువడుతున్నాయి. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన.. ఇక రాజకీయాలకు స్వస్తి పలుకుతానని ఆయన అభిప్రాయం వ్యక్తం చేసినట్టు ఓ ఆడియో వైరల్ అవుతుండడంతో అది ఎంఐఎం సర్కిల్లో చర్చనీయాంశంగా మారింది.

దశాబ్దాలు రాజకీయాల్లో ఉన్న అహ్మద్ ఖాన్ రాజకీయాలను వీడి కుటుంబంతో సమయం గడపాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. ఈ షాకింగ్ నిర్ణయంతో అనుచరులు ఆందోళన చెందుతుండగా, ఆశావహులు మాత్రం ఆనందంలో మునిగిపోయారు. మూడు దశాబ్దాలుగా నియోజకవర్గాన్ని పాలించిన అహ్మద్ ఖాన్‌కు ప్రజలతో మంచి సత్సంబంధాలు ఉన్నాయి. ఆయన నిర్ణయాన్ని ఎంతమాత్రం ఆమోదించని అనుచరులు రాజకీయాల్లో కొనసాగాలని ఒత్తిడి తెస్తున్నారు. మరో వాదనను సైతం తెరమీదకు తెస్తున్నారు. చార్మినార్ నియోజకవర్గంలో దశాబ్దాలుగా ఎంఐఎం, బీజేపీ మధ్య పోరు కొనసాగడమే వారి ఆవేదనకు కారణంగా చెప్పవచ్చు అని పలువురు పేర్కొంటున్నారు. ప్రతీ ఎన్నికలోనూ ఈ రెండు పార్టీల మధ్య గెలుపు నెక్ టూ నెక్ ఉంటూ వస్తోంది. బీజేపీని తట్టుకుంటూ ప్రజల్లో ఆదరణ సంపాదించిన ఆయన ఈ నిర్ణయం తీసుకుంటే నియోజకవర్గ భవితవ్యంపై ప్రభావం చూపుడం ఖాయమంటున్నారు అనుచరులు. ఆయన నిర్ణయం బీజేపీ నెత్తిన పాలుపోయడమే అంటున్నారు. మరో పక్క కాంగ్రెస్ సహితం పుంజుకుంటుందని చర్చలు కొనసాగడం విశేషం.

హల్ చల్..

ప్రస్తుతం పుంజుకుంటున్న రాజకీయ వేడి.. మరో చార్మినార్ ఎమ్మెల్యే వాఖ్యాలంటు వెలువడుతున్న పుకార్లతో పాతబస్తీలో హల్ చల్ కొనసాగుతుంది. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ముంతాజ్ ఖాన్ అధికారికంగా ప్రకటించలేదు కానీ ఆయనతో ఫోన్లో మాట్లాడిన కొందరు కార్యకర్తలకు ఎమ్మెల్యే చెప్పినట్టుగా ఉన్న సమాధానం విస్తుపోయేలా చేసింది. అందుకు ఓ కార్యకర్తతో ఎమ్మెల్యే మాట్లాడినట్టుగా ఉన్న ఆడియో వైరల్ కావడం బలం చేకూరుస్తోంది. పార్టీ కార్యకర్తలు, ఎమ్మెల్యే అధికారికంగా ప్రకటిస్తే తప్ప ఈ గందరగోళానికి తెరపడేలా లేదు.

దేశంలో యూనిఫాం సివిల్ కోడ్ అమలు చేయడం అసాధ్యం

- సీనియర్ అడ్వకేట్ మహమ్మద్ అబ్దుల్ గౌరీ

నవతెలంగాణ - ధూల్ పేట్



విభిన్న జాతుల, సంస్కృతుల, మతాల, కులాలు, భాషలు, వ్యవహారాలు గల మనదేశంలో యూనిఫాం సివిల్ కోడ్ అమలు చేయడం అసాధ్యమని సీనియర్ అడ్వకేట్ మహమ్మద్ అబ్దుల్ గౌరీ అన్నారు. ఆవాజ్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉర్దూఘర్ మొగల్పురలో యూనిఫాం సివిల్ కోడ్ (యుసిసి) పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి అబ్దుల్ సత్తార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఎన్నికలు ఒక సంవత్సరం ఉన్న ఈ సమయంలో యూసీసీ తీసుకరావడం అంటే రాజకీయ లబ్ది కోసమే కానీ సమాజ హితం కోసం కాదన్నారు. దురుద్దేశంతో తీసుకొస్తున్న ఈ బిల్లుని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇది తిరోగమనానికి దారితీస్తుందన్నారు. ఈ కోడ్ వల్ల భారతదేశంలో అనైక్యత పెరుగుతుందని, అనేక గొడవలకు దారితీస్తుందన్నారు. నగర కార్యదర్శి అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో యూసీసీ గురించి చర్చించి దీన్నే వ్యతిరేకిస్తూ జీవో తీసుకురావాలన్నారు. మైనారిటీలకు భరోసా కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొనే ఈ నిర్ణయాన్ని మైనారిటీ వర్గాల్లో సంతోషాన్ని కలగజేస్తుందన్నారు. ముస్లిములను భయభ్రాంతులను చేయడం కోసం, ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేయడం కోసం, ఇలాంటి బిల్లుని తీసుకొస్తున్నారన్నారు. దీన్ని ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి చైతన్యపరిచి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి శ్రావణ్ కుమార్, యూసీసీ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు అలీ అబ్బాస్, బాబర్ఖాన్, గులాబ్ నసీర్, అయుబ్ఖాన్, కలిముద్దీన్, అన్వర్ ఖాన్, అక్తర్‌బేగం, అథర్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURTS:: HYDERABAD
O.S. NO: 796 of 2011

Between:
Smt. NIRMALA W/o: Late Sri. Ramulu, Aged: 55 Yrs, Occupation: Housewife, R/oHno1-7-68/5,Kamalanagar, Hyderabad
AND
1. Smt. BANDARI KAMALAMMA (Died)
2. Smt. LALITHA W/o: Late Sri. Rajaiah, Aged: 73 Years, Occupation: Housewife, R/o: 12-13-691/20, Nagrajuna Colony, Tarnaka, Hyderabad.
3. Sri. B.SANTOSH KUMAR, (Died)
4. Sri. UMA W/o: T.Chandriaha, Aged: 55 Years, Occupation: Housewife,
5. B.JANGAIAH, S/o: Late Sri. Komaraiah, Aged: 48 Years, Occupation: Private Employee, Both 4 & 5 are R/o: 1-7-38/1, Kamalanagar, Hyderabad.
6. Smt. K.MANJULA W/o: Sri. Murali, Aged: 38 Years, Occupation: Housewife, R/o: 3-7-70/1, NFC, Opp: to M.Yadav House, Rangareddy District.
7. Sri. B.BABU RAO, S/o: Late Sri. K0maraiah, Aged: 48 Years, Occupation: Private Employees, R/o.H.no.1-7-38/1, Kamalanagar, Hyderabad.
8. Sri. BANDARI ABHILASH S/o: B.Santosh Kumar, Aged;25 Year, Occupation: Student,
9. Smt. BANDARI ALIVELU, W/o: Late Santosh Kumar, Aged: 45 Years, Occupaiton: Household,
10. Sri. BANDARI ABHILASH S/o: B.Santosh Kumar, Aged;25 Year, Occupation: Student,
11. Smt. BANDARI BINDU D/o: Late Sandosh Kumar, Aged:20 Years, Occupation: Student. Defendants no:8 to 11 are Residents of Flat eno:304. R/o: 3-5-845 to 852, Jagdishwar Complex, Hyderguda, Himayathnagar, Hyderabad29
12. Smt. SUVARNA W/o: Anji Babu, Aged: 50 Years, Occupation: House Wife,
13. Smt. JYOTHI W/o: Srinivas Aged: 46 Years, Occupation: House Wife,
14. Smt. SONY BAI W/o: Ashok, Aged: 45 Years, Occupation,
15. Smt. LATHA W/o: Ramesh, Aged: 40 Years, Occupation: House Wife,
16. D.NARSING RAO W/o: Late Rajaiah, Age: 44Yrs, OccupationL: Pvt. Employee,
17. D.SHASHIKANTH S/o: Late Rajaiah, Aged: 35, Occupation: Pvt. Employee,
All the Def.no: 12 to 17 are Residents of H.no:2-2-166/1, Kummarwadi, Amberpet, Hyderabad -500013.
....Defendants no:12 to 17.

Whereas the Plaintiff has filed a suit for Parttion Suti against you. And, the Hon'ble Court directed to issue of summons through paper publication upon you i.e. Defendant no:12 to 17. It is hereby informed to you that the above matter is posted on 31.07.2023 at 10:30A.M. without fail. As such you are called upon to appear on the said date and time and proceed as per Law. Otherwise, the matter will be decided on the base of available material treating you as ex-parte.
By the order of the Hon'ble Court.
Sd/-
PINNU NAGARAJUA.SRINIVAS NETHA
3-5-1114/23, Rajmohalla,Kachiguda X Roads, Hyderabad. Mobile: 9848268811

IN THE HONORABLE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM
OS 14/2023

Between:-
Yellti Suryam and 4 others
(The above named plaintiffs are managing partners of M/S Ss Estates and constructions, Gaineti street, Srikakulam
....plaintiffs
And:-
Dantuluru Venkata prabhakar Varma
....Defendant

To
Danthuluri Venkata prabhakar Varma, S/o Seetaramaraju,8-3-167/133, Flat No. 201, Lalita Aditya Apartments, Rajeev Nager Hyderabad, Telangana State.

Notice

Please take notice that the above suit filed by the plaintiff against you for recovery of amount of Rs.23,00,250/- which stands posted to **17-08-2023,** for your appearance and notice to you. So you pleased attend on the said date at about 10.30 A.M., before the above court by personally or through your agent, otherwise the matter will be decided in your absence.

Chigurupalli Rama Mohan
Advocate
Srikakulam
Cell 9440116221

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT SESSIONS JUDGE CUM - II ADDL. MSJ, CUM- PRINCIPAL FAMILY COURT MEDCHAL MALKAJIGIRI DIST:: AT KUKATPALLY
O.P.NO. 515 OF 2022

BETWEEN:
PRAVEEN KUMAR ATHOTA ... PETITIONER
AND
A.CHANDRIKA ... RESPONDENT

To,
A.CHANDRIKA
w/o Praveen Kumar, Aged 32 years, Occ: Housewife: R/o : 7-1-277/59/35, B.K.Guda, S.R.Nagar, Hyderbad-500038.

Please Take Notice in the FCOP : 515 of 2022 is filed by the Petitioner : Praveen kumar athota , for grant of Divorce and the said FCOP is posted on 21-07-2023 for your appearance. Hence you are hereby called upoon to appear either in Person, or through an Advocate in the said FCOP before the Hon'ble III Addl.District and sessions Judge, At Kukatpally, on **21-07-2023 at 10.30. A.M.** Failing which the case will be decided on merits in your absence.
(By order of the Hon'ble court)
Sd/-
K.KRISHNAVENI
Advocate,
Kukatpally, Hyderabad – 72
Ph: 9849128615.

PUBLIC NOTICE

The General public hereby informed that **Sri. E. KRISHNAIAH S/o. Sri. HANUMAPPA**, aged about 40 years, Occ: Business, R/o, H. No. 2-9-180/1/3, Bharath Nagar, Uppal, Medchal Malkajgiri District, Telangana State., has approached the Malkajgiei Branch, Shriram Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Sri. E. KRISHNAIAH** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Opcn Plot no.2, in Survey No. 3 Part, admeasuring 217 Sq. yds., or 181.41 Sq. mts., Situated at Chengi Cherla Village, Boduppal Municipality, Mcdipally Mandal, Mcdchal-Malkajgiri District, Under S.R.O. Narapally, Telangana State and bounded by **NORTH** : Plot No.3, **SOUTH** : 25' Wide Road, **EAST** : 25' Wide Road, **WEST**: Plot No.1.

P.SRINIVASA RAO
ADVOCATE
Flat No. A -14, Ground Floor, Srinivasa Heights Apts, Uppal, Hyderabad-39.Cell: 9346666438

IN THE COURT OF THE HON'BLE XI ADDL.CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
GWOP.No. 18 of 2023

Between :
Regintala Vijayalaxmi
(In the matter of minors;
1. Regintala Kruti Sree D/o late Haribabu, aged about 14 years, Occ: Student.
2. Regintala Chandra Koushik Guptha S/o late Hari Babu, aged about 13 years, Student.
Both are R/o H.No. 7-2-7/186, Street No.8, Near Hanuman Temple, Durganagar colony, Karmanghat, Saroornagar Mandal, Ranga Reddy District.)
...PETITIONER
A N D
All concerned
...RESPONDENTS

To,
All concerned

Sir/Madam,
Whereas the petitioner has filed the above case praying the Hon'ble court to permit the petitioner to appoint as guardian for her above referred minor children and thereby permit her to sell the schedule property and the same is posted to 17-08-2023.
Now the Hon'ble court doth order any person/s who have objection or the aforesaid relief appear before it on **17-08-2023 at 10-30 A.M** either in person or through advocate, failing which the case will be decided as per law.

SCHEDULE PROPERTY

All that the Flat No. 502 West facing having plinth area of 1396 Sft on 4 th floor, situated at Government Press employees cooperative housing society forming part of Sy.Nos. 98, 112 and 113 of Saidabad, Hyderabad. , bounded by:
NORTH : Open to Sky.
SOUTH : Open to Sky.
EAST : Open to Sky.
WEST : Corridor.

(V.Nishanth Reddy)
Advocate.
H.No. 6-3-68/1, Shivarampally Rajendranagar Mandal, R.R.District
Cell No. 9700263873 (M)

IN THE COURT OF THE HON' BLE IV ADD; DIST JUDGE CUM M.V.A.C.T COURT AT : L.B.NAGAR
I.A.NO. OF. 2022
IN
M.V.A.C.T.NO.101 OF 2016

Between:
M.Shiva Kumar S/o M.Yadagiri, Aged about: 50 yrs, Occ:Auto Driver, R/o 16-11-14, Salivahana nagar, Moosaram Bhag,Hyd
...Petitioner/Petitioner
AND
Pole sandeep Kumar, S/o Not Known Aged:Major, Occ:Owner of the Mahindra veroto B.No.AP-28-TV-4600, R/o.6-21-060, Shivarampally, Rajendar nagar, R.R.Dist, T.S.501510
B.Praveen S/o B.Chennaiah, Occ:Driver, Age:26 yrs, R/o,6-2-158, Shivaram Pally, Rajendra nagr, R.R.Dist.
...Respondents/Respondents,1,2,3.

Plese take notice that the above petitioner had filed the above o.p.for compensation againts you and respondents no 1&2, several times notices was issued to you through court with R.P.A.D. but you have failed to receive the same. The case is posted on the day of **03-08-2023**, for your appearance, on the day you have to appear either personally or through your councel at 10:30 A.M. other wise the matter will be decided in your presence.
(BY THE ORDER OF THE COURT)
P.RAM MOHAN
ADVOCATE
Cell : 9246796092

IN THE COURT OF I ADDL. DISTRICT JUDGE CUM MSJ CUM ADDL. FAMILY COURT, MEDCHEL-MALKAJGIRI DISTRICT AT : MALKAJGIRI
O.S.NO.1111 OF 2022

Between :-
G.Penta Reddy
.....Plaintiff
AND
T.Padmalatha Devi and others
.....Defendants

To,
Tummala Baby Sarojini, W/o Late Tummala Tata Rao, Aged about 77 years, Occ:Housewife, R/o H.No. 8-3-167D/33/61, Kalyan Nagar, Near Central Bank of India, Yousufguda, Hyderabad

Veeramachineni Sarada, W/o Veeramachineni Shayam, D/o Late Tummala Tata Rao, Aged about 51 years, Occ: soft Engineer, R/o.H.NO.8-3-167 D/33/402, Akashara Enclave, Yousufguda, Hyderabad.
.....Proposed Defendant No.6 & 9

Whereas the above plaintiff filed the suit for declare the plaintiff as a owner of the suit schedule of property i.,e Plot No.13, admeasuring 482 sq. yards in Survey No.57 Part, Fatullahguda, Uppal Revenue Mandal, Medchal-Malkajgiri District (old R.R. District) and recovery of the Possession of the suit schedule property including declare the defendants No.1 & 2 sale deeds are null and void and mandatory injunction againsts to defendants 1 to 5, then the Defendent No.2 (Tummala Tata Rao) was demise on 25.4.2017, then immediately Plaintiff filed a petition for bring the legal heirs on record,who are proposed defendants No 6 & 9 and sent the notices through court, but you (who are showing as defendant No 6 & 9 in the above) could not received the notices, therefore the Honble court was plesed to direct me to give notice through paper publication,in which you are arrayed as Proposed defendants No 6 & 9 therefore please take this notice that,the above suit is posted for your appearance on **25.7.2023** and cause your appearance either pesonally or through a dully instructed councel on the above said date at 10:30 A.M. before the above mentioned court, otherwise the court will be decided the suit exparte.
(BY ORDER OF THE HON'BLE COURT)
K.MALLIKARJUNA
ADVOCATE
office at Flat No.502, 5th floor, Sai Bhavana Hights, Beside GST office, Block No.4, Arunoodaya Nagar, Nagole, Hyderabad-68
cell: 9849240242

IN THE COURT OF THE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT; AT HYDERABAD
O.S.NO. 3607 OF 2022

Between:
J & K Bank, J.N.Road Branch, Abids, Hyderabad.
Rep. by its GPA Holder/ Branch Head Ikhlaq Ahmed, S/o Ghulam Hassan Sheikh
.....Plaintiff
AND
M/s.Varun Traders, Rep.by its Prop.Mr. Varun Mehra & 3 Others .....Defendants

SUMMONS

To
1.M/s. Varun Traders, Rep. by its Prop. Mr. Varun Mehra, S/o Vipin Kumar Mehra, Off:21-2-319, Badar Complex,Lad Bazaar, Hyderabad - 500 002, T.S.
---(Defendant No.1)

Please take notice that the above Suit is filed against you for recovery of a Sum of Rs. 5,27,631-97 (Rupees Five Lakhs Twenty Seven Thousand Six Hundred Thirty One and Ninety Seven paisa only) together with future interest and costs is posted on 31-07-2023 for your appearance. If you failed to appear on the above said date at 10.30 a.m., before the above said Hon'ble Court either in person or through an advocate the matter will be heard and decided on merits.
//BY ORDER OF THE COURT//
SRI S. M. HUSSAIN,
Advocate,
Flat No. E2, Santokh Towers, H. No. 5-9-258 & 259, King Koti Road, Hyderabad-01.

INTHE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE: R.R.DISTRICT AT : NTR NAGAR
E.P.NO. 203 OF 2014
IN
O.S.NO.351 OF 2012

Between:
M/s.Margadarsi Chit Fund P Limited
...Decree Holder
AND
Mr.G.Chandra Sekhar & others.
...Judgement Debtors

To,
Mr.G.Chandra Shekhar, S/o.G.Dasharatha, R/o.Flat No.301, H.No.11-3-215/1, Raj Bharathi Apts., Road No.07. Sri Venkateshwara colony, Saroornagar R.R.Dist ...**JDR.No.01**

TO WHOMSOEVER IT MAY BE CONCERN

ɪn the above mentioned E.P., the below Mention Immovable Property is brought for sale to realize the remaining Decree debt Rs.5,15,941/- Auction is going to be held on the 1 Day of Aug 2023 at court premises at 10:30 A.M. Therefore whoever is interested in purchasing the property can attend and participate in bid which opened to one & all.

SCHEDULE OF PROPERTY BELONGING TO JDR.NO.1 Mr.G.CHANDRA SEKHAR, REGISTERED VIDE DOCUMENT NO.1894/2007,Dt:10-04-2007.

All that the Premisee bearing Finished Flat No.301 in Third Floor of Raj bharathi apartments with a plinth area of 1000 Sq.Fts, (including Common area) with an undivided share of land admeasuring 15.0 Sq.Yds equivalent 12.54 Sq.Mtrs out of 435.77 Sq.Yds in plot no.38,in survey no.27 ward no.11 block no.4, situated at Venkateswara Colony of Saroornagar Village, and Revenue Mandal, under L.B.Nagar Municipality, R.R.Dist under Registration Sub-DistSaroornagar and bounded as follows:
Boundaries of Entire Land :-North: Neighbour's Land, **South**: 30-00 wide Road, **East**:Plot No.39, **West**:Plot No.37
Boundaries of The Flat No.301 :- North: Corridor, **South**:Open to Sky, **East**:Open to Sky, **West**:Flat No.302
The terms and conditions of the sale may be ascertained frome the Bailiff of the said Court
(BY ORDER OF THE COURT)
M RAHUL & A LAVAN KUMAR
ADVOCATE
Flat No.405, B-Block, Mahalakshmi Estates, Nizampet Road kukatpally, Hyderabad



బంజారాహిల్స్ డివిజన్ పరిధిలో ఆదివారం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఎన్‌బీటీనగర్ గుం తలోనీ శ్రీదుర్గభవాని దేవాలయంలో అమ్మవారికి నల్ల పోచమ్మ గుడిలో బోనం సమర్పించి, మొక్కులు చెల్లించి, బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

-నవతెలంగాణ-బంజారాహిల్స్

కల్యాణ్‌లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

పాల్గొన్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమా టోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని సనత్‌నగర్ డివిజన్‌కు చెందిన 33 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్, కల్యాణలక్ష్మీ క్రింద మంజూరైన చెక్కులను అందజేశారు. ఆయన మాట్లా డుతూ వృద్దులు, వితంతువులు, వికలాంగులకు ఆసరా పెన్షన్ క్రింద ప్రతి నెల ప్రభుత్వం ఆర్థిక సహా యం అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మి బీఆర్ఎస్ డివిజన్ అధ్య క్షుడు బాల్ రెడ్డి, నాయకులు ఖలీల్, సరాఫ్ సంతోష్, ఫాజిల్, కరీం లాలా తదితరులు ఉన్నారు.

ఇండియన్ అసోసియేషన్ ఫర్ ఆక్యుపేషనల్ హెల్త్‌పై అవగాహన



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఇండియన్ అసోసియేషన్ ఫర్ ఆక్యుపేషనల్ హెల్త్ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణశాఖ వారు స్టార్ ఆస్పత్రి వారి సౌజన్యంతో జాతీయ ఆక్యుపేషనల్ ఆరోగ్య దినం 2023ని పురస్కరించుకొని 8 గంటల పాటు సీఎంఎ/సీపీడీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ బి,రాజగోపాల్,తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ రెజిస్టర్ డాక్టర్ సీహెచ్ హనుమంతరావులు హాజరై మాట్లాడుతూ కార్మికుల ఆరోగ్యం భద్రత పట్ల ఫ్యాక్టరీ మెడికల్ ఆఫీసర్స్‌కు ఈ అవగాహన సదస్సు మరింత దోహద పడుతుందన్నారు.ఈ కార్యక్రమములో పూర్వపు ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్‌పీ, వివేక్ చంద్ర రావు,డాక్టర్ జే,విజయరావు తమ విలువైన సలహాలు సూచనలు అందజేశారు. వైద్యులను ఉద్దే సించి డాక్టర్ రాహుల్ కట్ట, డాక్టర్ సిహెచ్ శ్రీవిద్య,డాక్టర్ టీఎస్ దీప్తి సరోజినీ, డాక్టర్ ఎల్ నారాయణ, డాక్టర్ ఎస్ భక్తియార్ చౌదరిలు సలహాలు, సూచనలు చేస్తూ ప్రస్తుతం వైద్యులు చేయవలసిన చికిత్స విధానం గ్రూపులకు అందించే సహకారాల గురించి, వైద్య విధానం మార్పు అనే అంశాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి 100 పైగా వైద్యులు పాల్గొనగా ఈ కార్యకలాపాలను వహించేందుకు సహకరించిన స్టార్ ఆస్పత్రి యాజమాన్యానికి ఎఓహెచ్, ఎపీ అండ్ టీఎస్ ప్రస్తుతపు ప్రెసిడెంట్ డాక్టర్ నంద కిషోర్లు ధన్యవాదాలు తెలిపారు.

19న హెచ్‌ఎంటీ రిటైర్డ్ ఉద్యోగుల నిరసన ర్యాలీ



నవతెలంగాణ-బంజారాహిల్స్

హెచ్‌ఎంటీ సంస్థ నుంచి రావాల్సిన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19న ఐడీపిఎల్‌లోని ప్రాగా టూల్స్ నుంచి బాలనగర్‌లోని హెచ్‌ఎంటి వరకు నిరసన ర్యాలీని నిర్వహిస్తున్నట్లు హెచ్‌ఎంటీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫోరం తెలిపింది. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరం చీఫ్ కోఆర్డినేటర్ బిఎస్ మధు కృష్ణారావు, కో-ఆర్డినేటర్లు మాల్యాద్రి, రాములు మాట్లాడుతూ ఇస్రో ఇటీవల పంపించిన చంద్రయన్-3 యంత్రాలను అందించిన సంస్థ హెచ్‌ఎంటీ అంతటి ఘన చరిత్ర కలిగిన సంస్థలో పనిచేసిన తాము ఐదేళ్లగా బకాయిల కోసం పడి గాపులు కాయాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై ప్రధాని మోడీకి, రాష్ట్రపతికి సైతం లేఖలు రాసిన ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు. పదవి విరమణ పొంది, అనారోగ్య సమస్యతో బాధపడుతున్న తమ పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాల్సిన ప్రభు త్వాలు ఇబ్బందులకు గురి చేయడం ఏమిటి అని నిలదీశారు. ఈ నేపథ్యంలోనే తమ గోడును శాంతి యుతంగా తెలిపేందుకు నిరసన బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీందర్, పోచయ్య, శ్రీనివాస్ ఆనందరావు వెంకటరత్నం, పాలలోచన రావు తదితరులు పాల్గొన్నారు.

సీఎస్ ఈ శిక్షణ తరగతులు విజయవంతం

- శిక్షణ తీసుకున్నా నర్సులకు సర్టిఫికెట్లు అందజేత
- ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో వారం రోజులుగా కంటిన్యూయస్ నర్సింగ్ ఎడ్యుకేషన్ (సీఎస్‌ఈ) నైపుణ్య శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్, టీఎన్ ఏఐఅధ్యక్షురాలు యం.రాజేశ్వరి. స్వరాజ్యవాని, ఎక్జిక్యూట్ మెంబర్ చంద్రకళ, నర్సింగ్ సూపరింటెండెంట్ సుజాత రాథోడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్ మాట్లాడుతూ వైద్య వృత్తిలో రాణిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ శిక్షణ మీకు ఎంతగానో ఉపయోగపడుతుందని. తన ప్రోత్సా హం సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న నర్సులు అందర్నీ అభినందించారు. శిక్షణ పొందిన నర్సులకు సర్టిఫికెట్లను వారు అందజేశారు. శిక్షణ తీసుకున్న వారు మాట్లాడుతూ వారం రోజులుగా నేర్చుకున్న సిఎస్ ఈ శిక్షణ విషయాలను,పద్ధతులను కార్యాచరణలో పెడతా మని, ట్రెనింగ్ తమకు ఎంతో ఉపయోగకరంగా వున్నాయని నర్సులంతా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమములో నర్సింగ్ సూపరింటెంట్ సుజాత రాథోడ్. ఇన్ఫెక్షన్ కంట్రోల్ టీమ్ శిరీష రాని, వనిల్లా, సుజాత, కారోలిన్, హేమలత, సౌమ్యశ్రీ, హరిత పాల్గొన్నారు.

క్షమాబిక్ష పెట్టండి..మా జీవితాలకు కొత్త వెలుగునివ్వండి



జీవిత ఖైదీల కుటుంబాల విజ్ఞప్తి

నవతెలంగాణ-బంజారా హిల్స్

ప్రభుత్వ జాబితా ప్రకారం ఆగస్టు పదిన సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను విడుదల చేయాలని సత్ప్రవ ర్తన జీవిత ఖైదీల కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రఘు,హాజర్, నరసింహ, రహీంలు మాట్లాడుతూ 2016లో సుమారు 100 మందిని జీవిత ఖైదు చేసిందనీ, 2020లో ఖైదీల విడుదలకు జీవో విడుదల చేసిన ప్రభుత్వం క్షమాభిక్షణకు 390 మంది అర్హులుగా ప్రకటించిందన్నారు. తర్వాత జీవోలో మార్పులు చేయ డం వల్ల ఏడు సంవత్సరాల శిక్ష కాలాన్ని 10 సంవత్సరాలకు పొడిగించడం వల్ల కేవలం 72 మంది అర్హులుగా ప్రకటించి విడుదల చేశారని, ఆ తర్వాత గత సంవత్సరంలో ఆజాద్గా అభివృద్ధి మహోత్సవ సందర్భంగా ఆగస్టు 15న రాష్ట్రంలోని వివిధ జిల్లాలో శిక్ష అనుభవిస్తున్న వారిలో సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదల కోసం ప్రభుత్వం జాబితాను రూపొందించి విడుదల చేస్తామని ప్రకటించిందని దీని కోసం క్యాబినెట్ ఆమోదం కూడా తెలిపిందన్నారు. వివిధ కారణాలు వలన వాయిదా పడిన ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు కొన్ని రోజుల క్రితం రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌ని కలిసి విన్నవిం చుకున్నట్లు తెలిపారు. క్షమాభిక్ష కింద విడుదల చేసి నూ తన వెలుగుని నింపాలని ప్రభుత్వానికి కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆజాద్,రహీం, రాధమ్మ,జహిర బేగం, మరియా బేగం తదితరులు పాల్గొన్నారు.

పూర్తి ఫీజులు ప్రభుత్వమే చెల్లించాలి

సీఎం కేసీఆర్ జాజుల లింగంగౌడ్ లేఖ



నవతెలంగాణ-ఓయు

ఇంజనీరింగ్, ఇతర ఉన్నత విద్యా కోర్సుల ఫీజులు భారీగా పెరుగుతున్న ప్రభుత్వం బీసీ, ఓసి విద్యా ర్థులకు మాత్రం బోధనారుసుములు పెంచకపోవడంతో విద్యార్థు లపై ఆర్థికభారం పడుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ర్యాంకు లతో సంబంధం లేకుండా బీసి, ఓసి విద్యార్థులందరికీ పూర్తి ఫీజులను రాష్ట్ర ప్రభుత్వం భరించాలని కోరుతూ ముఖ్య మంత్రికి ఆయన కేసీఆర్ లేఖ రాశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీటెక్ కనీస ఫీజు రూ.45 వేల నుండి గరిష్ఠంగా రూ.1.60 లక్షలు ఉందని, ప్రభుత్వం చెల్లించేది మాత్రం బీసీ,ఓసీ విద్యార్థులకు కేవలం రూ.35 వేలు మాత్రమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస ఫీజు కూడా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేకపో తుందని ప్రశ్నిం చారు.10వేల ర్యాంక్ లోపు వారికి మాత్రమే పూర్తి ఫీజు చెల్లించడంతో బీసీ,ఓసీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల మాదిరిగా ర్యాంక్‌లతో సంబంధం లేకుండా పూర్తి ఫీజులు చెల్లించాలని సీఎం కేసీఆర్‌ను కోరినట్లు తెలిపారు.

ఘనంగా పలారం బండి ఊరేగింపు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఉస్మాన్‌గంజ్‌లో నిర్వహించిన ఫలహార బండి ఊరేగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యా దవ్, స్థానిక కార్పొరేటర్ శం కర్ యాదవ్, బీఆర్ఎస్ ఉద్యమకారుడు ఆర్‌వీ. మహేందర్‌కు మార్, నందకిషోర్ వ్యాస్ ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులగణన చేపట్టాలి



- పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలి
- కేంద్రమంత్రితో బీసీ నేతల భేటీ

నవతెలంగాణ-అంబర్ పేట

బీసీ కులగణన చేపట్టాలని వచ్చే పార్లమెంటు సమావేశాలలో బీసీ బిల్లుపెట్టి చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, అలాగే ప్రధానమంత్రితో చర్చించాలని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అన్నారు. సోమవారం ఆర్,కృష్ణయ్య జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో పలువురు బీసీ నాయకులు కేంద్రమంత్రి రాందాస్ అత్వలేని అంబర్‌పేట కలిసి చర్చలు జరిపారు.ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఈ దేశంలో కేంద్ర ప్రభుత్వాలు గత 75 సంవత్సరాలుగా బీసీలకు ఏ రంగంలో కూడా జనాభా ప్రకారం వాటా ఇవ్వలేదని, విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో కనీస ప్రాతినిధ్యం లభించలేదన్నారు. ఎస్సీ/ఎస్టీల జనాభాను కులాల వారీగా సేకరిస్తున్నారని, బీసీల జనాభా సేకరించడానికి అభ్యంతరాలు ఏమిటి? చట్టపరమైన, న్యాయపరమైన అవరోధాలు ఏమీ లేవు అని ఆయన అన్నారు. ఈ వైఖరి మార్చుకోకపోతే బీసీలు తిరగబడతారని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం బీసీ జనాభా లెక్కలు తీయకుండా బికించి అన్యాయం చేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేక వైఖరి మార్చుకోవాలని హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి వారి జనాభా ప్రకారం రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్‌తో బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కలలో బీసీ కులాల వారి లెక్కలు సేకరించాలని కోరారు.

కేంద్రమంత్రి హామీ :

కేంద్రమంత్రి రాందాస్ అద్వాలే మాట్లాడుతూ బీసీలకు అన్నీ రంగాలలో సమాన వాటా ఇచ్చే ప్రక్రియ ప్రారంభమయ్యిందని, స్వయానా ప్రధానమంత్రే కేంద్రమంత్రి వర్గంలో 27 మంది మంత్రులు బీసీ వర్గానికి చెందిన వారున్నారు. ఈ డిమాండ్లు న్యాయమైనవని, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడానికి, బీసీ బడ్జెటు పెంచడానికి తన వంతు పాత్రగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పూర్తి స్థాయి న్యాయం చేయడం కోసం చర్యలు తీసుకుంటామని కేంద్రమంత్రి రాందాస్ అద్వాలే హామీ ఇచ్చారు.

'బీసీ కులవృత్తులందరికీ సర్కార్ సాయం అందని ద్రాక్షే'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

బీసీ కులవృత్తులందరికీ బీఆర్ఎస్ సర్కార్ అందిస్తున్న రూ.లక్ష సాయం అందని ద్రాక్షలాగే మిగిలిందని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. బీసీలకు రూ.లక్ష ఇస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇవ్వడ మంటే అది బీసీలను మరొకసారి మోసం చేయడమేనని ఆయన అన్నారు. రాష్ట్రంలో దాదాపు 5.5 లక్షల మంది బీసీలు లక్ష రూపాయల కోసం దరఖాస్తు చేసుకున్నారని, కానీ అది చివరికి అందని ద్రాక్షలాగే మిగిలిందని విమర్శించారు. దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులందరికీ ఆర్థిక సహాయం చేస్తే 5.5 వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని, అందుకోసం రాష్ట్ర ప్ర భుత్వం కేటాయించింది కేవలం రూ.400 కోట్లు మాత్రమేనని అవి ఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గానికి 100 మందికి మాత్రమే సరిపోతాయని, ఈ 400 కోట్లు లబ్దిదారులకు పం పిణీ చేయాలంటే 12 సంవత్సరాల సమయం పడుతుందని విమర్శిం చారు. ఓట్లను కొల్లగొట్టడం కోసం సీఎం కేసీఆర్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపిం చారు. రాబోయే ఎన్నికల్లో బీసీల మెప్పు పొందేందుకు బీఆం ఎస్ ప్రయోగించిన అస్త్రమే లక్ష సాయం అని విమర్శించారు.

తీర్పుకు లోబడి భూమి ఇవ్వండి

ప్రభుత్వానికి న్యాయవాది జిలానీ విజ్ఞప్తి



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల మేరకు తన క్లయింట్‌కు చెందిన భూమిని ఇప్పించాలని న్యాయవాది జిలాని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సరూర్‌నగర్ మండలం మన్సూరాబాద్ గ్రామం సర్వే నెంబర్ 7లో అనిఫా.బి పేరిట ఉన్న భూమిపై 2010 నుంచి న్యాయ పోరాటం చేస్తున్నామని, ఆమె కోరిక మేరకు ఆమె మనవడు యూసఫ్ ఖాన్ పేదలకు పంచేందుకు సిద్ధంగా ఉన్నట్లు కోర్టుకు విన్నవి ంచగా భూమిని పేదలకు అందించేందుకు సహకరించాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. పేదవారికి భూమిని పంచుతామని ప్రభుత్వానికి పలుమార్లు మొరపెట్టుకున్న ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి భూమిని ఇప్పించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సునీల్ కుమార్,షేక్ ఎస్ దాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

ఆలయాల అభివృద్ధికి నిరంతరం తన వంతు కృషి చేస్తానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సోమవారం బాగ్ అంబర్ పేట డివిజన్ పరిధిలోని బతుకమ్మ కుంటలో మైసమ్మ ఆలయాన్ని సందర్శించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమన్వయం చేస్తూ అన్ని పండుగలను ప్రభుత్వం తరపున నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల శివకుమార్ స్థానిక నాయకులు కోట్ల సంతోష్ కుమార్, మిర్యాల రవీందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రజలు సుఖంగా ఉండాలని పూజ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆషాఢ మాస బోనాల ఉత్స వాల సందర్భంగా లోయర్ ట్యా ంక్ బండ్‌లోని కనకాల కట్ట మై సమ్మ దేవాలయాన్ని సికింద్రా బాద్ పార్లమెంట్ టీడీపీ అధ్య క్షులు పీ.సాయిబాబా, కార్యద ర్శులు నల్లెల్ల కిషోర్, పీ.బాలరాజ్ గౌడ్ సంద ర్శించారు. ఈ సంద ర్భంగా పి.సాయిబాబా మాట్లా డుతూ... రాష్ట్రంలోని చీకటి పా లన అంతం కావాలని, తెలం గాణ ప్రజలు ఆశించిన విధంగా ఉద్యోగాలు, నీళ్లు, నిధులతోపాటు శాంతి, సహనంతో కూడిన నిజమైన సామాజిక తెలంగాణ రావాలని కోరుకున్నానని తెలిపారు. తెలంగాణ ప్రజలు సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, వై.ఎల్.నరసింహ గౌడ్, ఎల్ రవి గౌడ్, యాదగిరి. తదితరులు పాల్గొన్నారు.

బోనాల్లో సందడి చేసిన నేతలు



నవతెలంగాణ-ఓయు

బోనాల పండుగను పురస్క రించుకొని సికింద్రాబాద్ నియోజకవర్గంలోని అడ్డగుట్ట ఇంద్ర లక్ష్మీ నగర్‌లోని మారెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ దాడిగా సందీప్ రాజ్ అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షుడు గంట రాజు సాగర్ హైదరాబాద్ ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ భూపతి హరి,లీగల్ నవీన్, శివ కుమార్, రాజేష్, నాని యువజన కాంగ్రెస్ బంటి పాల్గొన్నారు.

అధిక ధరలు కట్టడి చేయడంలో మోడీ సర్కార్ పూర్తిగా విఫలం

'పేద, మధ్య తరగతి జీవితాలను దుర్భరంగా మార్చేస్తున్న కేంద్ర ప్రభుత్వం'

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్యపద్మ



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

అడ్డు,అదుపు లేకుండా పెరుగుతున్న ద్రవ్యోల్బణం, అధిక ధరలు కట్టడి చేయడంలో మోడీ సర్కార్ పూర్తిగా విఫలమైందని, పేద, మధ్య తరగతి ప్రజల జీవితాలను దుర్భరంగా మార్చేస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్య పద్మ ఆరోపించారు. లీటర్ పెట్రోల్ రేటు కంటే కిలో టమాటా ధర ఎక్కువ కావడం ఆందోళనకరమన్నారు. శ్రీలంక, పాకిస్థాన్ తరువాత నేడు భారతదేశం ఆర్థిక సంక్షోభంలో చిక్కు కున్నట్లు కనిపిస్తుందని, ప్రధాని తప్పుడు విధానాల వల్లే అన్ని వస్తువుల ధరల పరిస్థితి క్రమంగా దిగజారుతోందని ఆమె విమర్శించారు.రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువులు, కూరగాయల అధిక ధరలను కట్టడి చేయాలని డిమాండ్ చేస్తూ భారత జాతీయ మహిళా సమాఖ్య, తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సోమవారం హిమాయత్ నగర్'వై'జంక్షన్ వద్ద వినూత్న ప్రదర్శన నిర్వహించింది. కూరగాయల హారాలను ధరించి, ప్లకార్డులు చేతబూని పెరిగిన వంట గ్యాస్, నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలను అదుపు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పశ్య పద్మ మాట్లాడుతూ..జాతీయ ఆహార భద్రతను నిర్ధారిస్తున్న వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దీంతో రానున్న రోజుల్లో దేశంలో మిలియన్ల మంది ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన జారిపోవచ్చునని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న జీవన వ్య యంతో జీవనం సాగించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి పెరిగిన నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలను అదుపులోకి తీసుకువచ్చి ప్రజలకు అధిక ధరల బారి నుండి ఉపశమనం కలిగించాలని డిమాండ్ చేశారు.లేకపోతే రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ ప్రదర్శనలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ సీనియర్ నాయకురాలు పి.ప్రేమ్ పావని, రాష్ట్ర అధ్యక్షులు ఉస్తెల సృజన, ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, వర్కింగ్ ప్రెసిడెంట్ సదాలక్ష్మి, ఉపాధ్యక్షురాలు ఎస్.ఛాయాదేవి, సహాయ కార్యదర్శి నళిని, కార్యవర్గ సభ్యురాలు ప్రమీద, జె.లక్ష్మి హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు పడాల నళిని, ఉపాధ్యక్షురాలు షహనా అంజుమ్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నందూరి కరుణ కుమారి పాల్గొన్నారు.

జాతీయ పక్షి సేవలో జహంగీర్

- ధనానికి పేదవాడు...గుణంలో మహరాజు
- ఓయూలో పక్షుల క్షిరదాల
- దాహార్తి తీరుస్తున్న దయామయుడు.. అవార్డు ఇవ్వాల్సిందే స్థానికులు
- ఎంతో ఆత్మ సంతృప్తి ఇస్తుంది..జహంగీర్





నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం గొప్ప ఆటవిక ప్రాంతానికి కేరాఫ్. సదరు ఆటవిక ప్రాంతంలో ఒకవైపు పచ్చ దనం, ఇం కొక వైపు వివిధ రకాల పక్షులు, క్షిరాదలు, జంతు వులు వేల సం ఖ్యలో ఓయూ అడవుల్లో సంచరి స్తూ ఉంటాయి. గత కొన్ని సంవ త్సరాల క్రితం ఇక్కడ జింకల పార్క్ ఉన్న విషయం తెల్సిందే,నాటి యూనివర్సిటీ అధికారులకు వాటి నిర్వహణ బాధ్యతలు కష్టతరమైన దానిని ఇతర చోటకు తరలించారు.

జాతీయ పక్షి, ఇతర పక్షుల సేవాలో సైయ్యద్ జహంగీర్

ఇక్కడ సేవకు కులం, మతం, ప్రాంతం,ఆర్థిక పరిస్థితులు అడ్డు రావు అంటారు పెద్దలు అలాంటి నానుడి సమేతను అక్షరాల నిజం చేస్తున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోక్యాంపునెం.4లో జహంగీర్ నివాసముంటున్నారు.

దాహార్తిని తీరుస్తున్న దాయమయుడు

గత 12 సంవత్సరాలు ఇక్కడ ఓయూలో అరణ్యల్లోకి టాయిలెట్ కోసం ఇక్కడ వస్తున్న తన మేకలు కాస్తున్న వేళా ఇక్కడ నెమళ్లు, ఇతర పక్షులు, క్షిరాదలు తాగునీరు లేక అవి మృత్యువాత పడుతున్న విషయన్ని గమనించిన జహంగీర్ ఈ అరణ్యంలో వీటి సంరక్షణ కోసం తాగునీరు అందించాలని నిశ్చయించుకొన్నారు.అలా మొదలైన ప్రస్థానం నేటికీ కొనసాగిస్తున్నారు.

నాడు ప్లాస్టిక్ కవర్స్ తో నేడు స్కూటీ ద్వారా, గుంతల్లో నీటిని పోస్తూ

గత 12 సంవత్సరాల క్రితం మొదట పక్షుల రక్షించలన్నా వేళా ప్లాస్టిక్ కవర్స్‌లో నీటిని పోసుకొని అవి ఎటు దొర్లకుండా చుట్టూ మట్టిని చుట్టూ సపోర్ట్‌గా చేసి నీటితో వాటి దాహం తీర్చేవాడు అలా మొదలైన సేవాగుణం మరింత పరిమళించి నేడు స్కూటీకి వాటర్ క్యాన్స్ కట్టుకొని ఓయూ ఆర్యణ్య ల్లో అనేక చోట్ల పలిగిన కుండలు, పని చేయని వాటర్ కులర్స్ బాక్స్‌లు, ఇవే కాకుండా సిమెంట్ తో ప్లాట్స్ ఏర్పాటు చేసి వాటిలో నీరు పోస్తూ వాటిని సంరక్షణకు కృషి చేస్తూ, వాటి దాహార్తిని తీరు నన్త న్నారు. వేన వికాలంలో మార్చి,ఏప్రిల్,మే, జూన్ మాసాల్లో స్కూటీ పై నీటి క్యాన్స్ పెట్టుకొని ఉద యం, సాయంత్రం సమ యా ల్లో 10 రౌం డ్స్ యూనివర్సిటీ అడవుల్లో కలియ తిరుగుతు తాను ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో నీరు పోస్తున్నారు.

ప్రశంసల వర్షం,అవార్డుతో సత్కారించాలి..

ఓయూలో విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు, నిత్యం ఓయూలో వాకింగ్ కు వచ్చె వాకార్స్, పలువురు జహంగీర్ చేస్తున్న సేవాలు కృషిని ప్రశంసలు కురిపిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి జహంగీర్ సేవాలు గుర్తించి పరిగణనలోకి తీసుకొని మరింతమందిని ఇలా పక్షులు, క్షిరాదల కు వివిధ రూపాల్లో సేవాలు అందిస్తున్న వారిని ప్రోత్సాహించాలంటే జహంగీర్ కు రాష్ట్ర లేదా జాతీయ స్థాయిలో అవార్డు ఇచ్చి సత్కరించలని పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

వాటి దహనం తీర్చడం ఎంతో సంతృప్తి నిస్తుంది..సైయ్యద్ జహంగీర్

కొన్ని సంవత్సరాలుగా పక్షుల దాహార్తిని తీర్చడం ఎంతో ఆత్మ సంతృప్తి ని ఇస్తుంది. ఇది నా అదృష్టం గా భావిస్తున్న వీటికి నీరు పోయడం నా దినచర్య లో బాగం. నేను ఆశించి చేయడం లేదు. నా కుటుంభ సభ్యుల ప్రోత్సాహం ఎంతో ఉంది. వాటికి సేవా చేసిన పుణ్యమే నేయోమో నేటి వరకు ఒక్కసారి నేను ఆస్పత్రికి పోలేదు,ఒక్క సూది, టాబ్లెట్ కూడా తీసుకున్న దాఖలాలు లేవు.



చిన్న చిట్కాలతో అందంగా...

ఇంటిని అందంగా ఉంచుకోవాలని చాలా మంది అనుకుంటూ ఉంటారు. మరి అలాంటి వారు తమ ఇంటిని ఏ విధంగా అందంగా, విశాలంగా చేసుకోవాలంటే.. కొన్ని చిన్న చిన్న మార్పులు చేస్తే సరిపోతుంది. ఆ మార్పులు ఏమిటో చూద్దామా..!

• గదిలో ఎక్కువ స్థలాన్ని కేటాయిస్తున్న అనవసరపు వస్తువులను తీసెయ్యాలి. ఎప్పటికప్పుడు గదిని శుభ్రంగా ఉంచాలి. అనవసరపు చెత్తా చెదారం బయట పడేయాలి. ఇలా చేస్తే గది విశాలంగా కనిపిస్తుంది. అలాగే ఏవైనా మంచి మంచి కర్టెన్స్ లాంటివి ఏర్పాటు చేసుకుంటే గదిని మరింత అందంగా కనబడేలా చేసుకోవచ్చు.

• ఖరీదైన ఫర్నీచర్ లాంటివి వాడకుండా తక్కువ బడ్జెట్‌లో ఉండి, ఆకర్షణీయంగా కనపడే ఫర్నీచర్‌ను వాడటం వల్ల ఇంటికి ఓ కొత్తదనం వస్తుంది. అదే విధంగా ఎక్కువ స్థలాన్ని కేటాయించే ఫర్నీచర్ లాంటివి కాకుండా తక్కువ స్థలాన్ని కేటాయిస్తూ, ఉపయోగకరంగా ఉండే ఫర్నీచర్‌ను వాడటం మంచిది.

• గదికి ముదురు రంగులు వేయడం వల్ల గది కాస్త చిన్నగా ఉన్నట్లుగా అనిపిస్తుంది. కాబట్టి... ఏదైనా లైట్ కలర్‌లో ఉండే రంగులను ఎంపిక చేసుకోవడం మంచిది. అదే విధంగా వెంటిలేషన్ సదుపాయం చక్కగా ఉండేలా చూసుకోవాలి. తేలికపాటి రంగులు గదిని విశాలంగా కనిపించేలా చేస్తాయి.

• కంటికి ఒక గది పెద్దగా లేదా చిన్నగా కనిపించడానికి చేసే ఏర్పాట్లు ఎన్నో ఉన్నాయి. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే గది అందం రెట్టింపు అవుతుంది. ఆ గదిలో అమర్చే వస్తువుల వల్ల కూడా గది రూపం మారుతుంది.

ఇట్ల చేద్దాం



యాలకుల తొడిమెలు పొడి చేసి టీ పొడిలో వేసి ఉంచుకుని.. ఆ టీ పొడితో టీ పెట్టుకుంటే రుచిగానూ, సువాసనగానూ ఉంటుంది.



ఆటతో మా బతుకులు మార్చుకుంటాం

జె. శక్తీశ్వరి... యువ లాయర్, ఫుట్ బాల్ కోచ్. ఆమె కమ్యూనిటీకి ఒక గేమ్‌ఛేంజర్. ఉత్తర చెన్నైలోని వ్యాసర్‌పాడి మురికివాడకు చెందిన పిల్లలను గొప్ప క్రీడాకారులుగా తీర్చిదిద్దుతూ సామాజిక మార్పు కోసం కృషి చేస్తున్నది. వారిని మెరుగైన ఆటగాళ్లుగా తయారు చేసేందుకు అవసరమైన శిక్షణనిస్తున్న ఆమె పరిచయం నేటి మానవిలో...

ఉత్తర చెన్నైలోని వ్యాసర్‌పాడిలోని 20 మురికివాడలకు చెందిన 200 మంది పిల్లలు ప్రతిరోజూ తెల్లవారుజామున నిద్రలేచి, ట్రాక్ ప్యాంట్‌లు, స్నీకర్లను మార్చుకుంటారు. గజిబిజిగా, చిందర వందరగా ఉన్న తమ ఇండ్ల నుండి ఫుట్‌బాల్ ఆడటానికి బయటకు వస్తారు. వారిలోని ఐద్దకం మాత్రం స్లమ్ చిల్డ్రన్ స్పోర్ట్స్ టాలెంట్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఫుట్‌బాల్ టర్ఫ్ గేట్‌లను దాటదు. ఇక్కడ వారి కోచ్ జె. శక్తీశ్వరి రోజు విడిచి రోజు వారి కోసం ఎదురు చూస్తుంటుంది.

మొదటి మహిళ...

"ఈ పిల్లలలో ఎవరైనా రేపటి రోజు జాతీయ ఛాంపి యన్ కావచ్చు. కానీ, అంతకు ముందు వారు వంశ పారంపర్యంగా అణచివేయబడిన వారి కుటుంబాల్లో మొదటి తరం విద్యావంతులు. ప్రశ్నించే పౌరులుగా మారడానికి ఇక్కడకు వస్తున్నారు" అంటూ శక్తీశ్వరి తన ప్రత్యక్ష అనుభవం నుండి మాట్లా డుతోంది. దినసరి కూలీకి పుట్టిన ఆరుగురు సంతానంలో ఐదవ సంతానంగా, 30 ఏండ్ల ఆమె వ్యాసరపాడిలోని పక్క సందుల్లో పెరిగింది. తన కుటుంబంలో బి.కాం పూర్తి చేసిన మొదటి మహిళ. ప్రస్తుతం మద్రాసు హైకోర్టులో న్యాయవాదిగా పని చేస్తోంది.

జీవితాల్లో మార్పు కోసం...

2011లో శక్తీశ్వరి హోమ్‌లెస్ వరల్డ్‌కప్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. పారిస్‌లో జరిగిన అసోసియేషన్ ఫుట్‌బాల్ క్రీడ ద్వారా నిరాశ్రయుల జీవితాల్లో మార్పు తీసుకురావాలని భావించింది. తన అక్కలు చదువు మానేసినా ఆమె మాత్రం తన పాఠశాలను కొనసాగించడానికి సాయంత్రం చేపల మార్కెట్‌లో పని చేసి కుటుంబానికి తోడ్పాటు అందించింది. అలాంటి శక్తీశ్వరి జీవితం ఈరోజు ఆమె చిన్ననాటి పరిస్థితులకు భిన్నంగా ఉంది. "10వ తరగతి ఫెయిల్ అయిన తర్వాత నా అక్కలను పాఠశాలకు పంపడంలో అర్థం లేదని మా నాన్న నిర్ణయించుకున్నారు. ఇది నాకు కూడా జరిగి ఉండవచ్చు. కానీ ఫుట్‌బాల్ కోచ్ తంగరాజ్ చొరవ వల్ల నాకలా కాలేదు" ఆమె చెప్పింది. 1980లలో వైయస్సార్‌పాడికి కరెంటు, నీరు వంటి కనీస సౌకర్యాలు కూడా లేవు. మా పొరుగు ప్రాంతం కూడా నేరాలు, మాదకద్రవ్యాలతో నిండి వుండేది. ఇటువంటి పరిస్థితుల్లో నా కోచ్ ఎస్. తంగరాజ్, ఎన్. ఉమాపతి అడుగడుగునా అణచివేతతో పోరాడుతూ దళిత పిల్లలకు క్రీడలు, విద్యను పరిచయం చేశారు" చెప్పింది శక్తీశ్వరి.

బాలికలపై ప్రత్యేక శ్రద్ధ...

"బ్రిటీష్ వారి కాలం నుండి ఇక్కడి ప్రజలు ఫుట్‌బాల్ ఆడుతున్నారు. ఆట కోసం ఎక్కువ మంది సహచరులు అవసరమైనప్పుడు మా పురుషులు వారితో చేరారు. చివరికి అది మా గుర్తింపుతో పాటు మా జీవితంలో ఒక భాగమైంది" అని తంగ రాజ్ చెప్పారు. తంగరాజ్, ఉమాపతి కలిసి 2000లో స్లమ్ చిల్డ్రన్ స్పోర్ట్స్ టాలెంట్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ సొసైటీని ఒక NGOగా నమోదు చేసుకున్నారు. బాలికలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పిల్లలకు ఫుట్‌బాల్‌లో శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు. వారు ఒక ట్యూషన్ సెంటర్‌ను కూడా మొదలుపెట్టారు. ఇక్కడ భారత్ స్కౌట్స్, గైడ్స్, కోచ్‌లు, అధికారులు ఉపాధ్యాయులుగా స్వచ్ఛందంగా పని చేస్తు న్నారు. 2015లో ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ నుండి లైసెన్స్ పొందినప్పటి నుండి శక్తీశ్వరి 12 ఏండ్లలోపు అబ్బాయిలకు, 18 ఏండ్లలోపు బాలికలకు శిక్షణ ఇవ్వడానికి తన జీవితాన్ని అంకితం చేసింది. అదే సమయంలో వారి జీవితాల్లో ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా దృష్టి పెట్టింది.

నేరాలు చేసేవారిగా...

"నేను పాఠశాల విద్యను కొనసాగించాను. ఫుట్‌బాల్‌తో ప్రేమలో పడ్డాను" ఒంటరిగా పెరిగిన ఇరుధయరాజ్ అంటున్నాడు. ఈ ఏడాది అతను బీకామ్‌లో చేరాడు. 1990వ దశకం చివరిలో తంగరాజ్, ఉమాపతి ప్రారంభించిన ఉద్యమంలో ఈ రకమైన అభివృద్ధి ఉంది. ఇది క్రీడల ఆధారంగా విద్యా వ్యూహంపై ఆధారపడి ఉంటుంది. తమ లక్ష్యాన్ని చేర్చడానికి పిల్లలకు కోచ్‌లు మార్గదర్శకులుగా నిలిచి రెట్టింపు ఉత్సాహాన్ని ఇస్తారు. ఈ పిల్లల్లో చాలా మంది ఒంటరి తల్లిదండ్రులు, ఆర్థిక స్తోమత లేని కుటుంబాల్లో, అనాథలుగా పెరిగారు. ఏండ్ల తరబడి వ్యాసర్‌పాడి పిల్లలు చదువు లేకుండా నేరాలు చేసే వారిగా పేరుగాంచారు. "ఇక్కడ ప్రజలు గమనించడంలో విఫలమైన విషయం ఏమిటంటే పిల్లలు వెనుకబడి ఉన్నారు. ఎప్పుడూ తప్పు చేయరు. ఏండ్లుగా వారికి అందుబాటులో ఉన్న ఏకైక పాఠశాలకు మూడు నుండి నాలుగు కిలోమీటర్ల దూరంలో ప్రమాదాలకు గురయ్యే రైల్వే ట్రాక్ అడ్డంగా ఉంది" అని తంగరాజ్ చెప్పారు.

క్రీడ నమ్మకాన్ని పెంచుతుంది...

అటువంటి పాఠశాలకు తల్లిదండ్రులు తమ పిల్లలను పంపడం సురక్షితంగా భావించలేదు. శారీరక శ్రమ చేసిన తర్వాత తండ్రులు మద్యం తాగేవారు. దాంతో ఆ కుటుంబాలు ఎప్పుడూ పేదరికంలోనే వుండేవి. అటువంటి పరిస్థితుల్లో ఫుట్‌బాల్ ఆ పిల్లలకు పాఠశాలను పూర్తి చేయడానికి ఒక సాధనం, ప్రేరణగా మారింది. ఇప్పుడు వారు క్రీడా కోటాలో కోరుకున్న కళాశాలలో చదువుకోవచ్చు. "క్రీడలు మిమ్మల్ని మంచి దృష్టిలో ఉంచుతాయి. ఇది మిమ్మల్ని ప్రశాంతంగా, గ్రహణశక్తిగా, అత్యంత నమ్మకంగా తయారు చేస్తుంది. పిల్లలు మైదానంలో నేర్చుకునే ప్రతిదాని ద్వారా వ్యక్తులుగా తమ పాత్రను నిర్మించుకుంటారు" అని శక్తీశ్వరి చెప్పారు. వివక్ష ప్రతిచోటా జరుగుతుందనడానికి ఆమె నిదర్శనం. "పాఠశాలలో మా ఉపాధ్యాయులు నన్ను 'ఆ మత్స్యకార అమ్మాయి' అని పిలిచేవారు. నేను ఎక్కడ నుండి వచ్చానో అందరికీ తెలుసు. ఫుట్‌బాల్ అసోసియేషన్ సమావేశాలలో మా బృందం ఒక అభ్యర్థిని ఎంపిక చేయడానికి రోజుల తరబడి వేచి ఉండాల్సి వచ్చేది. ఇతర జట్టుకు (ఆధిపత్య కులాలు) రెండు గంటల్లో తెలిసిపోయేది. కాబట్టి సామాజిక మార్పుకు ఈ క్రీడ ఏకైక మార్గంగా నేను చూస్తున్నాను. ఈ రోజు మా పిల్లలలో 90 శాతం కంటే ఎక్కువ మంది పాఠశాలకు వెళుతున్నారు. కాబట్టి నేను సరైన మార్గంలో ఉన్నానని భావిస్తున్నాను.

చాలా శ్రమించాల్సి వచ్చింది...

పదిహేనేండ్ల జి.ధనుష్‌శ్రీని ఆమె ప్రధానోపాధ్యాయుడు క్రీడలు ఆడాలని మాటలతో వేధించడం ప్రారంభించడంతో కొంతకాలం పాఠశాలకు వెళ్లడం మానేసింది. "ఇది సాధారణం" అని తంగరాజ్ చెప్పారు. 'మేము వెంటనే పాఠశాలకు వెళ్ళి ఆమెకు శిక్షణ ఇవ్వడానికి ఒక మార్గాన్ని రూపొందించాం. సమస్య ఇప%డు పరిష్కరించబడింది' అని ఆయన అన్నాడు. తమ అమ్మాయిలు పొట్టి దుస్తులు ధరించి ఆడుకోవడానికి వెళుతున్నారనే ఆలోచనల నుండి తల్లిదండ్రులను మార్చడానికి శక్తీశ్వరి చాలా శ్రమించింది. ఆమె అద్భుతమైన ప్రయాణాన్ని చూసిన తల్లిదండ్రులు కూడా క్రీడలు ఒక పరివర్తన శక్తిగా పనిచేస్తాయని, వారి కుమార్తెలను శిక్షణకు పంపేందుకు ఆసక్తి చూపించారు. "నా టీమ్‌లో అత్యుత్తమ డిఫెన్స్ ప్లేయర్‌గా ఎదగాలనుకుంటున్నాను. మా అమ్మకు కూడా ఇదే కావాలి" అని ధనుష్‌శ్రీ చెప్పారు

కొత్త లక్ష్యాలతో...

శక్తీశ్వరి విద్యార్థినులలో ఒకరైన 17 ఏండ్ల ఇళవరసి ఇరుధయరాజ్ ఏడాదిన్నర కిందట శిక్షణ ప్రారంభించినప్పటి నుండి కొత్త లక్ష్యాలతో పాఠశాలకు వెళుతున్నట్లు చెప్పింది. "నేను గతంలో పాఠశాలకు సరిగ్గా వెళ్ళలేకపోయాను. ఆడటం ప్రారంభించిన తర్వాతనే క్రమశిక్షణతో కూడిన దినచర్య మొదలయింది. ఉదయం పాఠశాలకు వెళ్లి, ఆ రోజు నేర్చుకున్న వాటిని మరోసారి గుర్తుచేసుకునేందుకు ట్యూషన్ సెంటర్‌కు వచ్చి రాత్రి 9 గంటలకు ఇంటికి తిరిగి వెళతాను"ఆమె చెప్పింది.





ఐదేండ్లలో తగ్గిన పేదరికం

(మొదటిపేజీ తరువాయి)

పావర్టీ ఇండెక్స్: ఎ ప్రోగ్రెస్ ఆఫ్ రివ్యూ 2023' నివేదికను నిటి ఆయోగ్ వైస్-ఛైర్మెన్ సుమన్ బెరీ, సభ్యులు వికె పాల్, అరవింద్ వీరమణి, నిటి ఆయోగ్ సీఈఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం విడుదల చేశారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 (2019-21), జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-4 (2015-16) మధ్య పేదరికాన్ని తగ్గించడంలో దేశం పురోగతిని జాతీయ బహుమితీయ పేదరిక సూచిక (ఎంపీఐ) సూచిస్తుందని నిటి ఆయోగ్ తెలిపింది. పోషకాహారం, పిల్లలు, కౌమారదశ మరణాలు, తల్లి ఆరోగ్యం, పాఠశాల విద్య, పాఠశాల హాజరు, వంట ఇంధనం, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, ఇండ్లు, ఆస్తులు , బ్యాంకు ఖాతాలు వంటి మొత్తం 12 అంశాలు ప్రాతిపదికన ఈ నివేదిక ఇచ్చారు. నివేదిక ప్రకారం దేశంలో బహుమితీయ పేదల సంఖ్య 2015-16లో 24.85 శాతం నుంచి 2019-2021లో 14.96 శాతానికి 9.89 శాతం (13,54,61,035 మంది) పాయింట్ల గణనీయమైన క్షీణతను నమోదు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం 32.59 శాతం నుంచి 19.28 శాతానికి వేగంగా క్షీణించింది. అదే సమయంలో, పట్టణ ప్రాంతాల్లో పేదరికం 8.65 శాతం నుంచి 5.27 శాతానికి తగ్గింది.ఉత్తరప్రదేశ్ పేదల సంఖ్యలో గణనీయమైన క్షీణత నమోదైంది. 3.43 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, 707 అడ్మినిస్ట్రేటివ్ జిల్లాలకు పేదరికం అంచనాల్లో ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్ రాష్ట్రాల్లో పేదల నిష్పత్తిలో అత్యంత వేగంగా తగ్గుదల కనిపించిందని నివేదిక పేర్కొంది.

ఐదేండ్లలో.. ఎంపీఐ విలువ 0.117 నుంచి 0.066కి సగానికి తగ్గింది. పేదరికం తీవ్రత 47 శాతం నుంచి 44 శాతానికి తగ్గింది. పారిశుధ్యం, పోషకాహారం, వంట ఇంధనం, ఆర్థిక సమ్మేళనం, తాగునీరు, విద్యుత్తును మెరుగుపరచడంపై ప్రభుత్వం అంకితభావంతో దృష్టి సారించడం ఈ రంగాలలో గణనీయమైన పురోగతికి దారితీసిందని నిటి ఆయోగ్ పేర్కొంది. ఎంపీఐ మొత్తం 12 ప్రాతిపదికన గుర్తించదగిన మెరుగుదలను చూపించాయని తెలిపింది. పేదరికాన్ని తగ్గించడంలో పోషకాహారంలో మెరుగుదలలు, పాఠశాల విద్య, పారిశుధ్యం , వంట ఇంధనం ముఖ్యమైన పాత్ర పోషించాయని పేర్కొంది.

తెలంగాణలో పేదరికం నుంచి బయటపడ్డ 27.61 లక్షల మంది

తెలంగాణలో (2015-16, 2019-21 మధ్య) ఐదేండ్లలో 27,61,201 మంది ప్రజల పేదరికం నుంచి బయట పడ్డారు. 2015-16లో 13.18 శాతం నుంచి 2019-2021లో 5.88 శాతానికి 7.3 శాతం పేదరికం తగ్గింది. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం 19.51 శాతం నుంచి 7.51 శాతానికి వేగంగా క్షీణించింది. అదే సమయంలో, పట్టణ ప్రాంతాల్లో పేదరికం 4.92 శాతం నుంచి 2.73 శాతానికి తగ్గింది.

జిల్లా	2015-16	2019-21
ఆదిలాబాద్	27.12	14.24
హైదరాబాద్	4.21	2.52
కరీంనగర్	8.65	2.50
ఖమ్మం	13.75	3.18
మహబూబ్‌నగర్	24.72	10.27
మెదక్	17.87	9.34
నల్గొండ	13.35	4.40
నిజామాబాద్	21.06	6.76
రంగారెడ్డి	5.31	3.83

ఏపీలో పేదరికం నుంచి బయటపడ్డ 30.19 లక్షల మంది

ఆంధ్రప్రదేశ్‌లో (2015-16, 2019-21 మధ్య) ఐదేండ్లలో 30,19,718 మంది ప్రజల పేదరికం నుంచి బయట పడ్డారు. 2015-16లో 11.77 శాతం నుంచి 2019-2021లో 6.06 శాతానికి 5.71 శాతం పేదరికం తగ్గింది. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం 14.72 శాతం నుంచి 7.71 శాతానికి వేగంగా క్షీణించింది. అదే సమయంలో, పట్టణ ప్రాంతాల్లో పేదరికం 4.63 శాతం నుంచి 2.20 శాతానికి తగ్గింది.

జిల్లా	2015-16	2019-21
అనంతపురం	12.47	6.74
చిత్తూరు	9.64	5.66
తూర్పు గోదావరి	8.51	6.13
గుంటూరు	7.26	4.36
కృష్ణా	8.69	4.38
కర్నూలు	19.64	12.84
ప్రకాశం	13.84	6.28
నెల్లూరు	11.27	5.41
శ్రీకాకుళం	14.01	5.20
విశాఖపట్నం	15.10	7.60
విజయనగరం	19.00	8.66
పశ్చిమగోదావరి	9.11	2.42
కడప	9.14	3.34

వాస్తవానికి పేదరికం తగ్గలేదని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. గణాంకాల్లో మాత్రం గరిబీ తగ్గిందని కేంద్రం చెప్పుకుంటూ..వాస్తవాలను దాచిపెడుతోందని వారు అభిప్రాయపడుతున్నారు.

వందే భారత్‌కు అగ్గిమంటలు

భోపాల్ : వందేభారత్ రైలుకు పెనుప్రమాదం తప్పింది. భోపాల్ నుంచి ఢిల్లీకి వెళుతున్న వందేభారత్ రైలులో మంటలు చెలరేగిన ఘటన సోమవారం ఉదయం కుర్వాయి స్టేషన్ వద్ద జరిగింది. రాణికమలాపాటి స్టేషన్ నుంచి ప్రయాణం మొదలైన తర్వాత కుర్వాయి స్టేషన్ వద్ద రైలులోని సీ-14 కోచ్ వద్ద మంటలు వ్యాపించాయి. మంటలను గుర్తించిన రైల్వే సిబ్బంది వెంటనే లోకోపైలట్‌కు సమాచారం అందించారు. దీంతో రైలును అక్కడే ఆపేశారు. రైలులో మంటలు చెలరేగడంతో ప్రయాణీకులు భయాందోళనకు గురై బయటకు పరుగులు తీశారు. అగ్నిమాపక దళం అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ప్రయాణీకులు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

నాడు గుజరాత్.. ఇప్పుడు మధ్యప్రదేశ్

(మొదటిపేజీ తరువాయి)

వైరల్ అయ్యింది.ఈనెల 13న గ్రామస్తుల పట్ల ముగ్గురు వ్యక్తులు దరుసుగా ప్రవర్తించారని, జావలి గ్రామానికి చెందిన కొందరు ఆరోపించారు. ఈ నేపథ్యంలో వారి దుస్తులను బలవంతంగా తీయించారు. అర్ధ నగ్నంగా నేలపై బోర్లా పడుకోబెట్టారు. ఆ ముగ్గురి వీపులు, కాళ్లు, పిర్రలపై దారుణంగా కర్రలతో కొట్టారు. దెబ్బలు తాళలేక ఆ ముగ్గురు వ్యక్తులు అల్లాడిపోయారు.

కాగా, కొందరు తమ మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేసిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో పోలీసులు స్పందించారు. ముగ్గురు వ్యక్తులను దారుణంగా కొట్టిన ఆరుగురు వ్యక్తులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఆ ముగ్గురు వ్యక్తులు గ్రామస్తుల పట్ల దురుసుగా ప్రవర్తించడంతో వారిపై దాడి జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి తమకు ఫిర్యాదు అందిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు.

రైతు బంధు నిధులను అప్పు కింద జమచేయొద్దు

(మొదటిపేజీ తరువాయి)

ఎస్ఎల్‌బీసీ ద్వారా అన్ని బ్యాంకులను కోరినట్టు తెలిపింది. జీఓ నెంబర్ 148 ప్రకారం రుణమాఫీ నిధులను విడతల వారీగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపింది. రుణమాఫీ 2018, 2020సంవత్సరాల్లో అమలుకే జారీచేసినట్టు తెలిపింది. ఇప్పటి వరకు రూ.1207.37కోట్ల 5,42,635 మంది రైతులకు పంపిణీ చేశామని వెల్లడించింది. జీఓ నెం.148 ప్రకారం 11డిసెంబర్2018 నాటికి పంట రుణ బకాయిలు ఉన్న రైతులు ఈ పథకానికి అర్హులని, వారికి వడ్డీ, అసలు మొత్తం లక్షరూపాయల వరకు మాఫీ చేయనున్నట్టు తెలిపింది. రుణ నిబంధనల ప్రకారం ప్రతి రైతూ సంవత్సర కాలంలో పంట రుణాలను రెన్యూవల్ చేసుకోవాలని ప్రభుత్వం కోరినట్టు చెప్పింది. ప్రతి బ్యాంకు సకాలంలో రుణాలు మంజూరు చేసి రైతులకు వెన్నుదన్నుగా ఉండాలని ఎస్ఎల్‌బీసీని కోరినట్టు వ్యవసాయ శాఖ వివరించింది.

ఒక్కసారి...

(మొదటిపేజీ తరువాయి)

అవకాశాలు, రెబల్‌గా పోటీ చేసే ప్రమాదాలు ఉంటే అలాంటి వారిని కేటీఆర్‌తో మాట్లాడించటం, సంప్రదింపులు జరపటం ద్వారా ఆయా అసంతృప్తులకు ఆదిలోనే చెక్ పెట్టొచ్చని నేతలు భావిస్తున్నారు. ఆ క్రమంలోనే ఆయన్ను ఎలాగైనా తమ తమ నియోజకవర్గాలకు రప్పించేందుకు వారు ఉవ్విళ్లూరుతున్నారు. కాంగ్రెస్ బలంగా ఉన్న నియోజకవర్గాలు.. వాటితోపాటు ఇటీవల ఆ పార్టీ బలం పుంజుకున్నదని భావిస్తున్న స్థానాల్లోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్ అపాయింట్‌మెంట్ కోసం ఎదురు చూస్తున్నారని తెలిసింది. ఆయన పర్యటన ఖరారైతే ఆ సందర్భంగా కాంగ్రెస్ గత వైఫల్యాలపైనా, ప్రస్తుత బలహీనతలపైనా మాట్లాడించేందుకు వారు యోచిస్తున్నారు. దాంతోపాటు స్థానిక కాంగ్రెస్ నేతల లొసుగులపైనా కేటీఆర్‌తో విమర్శనాస్త్రాలు సంధింపజేయటం ద్వారా హస్తం పార్టీ నాయకులపై తాము పైచేయి సాధించాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో త్వరలోనే కేటీఆర్ వివిధ నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించే అవకాశాలున్నట్టు సమాచారం.

అసోంలో డీలిమేటషన్‌పై సుప్రీంలో సవాల్

(మొదటిపేజీ తరువాయి)

అఖిల్ గొగోయ్ (రైజోర్ దళ్), లూరింజ్యోతి గొగోయ్ (అస్సాం జాతీయ పరిషత్), దిగంత కొన్వర్ (అంచలిక్ గణ మోర్చా) సహా తొమ్మిది ప్రతిపక్ష పార్టీలకు చెందిన 10 మంది నేతలు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. వీరి తరపున న్యాయవాది ఫుజైల్ అహ్మద్ అయ్యూబీ పిటిషన్ దాఖలు చేశారు. 1950 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 8ఏ ని కూడా పిటిషన్ లోసవాలు చేశారు.దీని ఆధారంగా ఈసీఐ డీలిమిటేషన్ ప్రక్రియను నిర్వహించడంలో తన అధికారాన్ని వినియోగించుకుంటోందని పేర్కొన్నారు.

జూన్ 20న జారీ చేసిన ముసాయిదా ఉత్తర్వులతో అస్సాంలోని 126 అసెంబ్లీ, 14 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిని సరిదిద్దుతూ ఈసి చేసిన ప్రతిపాదనలను పిటిషనర్లు సవాలు చేశారు. ఈ ప్రక్రియ కోసం ఈసీఐ అనుసరించిన పద్ధతి వివిధ జిల్లాలకు వేర్వేరు సగటు అసెంబ్లీ పరిమాణాలను తీసుకున్నట్టు వారు పేర్కొన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియలో జనసాంద్రత ఎలాంటి పాత్ర పోషించదనేది వారు ప్రశ్నించారు. అన్ని నియోజకవర్గాలు దాదాపు సమాన జనాభా ఉండేలా భారత రాజ్యాంగం నియోజకవర్గాల పునర్విభజన చేయాలని భావించినప్పటికీ, 2001 జనాభా లెక్కల ఆధారంగా ఈసీఐ మూడు వర్గాలను సృష్టించిందని పిటిషన్ లో పేర్కొన్నారు. జిల్లాలను మూడు కేటగిరీలుగా వేర్వేరు ప్రమాణాలను తీసుకున్నారని తెలిపారు. దీని ఫలితంగా అతిపెద్ద, అతిచిన్న నియోజకవర్గాల జనాభా మధ్య 33 శాతం వరకు తేడా ఉందని పిటిషనర్లు వాదించారు.

ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 8ఏ కి సవాలు విషయానికొస్తే, అసోం రాష్ట్రానికి ఈ నిబంధన ఏకపక్షంగా, అపారదర్శకంగా, వివక్షపూరితంగా ఉందని పిటిషనర్లు వాదించారు. దేశంలోని మిగిలిన ప్రాంతాలకు డీలిమిటేషన్‌ను రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి నేతృత్వంలోని ఉన్నతాధికార సంస్థ నిర్వహించిందని, జమ్మూ కాశ్మీర్‌కు కూడా ఇదే విధమైన కమిషన్ ఏర్పాటు చేయబడిందని పిటిషన్ లో ఎత్తి చూపారు. "అయితే, సెక్షన్ 8ఏ నిబంధన అసోం, మూడు ఈశాన్య రాష్ట్రాలపై వివక్ష చూపుతుంది. దీని కోసం ఎన్నికల కమిషన్ డీలిమిటేషన్ నిర్వహించే అధికారంగా పొందింది" అని పిటిషన్ లో పేర్కొన్నారు. ప్రస్తుత కసరత్తు ఒక పార్టీకి అంటే బీజేపీకి లాభదాయకంగా ఉంటుందని, ఇతర ప్రతిపక్ష పార్టీలకు నష్టం కలిగించేలా ఉంటుందని అసోం ముఖ్యమంత్రి చేసిన కొన్ని బహిరంగ ప్రకటనలను కూడా పిటిషన్ లో హైలైట్ చేశారు. ఇటువంటి ప్రకటనలు ప్రక్రియపై ఎటువంటి విశ్వాసాన్ని కలిగించదని, ఈసీఐ ప్రక్రియ స్వతంత్రంగా లేదని, రాష్ట్ర ప్రభుత్వంచే నిర్దేశించబడిందనే భయాలను కూడా కలిగిస్తుందని పిటిషనర్లు సమర్పించారు. అసోంతో సహా నాలుగు ఈశాన్య రాష్ట్రాల డీలిమిటేషన్‌కు సంబంధించి దాఖలైన రెండు ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను కూడా సుప్రీంకోర్టు సీజ్ చేసింది. అసోంలో ప్రక్రియను ఈసీఐ ప్రారంభించే ముందు ఇవి దాఖలు అయ్యాయి.

గడ్కరీకి షాక్!

(మొదటిపేజీ తరువాయి)

ఎన్‌హెచ్‌ఏఐ సాంకేతిక సభ్యుడిగా నియమితులయ్యారు. ఆయన పదవీకాలం ఈ నెలతో ముగుస్తుంది. ప్రాజెక్టులకు సంబంధించిన సభ్యుడిగా పనిచేస్తున్న మనోజ్ కుమార్ పదవీకాలం కూడా త్వరలో ముగుస్తుంది. వీరి పనితీరుపై ప్రధాని కార్యాలయం అసంతృప్తితో ఉన్నదని బయటికి చెబుతున్నప్పటికీ వాస్తవానికి దీని వెనుక వేరే కథ ఉంది.

విభేదాలు ఇప్పటివి కావు

ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి గడ్కరీ మధ్య విభేదాలు ఇప్పటివి కావు. సందర్భం వచ్చిన ప్రతిసారీ బీజేపీ నాయకత్వంపై గడ్కరీ పరోక్షంగా తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూనే ఉన్నారు. బీజేపీ పార్లమెంటరీ బోర్డు నుండి తనను తొలగించినప్పుడు గడ్కరీ మండిపడ్డారు. వాడుకొని వదిలేయడం మంచిది కాదంటూ ఘాటుగా స్పందించారు. గతంలో పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన వ్యక్తి, కేంద్రంలో సీనియర్ మంత్రి అయిన గడ్కరీని పార్టీలో అత్యున్నత విభాగమైన పార్లమెంటరీ బోర్డు నుండి తప్పించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ పరిణామానికి ముందు... అధికారం కోసమే రాజకీయాలు అంటూ నాగపూర్‌లో ఆయన చేసిన వ్యాఖ్య పార్టీ పెద్దలకు ఆగ్రహం తెప్పించింది. రాజకీయ సన్యాసం తీసుకునే సమయం ఆసన్నమైందని కూడా ఆయన నర్మగర్భంగా చెప్పారు. 'రాజకీయాలకు ఎప్పుడు స్వస్తి చెప్పాలా అని బాగా ఆలోచించాను. రాజకీయాల కంటే జీవితంలో చేయాల్సిన మంచి పనులు చాలా ఉన్నాయి' అని అన్నారు.

అసమ్మతివాదిగా ప్రచారం

లోక్‌సభ ఎన్నికలలో అత్యధిక స్థానాలు వస్తాయని బీజేపీ ఊహించలేదని, అందుకే ఎన్నికల ప్రచారం సందర్భంగా అనేక హామీలు ఇచ్చిందని మరో సందర్భంలో ఆయన చేసిన వ్యాఖ్య సైతం వివాదాస్పదమైంది. బీజేపీలో గడ్కరీ అసమ్మతివాది అంటూ మీడియాలో కథనాలు కూడా వచ్చాయి. బీజేపీలో తనకు తగినంత ప్రాధాన్యత లభించకపోవడంతో ఆయన మనస్థాపానికి గురయ్యారు. ఛత్తీస్‌ఘర్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ పరాజయం పాలైన సందర్భంగా గడ్కరీ వ్యాఖ్యానిస్తూ 'విజయాలు లభించినప్పుడు అవి తమ ఘనతే అని చెప్పుకునే నాయకులు, పరాజయాలు ఎదురైనప్పుడు వాటికి బాధ్యత వహించాల్సి ఉంటుంది' అని అన్నారు. ఈ వ్యాఖ్యలు ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను ఉద్దేశించి చేసినవేనని వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు.

ఆర్ఎస్ఎస్ నేతల బాసట

మోడీ-షా ద్వయంతో గడ్కరీ సంబంధాలు మొదటి నుండీ అంత సజావుగా సాగడం లేదు. ఆయన పార్టీ అధ్యక్షుడుగా వ్యవహరించినప్పటి నుండే వారితో పొసగడం లేదు. బీజేపీ అధ్యక్ష పదవి నుండి గడ్కరీని తప్పించేందుకు జరిగిన ప్రయత్నాల వెనుక అప్పుడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ హస్తమున్నదని వార్తలు కూడా వచ్చాయి. మోడీ, షాలతో ఎన్ని విభేదాలు ఉన్నప్పటికీ ఆర్ఎస్ఎస్ పెద్దలతో ఉన్న సన్నిహితత్వం కారణంగా ఆయన మంత్రి పదవిలో కొనసాగుతున్నారు. అదీకాక కేంద్ర మంత్రిగా గడ్కరీ పనితీరు ప్రతిపక్షాలను కూడా మెప్పించింది.

యూపీఏ పేరు మార్పు ?

(మొదటిపేజీ తరువాయి)

సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే పాల్గొంటుండగా నితీశ్‌కుమార్ (జేడీయూ), మమతా బెనర్జీ (టీఎంసీ), ఎంకే.స్టాలిన్(డీఎంకే), హేమంత్ సోరెన్(జేఎంఎం), ఉద్ధవ్ ఠాకరే(ఎస్ఎస్-యుబీటీ), శరద్ పవార్(ఎన్‌సీపీ), డి.రాజా(సీపీఐ), లాలూప్రసాద్ యాదవ్ (ఆర్‌జేడీ), అఖిలేశ్ యాదవ్ (ఎస్పీ), సీతారాం ఏచూరి (సీపీఐ-ఎం), ఒమర్ అబ్దుల్లా (ఎన్‌సీపీ), మెహబూబా ముఫ్తీ (పీడీపీ), దీపాంకర్ భట్టాచార్య (సీపీఐ-ఎంఎల్) తదితరులు పాల్గొంటారు. ఢిల్లీలో పాలనా యంత్రాంగంపై పెత్తనం కోసం కేంద్రం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌ను పార్లమెంట్‌లో వ్యతిరేకిస్తామని కాంగ్రెస్ ప్రకటించిన విషయం తెలిసిందే. కేంద్రంలోని బీజేపీ ప్రయత్నాలు సమాఖ్య వ్యవస్థకు విఘాతం కలిగించేవిగా ఉన్నాయని విమర్శించింది. దీనిపై మోడీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లును తిరస్కరిస్తామని స్పష్టం చేసింది.

దీనిపై ఆప్ స్పందించింది. బెంగళూరులో జరిగే ప్రతిపక్ష పార్టీల సమావేశానికి తాము కూడా హాజరవుతామని ఆ పార్టీ నేత రాఘవ్ చద్దా తెలిపారు. ఆ మేరకు ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ హాజరయ్యారు.

మోడీ విధానాలతో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం : సిద్ధరామయ్య

దేశ ఆర్థిక వ్యవస్థను ప్రధాని నరేంద్ర మోడీ నాశనం చేశారని కర్నాటక ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత సిద్ధరామయ్య విమర్శించారు. అనాలోచిత నిర్ణయాలు, అపరిపక్వ విధానాలతో ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసింది మోడీ సర్కారేనని, ప్రతిపక్షాలు కాదని స్పష్టం చేశారు. బెంగళూర్‌లో మంగళవారం జరగనున్న ప్రతిపక్షాల సమావేశం సందర్భంగా సిద్ధరామయ్య ఈ వ్యాఖ్యలు చేశారు.

అంతకుముందు ఈ సమావేశానికి హాజరయ్యేందుకు నగరానికి చేరుకున్న కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ, పార్టీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గేలకు సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సహా పలువురు పార్టీ నేతలు స్వాగతం పలికారు.

నవతెలంగాణ

నవచిత్రం


వెంకటేష్, బేబీ సారా

బేబీ సారా హార్ట్ ఆఫ్ సైంధవ్

వెంకటేష్ తన 75వ ల్యాండ్‌మార్క్ చిత్రం 'సైంధవ్'. ఈ సినిమా ద్వారా విడుదలైన కంటెంట్‌తో ఇందులో వెంకీ ఫెరోషియస్ షేడ్స్ ఇప్పటివరకు చూశాం. లేటెస్ట్‌గా అతని లోతైన భావోద్వేగాన్ని మేకర్స్ పరిచయం చేశారు. బేబీ సారా హార్ట్ ఆఫ్ సైంధవ్ అని రివీల్ చేశారు మేకర్స్. పోస్టర్‌లో వెంకటేష్ గాయాలతో కనిపిస్తుంటే, ఆయన్ని పట్టుకుని పాప సారా ఉంది. సినిమాలో సారా పాత్ర పేరు గాయత్రి. శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ పై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్నారు.

ఈ చిత్రంతో బాలీవుడ్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్ధిఖ్ వికాస్ మాలిక్ క్యారెక్టర్‌లో టాలీవుడ్‌లో అరంగేట్రం చేస్తున్నారు. శ్రద్ధా శ్రీనాథ్ మనోజ్ఞ పాత్రలో కథానాయికగా నటిస్తుండగా, డాక్టర్ రేణుగా రుహాని శర్మ, జాస్మిన్ పాత్రలో ఆండ్రియా జెర్మియా కీలక పాత్రలలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. కిషోర్ తాళ్లూరు సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ పాన్ ఇండియా మూవీ 'సైంధవ్'ని అన్ని దక్షిణాది భాషలు, హిందీలో క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 22న విడుదల చేయబోతున్నారు.


నయనతార

తుఫానుకు ముందు ఉరిమే మేఘం

బాలీవుడ్ కథానాయకుడు షారూఖ్‌ఖాన్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ 'జవాన్'. సోమవారం మేకర్స్ ఓ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌ని చూడగానే స్టన్నింగ్‌గా, యాక్షన్ ప్యాక్డ్ అవతార్‌లో నయనతార అందర్నీ సర్‌ప్రైజ్ చేస్తున్నారు. తుఫాను ముందు ఉరిమే మేఘంలా నయనతార కనిపించడాన్ని ఆమె ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఫీల్ అవుతున్నారు.

లేడీ సూపర్‌స్టార్‌గా మెప్పించిన నయనతారకు బాలీవుడ్‌లో ఇది తొలి సినిమా. అలాగే మొట్టమొదటి సారి వెండితెరమీద షారుఖ్, నయనతార కాంబో నటిస్తోంది. నయనతార ఈ మూవీలో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్ రూపొందిస్తున్న ఈ చిత్రానికి అట్లీ దర్శకత్వం వహిస్తున్నారు. గౌరీఖాన్ నిర్మాత. గౌరవ్‌వర్మ సహ నిర్మాత. ఈ మూవీని ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 7న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో భారీగా రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

వాస్తవ ఘటనతో హత్య

విజయ్ ఆంటోని నటిస్తున్న కొత్త సినిమా 'హత్య'. ఈచిత్ర ప్రీ రిలీజ్ కార్యక్రమం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. యువ కథానాయకులు అడివి శేష్, సందీప్ కిషన్ ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఈ చిత్రానికి దర్శకుడు బాలాజీ కుమార్. రితికా సింగ్, మీనాక్షి చౌదరిలు హీరోయిన్లుగా నటించారు. లోటస్ పిక్చర్స్, ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్స్ పై కమల్ బోరా, జి.ధనుంజయన్, ప్రదీప్ బి, పంకజ్ బోరా, విక్రమ్ కుమార్, తాన్ శ్రీ దొరైసింగం పిళ్లై, సిద్ధార్థ్ శంకర్, ఆర్‌విఎస్ అశోక్ కుమార్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 21న గ్లోబల్ సినిమాస్, సురేష్ ప్రొడక్షన్ ద్వారా తెలుగులో విడుదలవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు బాలాజీ కుమార్ మాట్లాడుతూ, 'విజయ్ ఆంటోనీ ఈసారి కూడా కొత్త కంటెంట్‌తో మీ ముందుకు వస్తున్నారు. 1923లో జరిగిన ఓ ఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించాను' అని తెలిపారు. 'ఇదొక యూనిక్ థ్రిల్లర్ మూవీ అనుభూతిని మా సినిమా కలిగిస్తుంది' అని నిర్మాత జి.ధనుంజయన్ అన్నారు. హీరో విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ, 'ఈ సినిమా మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ వింటే హాలీవుడ్ డిటెక్టివ్ మూవీస్ గుర్తొస్తాయి. గిరిష్ అంత మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమాను సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నా' అని తెలిపారు.



సరికొత్త కథ,కథనాలు..

సాయికుమార్, ఆదిత్యా ఓం, ఐశ్వర్య, రాజీవ్ కనకాల, శ్రీనివాస్ సాయి, దీపాలి రాజపుత్ ప్రధాన పాత్రధారులుగా శాంతి కుమార్ తూర్లపాటి (జబర్దస్త్ ఫేం) దర్శకత్వంలో ప్రశాంత్ టంగుటూరి నిర్మిస్తున్న చిత్రం 'నాతో నేను'. ఈ నెల 21న ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను అగ్ర నిర్మాత దిల్ రాజు విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఈ చిత్ర ట్రైలర్‌ని ఆవిష్కరించడం ఆనందంగా ఉంది. ట్రైలర్‌లో ట్రయాంగిల్ ఎమోషన్స్ చూపించారు. చాలా బావుంది. సాయి కుమార్ నటన గురించి అందరికీ తెలిసిందే. ఆయనతో పాటు మిగిలిన ఆర్టిస్టులు అద్భుతంగా నటించారు' అని అన్నారు. 'ప్రేమ, భావోద్వేగం అన్ని ఉన్న చిత్రమిది. కమెడియన్‌గా ఎలా ఆదరించారో దర్శకుడిగా కూడా ఆదరిస్తారని ఆశిస్తున్నాను' అని దర్శకుడు శాంతికుమార్ చెప్పారు. 'ఇటీవల విడుదల చేసిన పాటలన్నింటికి చక్కని స్పందన వచ్చింది. మా సినిమాని ఆదరించండి' అని నిర్మాత ప్రశాంత్ టంగుటూరి అన్నారు.


ఆదిత్యా ఓం, దిల్‌రాజు, శాంతికుమార్

ఆ ఒక్క పేరు చాలు..


కేతికా శర్మ

పవన్ కళ్యాణ్, సాయిధరమ్ తేజ్ తొలిసారి నటిస్తున్న చిత్రం 'బ్రో'. పి.సముద్రఖని దర్శకుడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమాకి వివేక్ కూచిబొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందిస్తున్నారు. ఈ సినిమా ఈనెల 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్రంలో సాయి ధరమ్ తేజ్ సరసన నటించిన కథానాయిక కేతిక శర్మ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు. 'బ్రో మాతృక చూశాను. దానితో పోలిస్తే ఇందులో కమర్షియల్ ఎలిమెంట్స్ ఎక్కువ ఉంటాయి. అలాగే కథానాయిక పాత్రకూ ప్రాధాన్యత ఉంటుంది. వినోదంతో పాటు పలు హంగులు జోడించి మాతృక కంటే మరింత అందంగా మలిచారు. ఈ సినిమా ఒప్పుకోవడానికి ప్రధానం కారణం పవన్ కళ్యాణ్. ఆయన పేరు వింటే చాలు.. సినిమా ఒప్పుకోవడానికి పెద్దగా కారణాలు అక్కర్లేదు. అయితే ఆయన కాంబినేషన్‌లో నాకు సన్నివేశాలు లేవు. కానీ ఆయనతో కలిసి సినిమాలో నటించడం సంతోషంగా ఉంది. అంతేకాదు మొదటిసారి ఈ సినిమా ద్వారానే ఆయన్ని కలిసే అవకాశం లభించింది. ఈ సినిమాలో నేను సాయి ధరమ్ తేజ్ పోషిస్తున్న మార్క్‌కి ప్రేయసిగా కనిపిస్తాను. ఇది సినిమాకి ముఖ్యమైన, నటనకు ఆస్కారం ఉన్న పాత్ర. ఆసక్తికర కథాకథనాలతో ఎక్కడా బోర్ కొట్టకుండా సినిమా సాగుతుంది. ఇదొక సందేశాత్మక చిత్రం. ఈ తరహా సినిమాలో నటించే అవకాశం రావడం నాకు ఇదే మొదటిసారి. నా గత చిత్రాలతో పోలిస్తే ఇది విభిన్న చిత్రం' అని చెప్పారు.

ప్రముఖుల బయోపిక్స్‌లో అలాగే ఛాలెంజింగ్‌గా ఉండే నిజ జీవిత పాత్రలు చేయాలని ఉంది. ప్రస్తుతంఆహా కోసం ఓ సిరీస్ చేస్తున్నా..

కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం


చైతన్య రావ్, లావణ్య జంటగా నటించిన చిత్రం 'అన్నపూర్ణ ఫోటో స్టూడియో'. ఈ చిత్రాన్ని బిగ్ బెన్ సినిమాస్ పతాకంపై యష్ రంగినేని నిర్మించారు. ఈనెల 21న ఈ సినిమా విడుదల కాబోతోన్న సందర్భంగా దర్శకుడు చెందు ముద్దు మీడియాతో ముచ్చటించారు. "ఓ పిట్ట కథ' తర్వాత నేను రూపొందించిన చిత్రమిది. చైతన్య రావ్, లావణ్య, మిహిరా, ఉత్తర ఇలా కొత్త వారితో సినిమాను తీశాను. ఈ మూవీలో నిర్మాత యశ్ రంగినేని కూడా ఓ ముఖ్య పాత్రను పోషించారు. ఇందులో హీరో పాత్ర ఎంత గుర్తుంటుందో.. ఆయన పాత్ర కూడా బాగా గుర్తుండిపోతుంది. ఓ స్వచ్ఛమైన ప్రేమకథను చెప్పాలనుకున్నాను. అందుకే 80ల నేపథ్యంలో కథను తీసుకెళ్లాను. ఇందులో పాత్రలు కూడా ఎంతో స్వచ్ఛంగా, అమాయకత్వంగా ఉంటాయి. ఈ సినిమాలో హీరో అమ్మ పేరు అన్నపూర్ణమ్మ. అందుకే 'అన్నపూర్ణ ఫోటో స్టూడియో' అని పెట్టుకుని బిజినెస్ స్టార్ట్ చేస్తాడు హీరో. ఈ ఫోటో స్టూడియోకి కూడా సినిమాలో మెయిన్ రోల్ ఉంటుంది. అందుకే సినిమా పేరు కూడా అదే పెట్టాం. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రమిది. పూర్తి వినోదాత్మకంగా ఉంటుంది. ఎక్కడా బోల్డ్ సీన్లు ఉండవు. రెండు గంటల సేపు హాయిగా నవ్వుకునేలా ఉంటుంది. 'ఓ పిట్ట కథ'కు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చేసిన ప్రిన్స్ హెన్రీని ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్‌గా పెట్టుకున్నాను. అద్భుతమైన పాటలు ఇచ్చారు. పంకజ్ తొట్టాడ విజువల్స్ గురించి కూడా చాలా మంది మాట్లాడుకుంటున్నారు. ఓ మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం' అని దర్శకుడు చందు ముద్దు అన్నారు.


చెందు ముద్దు

భిన్న సినిమా హిడింబ

హీరో అశ్విన్ బాబు నటించిన తాజా చిత్రం 'హిడింబ'. అనీల్ కన్నెగంటి దర్శకుడు. అనిల్ సుంకర సమర్పణలో శ్రీ విఘ్నేష్ కార్తీక్ సినిమాస్, ఓఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై గంగపట్నం శ్రీధర్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ చిత్ర రివర్స్ ట్రైలర్ విడుదల చేశారు.

ఈ ఈవెంట్‌లో హీరో అశ్విన్ బాబు మాట్లాడుతూ, 'కథని బలంగా నమ్మి చేసిన చిత్రమిది. స్క్రీన్ ప్లే, విజువల్స్ రెగ్యులర్‌గా కాకుండా కొత్తగా ఉంటాయి. అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది' అని తెలిపారు. 'ఈ సినిమా రిలీజ్ కోసం చాలా ఎగ్జైటింగ్‌గా ఎదురుచూస్తున్నాం. ట్రైలర్, టీజర్ చూసిన ప్రేక్షకులు గొప్పగా మాట్లాడుతున్నారు. ఇది మా విజయంగా భావిస్తున్నాం. ఈనెల 20 తర్వాత కూడా ఇదే విజయానందంతో కలుస్తాం' అని హీరోయిన్ నందితా శ్వేతా చెప్పారు. దర్శకుడు అనీల్ కన్నెగంటి మాట్లాడుతూ,"హిడింబ'తో కొత్త ప్రపంచంలోకి వెళ్తారు. చరిత్రని వెతుక్కుంటూ వెనక్కివెళ్ళే ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ ఇది. దీనికి సింబాలిక్‌గా ఉంటుందని రివర్స్ ట్రైలర్‌ని కట్ చేశాం. ఇలా చేయటం టాలీవుడ్‌లోనే ఫస్ట్ టైమ్. ఇదొక డిఫరెంట్ మూవీ. ప్రేక్షకులకు తప్పకుండా గొప్ప అనుభూతిని ఇస్తుంది' అని అన్నారు. హిడింబ ట్రైలర్, టీజర్ పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. సినిమా హిట్ ఖాయం' అని నిర్మాత శ్రీధర్ చెప్పారు.


అశ్విన్ బాబు, నందితా శ్వేతా

ఆర్టీసీనిరక్షించాలి

సమస్యలను పరిష్కరించాలి

సీఎం కేసీఆర్‌కు జూలకంటి లేఖ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజా రవాణా సంస్థ అయిన ఆర్టీసీని పరిరక్షించాలనీ, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు సోమవారం ఆయన లేఖ రాశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల ఆర్టీసీ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నదని తెలిపారు. తద్వారా కార్మికుల సమస్యలు తీవ్రమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. సంస్థ పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదమున్నదని పేర్కొన్నారు. 2014లో ఉన్న సౌకర్యాలను 2023తో పోల్చితే 297 రూట్లు, 1,234 షెడ్యూళ్లు, 1,246 బస్సులు, రెండు శాతం ఆక్యుపెన్సీ రేషియో, 47 లక్షల ప్రయాణీకులు, 12,963 ఉద్యోగులు తగ్గారని వివరించారు.

ఆర్టీసీకి బ్యాంకు అప్పు రూ.2,500 కోట్లు ఉండగా, కార్మికుల డబ్బు రూ.3,400 కోట్లను సంస్థ వాడుకున్నదని తెలిపారు. విద్యార్థులు, గ్రామీణ ప్రాంత ప్రజా రవాణాకు దూరమవుతూ, వారు పొందుతున్న రాయితీలను కోల్పోతున్నారని పేర్కొన్నారు. ప్రమాదాల స్థాయి పెరుగుతున్నదని తెలిపారు. విద్య, వ్యవసాయం, పారిశ్రామికాభివృద్ధి కుంటుపడుతున్నదని వివరించారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ఆర్టీసీని పరిరక్షిస్తామనీ, కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ నేటికీ అమలుకు నోచుకోలేదని తెలిపారు. తక్షణమే ఆ హామీని నిలబెట్టుకోవాలని కోరారు.

ప్రయివేటీకరణను ప్రోత్సహిస్తున్న కేంద్రం

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎంవీయాక్ట్-2019ని సవరించి స్టేజీ, కాంట్రాక్టు క్యారేజీ పర్మిట్లను నేషనల్ పర్మిట్‌గా మార్చి వంద శాతం ప్రయివేటీకరణను ప్రోత్సహిస్తున్నదని జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. ప్రత్యామ్నాయ ఇంధనం పేరుతో ప్రయివేటు, కార్పొరేట్ బస్సు ఆపరేటర్లకు రూ.కోట్ల సబ్సిడీని కట్టబెడుతున్నదని తెలిపారు. 15 ఏండ్లు పైబడిన వాహనాలను స్క్రాప్ చేయాలనే నిబంధన వల్ల వందలాది బస్సులు మూలనపడుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 1:2 నిష్పత్తిలో చెల్లించాల్సిన మూలధన పెట్టుబడిని 1988 నుంచి నిలిపేసిందని వివరించారు. దీంతో ఆర్టీసీపై తీవ్ర భారం పడుతున్నదని తెలిపారు. కాబట్టి ఎంవీయాక్ట్‌ను సవరణచేసి ఆర్టీసీని పరిరక్షించే విధంగా సీఎం కేసీఆర్ కృషి చేయాలని కోరారు.

కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తేయాలి

రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని లాభనష్టాలతో ముడిపెట్టడం సరైందికాదని జూలకంటి తెలిపారు. బస్‌పాసుల రీయింబర్స్‌మెంట్ కోసం బడ్జెట్ కేటాయిస్తున్నా ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించకపోవడంతో కార్మికులు, సంస్థ తీవ్ర ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తున్నదని పేర్కొన్నారు. స్వయం పోషకం పేరుతో నిధులు కేటాయించకపోవడం సరైందికాదని తెలిపారు.

ఆదాయానికి, ఖర్చుకు మధ్య వ్యత్యాసాన్ని పూడ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల కార్యకలాపాలపై ఆంక్షలు పెట్టి వారి హక్కును కాలరాయడం చట్ట విరుద్ధమని విమర్శించారు. కార్మిక సంఘాలపై ఆంక్షలను ఎత్తేయాలనీ, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనీ, ఆర్టీసీలో వెంటనే గుర్తింపు సంఘ ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు.

విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ప్రత్యేక కార్యక్రమం

విద్యార్థి దశలోనే వ్యాపార ఆవిష్కరణకు ప్రోత్సాహం : మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యార్థుల్లో సామాజిక-భావోద్వేగ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించనున్నట్టు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. సోమవారం హైదరాబాద్‌లోని మంత్రి తన కార్యాలయంలో విద్యాశాఖ పనితీరుపై ఆమె సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో ఢిల్లీ తరహా విధానాన్ని ఇక్కడ అమలు చేయబోతున్నామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థుల విశ్వాసం, మానసిక, భావోద్వేగ శ్రేయస్సు, సామాజిక నైపుణ్యాలు దెబ్బతినకుండా వారిలో మనోస్థైర్యం కల్పించనున్నట్టు వివరించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో జిల్లాకు ఒక పాఠశాల చొప్పున ఎంపిక చేసి ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్టు తెలిపారు. విద్యార్థుల్లో ప్రతికూల పరిస్థితులను, ఇబ్బందులను తొలగించి భవిష్యత్ పట్ల ఆశావాద దృక్పథాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇందుకోసం ఎంపిక చేసిన పాఠశాలల్లో ఇద్దరేసి ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ అందించనున్నట్టు మంత్రి వివరించారు. విద్యార్థి దశలోనే వ్యాపార ఆవిష్కరణలను ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. మొదటి దశలో ఎనిమిది జిల్లాల్లోని 24 మోడల్ స్కూళ్లను ఎంపిక చేసి 2,500 మంది విద్యార్థులను వ్యాపార ఆవిష్కరణల పట్ల ప్రోత్సహించనున్నట్టు మంత్రి తెలిపారు. ఇందులో మెరుగైన 1,500 ఆవిష్కరణలను ప్రోత్సహించి, ఒక్కో ఆవిష్కరణకు రూ.రెండు వేలను అందజేసి ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. ప్రత్యేక ఎగ్జిబిషన్లను ఏర్పాటు చేసి, వారిని భవిష్యత్‌లో ఉత్తమ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేన తదితరులు పాల్గొన్నారు.



జిల్లాకో పాఠశాలలో ఈ విద్యాసంవత్సరం నుంచే ప్రారంభం

ఆటలు

ఇక అల్కరాజ్ శకమే..!

రఫెల్ నాదల్

మాడ్రిడ్: ఇక అల్కరాజ్ శకం మొదలైందని స్పెయిన్ దిగ్గజ ఆటగాడు రఫెల్ నాదల్ అన్నాడు. ఆదివారం జరిగిన వింబల్డన్ ఫైనల్లో అల్కరాజ్ తొలి సెట్ 6-1తో చిత్తుగా ఓడితే మళ్లీ పుంజుకోవడం కష్టమే అనుకున్నానని, ఆ తర్వాత సెట్‌ను టైబ్రేక్‌లో గెలుచుకున్నా.. ట్రోఫీ దక్కదేమోనని భయపడ్డానని తెలిపాడు. కానీ అతడు ఫైనల్లో గెలిచిన తీరు వర్ణణాతీతమని పేర్కొన్నాడు. రాబోయేది అల్కరాజ్ శకమేనని ట్విటర్ వేదికగా శుభాకాంక్షలు తెలిపాడు. "కంగ్రాట్యులేషన్స్ అల్కరాజ్. ఈరోజు మాకు నువ్వు ఎనలేని సంతోషాన్ని పంచావు. స్పానిష్ టెన్నిస్‌లో మన మార్గదర్శి, దిక్సూచి, వింబుల్డన్‌లో అద్భుతాలు చేసిన మనోలో సాంటానా కూడా నీ ఆట చూసి ఉప్పొంగిపోయి ఉంటారు. నిన్ను గట్టిగా హత్తుకుని ఈ క్షణాన్ని పూర్తిగా ఆస్వాదించాలని ఉంది చాంపియన్!!! మన టీమ్‌కు ఇదొక గొప్ప క్షణం" అని నాదల్.. అల్కరాజ్‌ను ఉద్దేశించి భావోద్వేగపూరిత ట్వీట్ చేశాడు. తొంటినొప్పి కారణంగా రఫెల్ నాదల్ వింబుల్డన్ చాంపియన్‌షిప్‌కు దూరమయ్యాడు. ఇదిలా ఉంటే.. అల్కరాజ్ అద్భుత ఆటతో 24వ గ్రాండ్‌స్లామ్ గెలవాలన్న జొకోవిచ్ ఆశలపై నీళ్లు చల్లినట్లయింది. అలాగే అత్యధిక వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ ఫెదరర్(8) రికార్డును సమం చేయకుండా అడ్డుకున్నాడన్నాడు.



ఫెదరర్‌తో పోల్చిన సచిన్

అల్కరాస్‌ను భారత దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ 20 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు నెగ్గిన రోజర్ ఫెదరర్‌తో పోల్చాడు. ఫైనల్ పోరు చూసిన అనంతరం ట్విటర్‌లో అతడిపై ప్రశంసలు కురిపించాడు. "ఎంతో అద్భుతమైన ఫైనల్ పోరు ఇది. ఈ ఇద్దరు ఆటగాళ్లు గొప్పగా ఆడారు. టెన్నిస్‌లో తర్వాతి సూపర్‌స్టార్ ఎదుగు దలను మనం చూస్తున్నాం. ఫెదరర్ కెరీర్‌ను అనుసరించినట్లే మరో 10-12ఏళ్లు.. కార్లోస్ కెరీర్‌ను నేను ఫాలో అవుతాను. అతడికి నా అభి నందనలు" అంటూ సచిన్ ట్వీట్ చేశాడు. 20ఏళ్ల కార్లోస్ అల్కరాస్.. 2018నుంచి వింబుల్డన్‌లో ఓటమే లేని జకోవిచ్‌కు పరాజయాన్ని రుచి చూపాడు. దీంతో భవిష్యత్‌లో అగ్రశ్రేణి ఆటగాడిగా ఎదుగుతాడంటూ కితాబిచ్చాడు.

అర్ధ శతకాలతో చెలరేగిన ఓపెనర్లు..

వరుసగా రెండో విక్టరీ కొట్టిన భారత్

కొలంబో: ఎమర్జింగ్ ఆసియా కప్‌లో భారత్-ఏ అదరగొట్టింది. తొలి మ్యాచ్‌లో యూఏఈ ఘన విజయం సాధించిన భారతజట్టు రెండో మ్యాచ్‌లో నేపాల్ 9వికెట్ల తేడాతో గెలిచింది. ప్రేమదాస స్టేడియంలో సోమవారం జరిగిన మ్యాచ్‌లో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన నేపాల్ జట్టు 39.2ఓవర్లలో 167పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ రోహిత్ పౌడెల్(65) అర్ధ సెంచరీ చేయడంతో ఆ జట్టు ఆమాత్రమైనా స్కోర్ చేయగల్గింది. హంగర్గేకర్ మూడు, హర్షిత్ రానాకు రెండు వికెట్లు దక్కాయి. నిషాంత్ సింధు(4/14), హంగర్గేకర్(3/25), హర్షిత్ రాణా(2/16) బౌలింగ్‌లో రాణించారు. ఛేదనలో భారత ఓపెనర్లు సాయి సుదర్శన్(58నాటౌట్), అభిషేక్ శర్మ(87) అర్ధ సెంచరీలతో మెరిశారు. అభిషేక్ తర్వాత వచ్చిన ధృవ్ జురెల్(21నాటౌట్) సిక్స్ కొట్టి మ్యాచ్‌ను ముగించాడు. దీంతో భారతజట్టు 9 వికెట్ల తేడాతో నేపాల్‌పై నెగ్గింది. ఛేదనలో భారత జట్టు 22.1 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. గ్రూప్-ఏ మరో మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు 184పరుగుల తేడాతో యుఏఇపై నెగ్గింది. ఈ గెలుపుతో భారత్ గ్రూప్-ఏలో అగ్రస్థానంలో ఉంది. రేపు(బుధవారం) పాకిస్తాన్-ఏ - ఇండియా-ఏ జట్ల మధ్య ఆఖరి లీగ్ మ్యాచ్ జరగనుంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

సామాజిక న్యాయానికి తొలి ప్రాధాన్యత

- కేంద్రమంత్రి రాందాస్ అథవాలే

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దేశంలో సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చేయూత ఇస్తూ, సమన్యాయం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి రాందాస్ అథవాలే అన్నారు. సోమవారంనాడిక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక న్యాయం, స్వయం సమృద్ధి, ఆర్థికాభివృద్ధితో పాటు పలు విద్యా పథకాలు, స్వచ్ఛంద సంస్థల ద్వారా చేయూత అందించే పథకాలను తమ శాఖ అమలు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో ఈ పథకాల అమలు మరింత వేగవంతం కావాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. దానికోసం ప్రత్యేకంగా రాష్ట్రంలో కేంద్ర పథకాల అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించామన్నారు. వెనుకబడిన తరగతులు, జాతుల స్వయం సమృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ అన్ని రకాలుగా రాష్ట్రాలకు చేయూత అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధు స్కీంపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు దాటవేశారు.

టీఎస్‌ఆర్టీసీ పల్లెవెలుగు టౌన్ పాస్

- పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్‌డీ సజ్జనార్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలోని పట్టణ ప్రాంత ప్రయాణీకుల కోసం రాయితీతో కూడిన పల్లెవెలుగు టౌన్ పాసుల్ని అమల్లోకి తెస్తున్నట్టు టీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం బస్‌భవన్‌లో టౌన్ పాస్‌ల పోస్టర్‌ను ఆవిష్కరించారు. దీనివల్ల ఐదు కిలోమీటర్ల పరిధిలో ప్రయాణించే ప్రయాణీకులపై ఆర్థికభారం తగ్గుతుందని చెప్పారు. ప్రయోగాత్మకంగా ఈ పాసుల్ని కరీంనగర్, మహబూబ్ నగర్, నిజామాబాద్, నల్లగొండ జిల్లా కేంద్రాల్లో తిరిగే పల్లె వెలుగు బస్సుల్లో అమలు చేయాలని నిర్ణయించామన్నారు. ఈ పాస్‌లు కరీంనగర్, మహబూబ్‌నగర్‌లో 10 కిలో మీటర్లు, నిజామాబాద్, నల్లగొండ జిల్లా కేంద్రాల్లో 5 కిలోమీటర్ల పరిధిలో అపరిమిత ప్రయాణం చేయొచ్చని తెలిపారు. 10 కిలోమీటర్ల పరిధికి నెలకు రూ.800, ఐదు కిలోమీటర్ల పరిధికి రూ.500 టౌన్ బస్ పాస్ ధరను నిర్ణయించామన్నారు. నేటి నుంచే ఈ పాస్‌లు అమల్లోకి వస్తాయన్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలకు టీఎస్‌ఆర్టీసీ కాల్ సెంటర్ నెంబర్లు 040-69440000, 040-23450033 సంప్రదించాలని ఆయన సూచించారు.

ఘనంగా బోనాల నిర్వహణ : దేవాదాయ శాఖ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో నెలరోజుల పాటు రాష్ట్ర పండుగ బోనాలు ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని దేవాదాయ, ధర్మాదాయశాఖ తెలిపింది. ఈ మేరకు సోమవారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. సబ్బండ వర్గాలు, సకల జనులు అమ్మవారికి బోనమెత్తారనీ, అన్ని గ్రామదేవతల గుళ్లను అంగరంగ వైభవంగా అలంకరించి. అడుగడుగునా పర్యవేక్షణ చేశామని పేర్కొన్నారు. ప్రశాంతంగా ఉత్సవాల నిర్వహణకు ఇతర శాఖలు పూర్తి సహకారాన్ని అందించినట్టు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టేలా ఈ ఉత్సవాలు జరిగాయన్నారు. ప్రకృతితో మమేకమై ఆడపడుచులు చేసుకొనే ఈ వేడుకలు విశ్వవ్యాప్తమయ్యాయని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా బోనాల పండుగను ఘనంగా జరిపేందుకు ప్రభుత్వం రూ.15 కోట్లను కేటాయించింది. హైదరాబాద్‌లో 1,073 దేవాలయాలు, సికింద్రాబాద్‌లో 1,076, రంగారెడ్డి జిల్లాలో 364, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 523 సహా మొత్తం 3,036 దేవాలయాలకు మరమ్మతులు, రంగులు, విద్యుత్ అలంకరణ కోసం ఈ నిధులను ఖర్చు చేసినట్టు తెలిపారు.

దొమ్మరలతో రేవంత్‌రెడ్డికి చెప్పు దెబ్బలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దొమ్మరి సామాజికవర్గాన్ని కించపరుస్తూ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మలను ఊరూరా ఊరేగిస్తూ చెప్పుదెబ్బలతో నిరసన వ్యక్తం చేయాలని తెలంగాణ రాష్ట్ర దొమ్మరుల సంఘం, తెలంగాణ సంచార జాతుల సంఘాలు నిర్ణయించినట్టు దొమ్మరల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆరే రాములు తెలిపారు. ఈ మేరకు సోమవారంనాడాయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. విలేకరుల సమావేశంలో రేవంత్ రెడ్డి రెడ్డి కుల దురహంకారంతో దొమ్మరుల సామాజికవర్గాన్ని ఉటంకిస్తూ వాడిన పదాలను వెనక్కి తీసుకుని, దొమ్మర సమాజానికి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దొమ్మర గంతులు వేయడం, దొమ్మర గుడిసెలు దూరడం వంటి పదాలను పరిపాటిగా వాడుతూ తమ కులాన్ని మానసిక క్షోభకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో దొమ్మరలు, వంశరాజులు (పిచ్చుకకుంట్ల), గంగిరెద్దుల సహా సబ్బండ సంచార జాతి వర్గాలు కాంగ్రెస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

భద్రతపై దృష్టి పెట్టండి

- అధికారులకు ద.మ.రైల్వే జీఎమ్ అరుణ్‌కుమార్ జైన్ ఆదేశాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఉన్నతస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో రైల్వే భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ అన్నారు. సోమవారంనాడాయన రైల్ నిలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్, గుంటూరు, నాందేడ్ డివిజన్‌లకు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్లు (డీఆర్‌ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో పాల్గొన్నారు. రైళ్లు, రైల్వే స్టేషన్లలో అగ్నిమాపక పరికరాలతో సహా భద్రతా పరికరాలను పరిశీలించాలని చెప్పారు. క్షేత్రస్థాయి సిబ్బంది అందరికీ తరుచుగా కౌన్సెలింగ్ ఇవ్వాలని, భద్రతపై అవగాహన కల్పించాలని అన్నారు. రైలు కార్యకలాపాలకు సంబంధించిన రిజిష్టర్ల నిర్వహణపై జాగ్రత్త ఉండాలని అన్నారు.

ఫోన్ పేలడంతో ఎయిర్ ఇండియా విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

జైపూర్: ఢిల్లీ బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ తీసుకోగానే ప్రయాణీకుడి మొబైల్ ఫోన్ పేలడంతో అత్యవసరంగా ల్యాండ్ అయింది. విమానంలో పొగ వ్యాపించడంతో అప్రమత్తమైన పైలట్ విమానాన్ని ల్యాండ్ చేశాడు. సమస్యను పసిగట్టి చక్కదిద్దిన అనంతరం గంట సమయంలో విమానం ఉదయ్‌పూర్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయింది. ఇక జూన్ 21న ఢిల్లీ నుంచి ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌కు బయలుదేరిన ఇండిగో విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఢిల్లీ విమానాశ్రయంలో ల్యాండ్ అయింది.

మణిపుర్‌లో మహిళను కాల్చి చంపిన మిలిటెంట్లు..

ఇంఫాల్ : మణిపుర్‌లో మిలిటెంట్లు ఒక మహిళను కాల్చి చంపారు. 24 గంటల్లో వేరు వేరు ప్రాంతాల్లో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న లూసి మారిమ్ అనే మహిళపై మిలిటెంట్లు కాల్పులు జరిపారు. దీంతో ఆమె అక్కడిక్కడే మృతి చెందింది. కాల్పుల అనంతరం నిందితులు ఘటనా స్థలం నుంచి పారిపోయారు. ఈ ఘటన తూర్పు ఇంఫాల్‌లోని కెయిబి హేకాక్ మాపాల్ గ్రామంలో చోటు చేసుకుంది. ఇది జరిగిన కొన్ని గంటల్లోనే కాంగ్‌పోక్పి జిల్లాలోని తంగ్‌బుహ్ గ్రామంలో జాంగ్‌ఖోలున్ హౌకిప అనే మరోవ్యక్తి బలి అయ్యాడు.

దక్షిణ కొరియాలో భారీ వర్షం 33 మంది మృతి...

సియోల్ : దక్షిణ కొరియాలో గతవారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల పదుల సంఖ్యలో మృతి చెందారు. మృతుల సంఖ్య 33కు చేరిందనీ, 10 మంది గల్లంతయ్యారని అధికారులు తెలిపారు. ఆగేయ నార్త్ జియోంగ్‌సాంగ్ ప్రావిన్స్, సెంట్రల్ చుంగ్‌చియాంగ్ ప్రావిన్స్‌లలో కనీసం 33 మంది చనిపోయారని సెంటల్ డిజాస్టర్, సేఫ్టీ కౌంటర్‌మెజర్ ప్రధాన కార్యాలయం వెల్లడించిన నివేదికను ఉటంకిస్తూ జిన్హువా వార్తా సంస్థ వెల్లడించింది. ఇప్పటికే 500 మి.మీ ఎక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రావిన్స్‌లకు వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఇక ఉత్తర జియోంగ్‌జాంగ్ ప్రావిన్స్‌లో తప్పిపోయిన తొమ్మిదిమందితో సహా మొత్తం పదిమంది ఆచూకీ తెలియడం లేదని అధికారులు తెలిపారు.

ఉత్తరాది అతలాకుతలం



న్యూఢిల్లీ : ఉత్తరాది రాష్ట్రాలు భారీ వర్షాలకు అతలాకుతలమవుతున్నాయి. నదులు ఉప్పొంగి వరదలు రావడంతో ఆయా రాష్ట్రాల్లో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటికీ ఢిల్లీలో యమునా నది ప్రమాదకర స్థాయి పైనే ప్రవహిస్తుండగా.. తాజాగా ఉత్తరాఖండ్‌లో గంగా నది ఉగ్రరూపం దాల్చింది. భారీ వర్షాలతో అలకనంద నదిపై ఉన్న జీవీకే హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ డ్యామ్ నిండటంతో దిగువకు నీటిని విడుదల చేశారు. దీంతో దేవప్రయాగ వద్ద గంగా నది ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహిస్తోందని అధికారులు తెలిపారు. హరిద్వార్‌లో గంగానది 293 మీటర్లను దాటి ప్రమాదకరంగా మారింది. దీంతో నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలకు అధికారులు అలర్ట్ జారీ చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను ఇప్పటికే శిబిరాలకు తరలించారు. హరిద్వార్, రూర్కీ, ఖాన్‌పుర్, భగవాన్‌పుర్, లస్కర్ పరిధిలోని అనేక గ్రామాల్లో వరద నీరు చేరి ప్రజలు అవస్థలు పడుతున్నారు. భారీ వర్షాలకు ఉత్తరాఖండ్ వ్యాప్తంగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో అనేక చోట్ల రహదారులపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వర్షాల కారణంగా 17 రోడ్లు, తొమ్మిది వంతెనలు దెబ్బతిన్నాయి. అటు సోమవారం కూడా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురవనున్నట్టు వాతావరణశాఖ అంచనా. దీంతో ఉత్తరాఖండ్‌కు నేడు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.

మళ్లీ ఉప్పొంగుతున్న యమునా నది..

అటు దేశ రాజధాని ఢిల్లీలో యమునా నది ప్రమాదకర స్థాయి పైనే ప్రవహిస్తూ మళ్లీ ఉప్పొంగుతోంది. సోమవారం ఉదయం 8 గంటలకు నది నీటిమట్టం 205.50 మీటర్లుగా ఉండగా.. 9 గంటల సమయానికి 205.58 మీటర్లకు పెరిగింది. ఎగువ నుంచి భారీగా వరద ప్రవాహంతో పాటు భారీ వర్షాలు కూడా పడే అవకాశం ఉండటంతో నీటిమట్టం మరింత పెరగొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో పాత దిల్లీ యమునా వంతెనకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. మరోవైపు, దిల్లీలో వరద ప్రభావం కొనసాగుతూనే ఉంది. ఎర్రకోట, రాజ్‌ఘాట్ తదితర ప్రాంతాల్లో ఇంకా నీరు నిలిచే ఉంది.

కేంద్ర ప్రభుత్వ ఏజన్సీగా మీడియాలోని అతిపెద్ద విభాగం : సిద్ధిఖీ కప్పన్

న్యూఢిల్లీ : ప్రధాన స్రవంతి మీడియాలోని అతిపెద్ద విభాగం కేంద్ర ప్రభుత్వ ప్రజా సంబంధాల ఏజన్సీగా మారిపోయిందని కేరళ జర్నలిస్ట్ సిద్ధిఖీ కప్పన్ పేర్కొన్నారు. మొదటిసారిగా ఆదివారం కోల్‌కతాలో 'సీకింగ్ ది ట్రూత్ : జర్నలిజమ్ ఇన్ టుడేస్ ఇండియా' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "ఏ విషయాన్ని మర్చిపోవద్దు. ఫాసిజాన్ని వ్యతిరేకించేందుకు ఒక సాధనం ఉత్తమంగా పనిచేస్తుంది. అదే జ్ఞాపకశక్తి. మనం ఎదుర్కొన్నవనీ గుర్తుంచుకోవాలి" అని అన్నారు.

మీడియాలోని అతిపెద్ద విభాగం ప్రభుత్వ ప్రజా సంబంధాల ఏజన్సీగా మారిపోయిందని అన్నారు. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా రెండూ కూడా ప్రకటనలపై ఆధారపడి ఉన్నాయని, ప్రభుత్వమే అతిపెద్ద ప్రకటనదారు కావడంతో మీడియాలోని అతిపెద్ద విభాగం కేంద్ర ప్రభుత్వ ఏజన్సీగా మారిపోయిందని అన్నారు.2020 అక్టోబర్ 5న తనను నిర్బంధించిన అనంతరం పోలీసులు, ఇతర ఏజన్సీల నుండి ఎదుర్కొన్న ప్రశ్నలను, అప్పటి రోజులను ఆదివారం వివరించారు. "పాకిస్తాన్‌ను ఎన్నిసార్లు సందర్శించావు. బీఫ్ తింటావా, మీకు ఉర్దూ, అరబిక్ తెలుసా, మీరు జెఎన్‌యు నుండి వచ్చారా" అని పదేపదే ప్రశ్నలతో వేధించారని గుర్తు చేసుకున్నారు. తాను ఎప్పుడూ పంజాబ్‌ను దాటి వెళ్లలేదని, బీఫ్, పోర్క్‌లతో పాటు అన్ని రకాల మాంసాహారం తింటానని, తనకు కొంచెం ఉర్దూ తెలుసునని, తాను జెఎన్‌యు ప్రవేశపరీక్ష రాయలేదని చెప్పానని అన్నారు. అరెస్ట్ అనంతరం 21 రోజుల పాటు మదుర పాఠశాలలో నిర్బంధంలో ఉంచారని, అదే తాత్కాలిక జైలు, క్వారంటైన్ సెంటర్‌గా మారిందని అన్నారు. అయితే ఆ గదిలో తనతో పాటు 50 మంది ఉండేవారని చెప్పారు. 45రోజుల నిర్బంధం తర్వాత మొదటిసారి తన తల్లితో ఫోన్‌లో మాట్లాడేందుకు అనుమతించారని చెప్పారు. హిందీ లేదా ఇంగ్లీషులో మాట్లాడాలని కేవలం ఐదు నిమిషాలు సమయం ఇచ్చేవారని, తన తల్లికి మలయాళం మాత్రమే వచ్చని చెప్పడంతో రెండు నిమిషాలు సమయం ఇచ్చారని అన్నారు.అరెస్ట్ సమయానికి సిద్ధిఖీ కప్పన్ కేరళ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఢిల్లీ యూనిట్ కార్యదర్శిగా ఉన్నారు. 2020 ఢిల్లీ అల్లర్ల నుండి బెంగళూరు జర్నలిస్ట్ గౌరీ లంకేష్ హత్య వరకు అనేక సమస్యలపై బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌కి వ్యతిరేంగా ఆందోళనలు చేపట్టారు. దీంతో తాను కేంద్ర ఏజన్సీల, ఢిల్లీ పోలీసుల నిఘాలో ఉన్నానని, దీంతో తనను టార్గెట్ చేశారని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో దళిత యువతిపై పెత్తందారులు సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై రిపోర్టింగ్‌కు వెళుతున్న కప్పన్‌ను మదురలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ లేకుండా 28 నెలల పాటు ఉత్తరప్రదేశ్ జైలులో బంధీగా ఉంచారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో బెయిల్‌పై విడుదలయ్యారు.



అమెరికాలో పిడుగులతో కూడిన వర్షాలు

న్యూయార్క్ : పిడుగులతో కూడిన భారీ వర్షాలు అమెరికాలో బీభత్సం సృష్టిస్తున్నాయి. దీంతో 2,600 విమాన సర్వీసులను రద్దు చేశారు. దీంతోపాటు మరో 8,000 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ముఖ్యంగా దేశంలోని ఈశాన్య ప్రాంతంలో ఈ పరిస్థితి నెలకొన్నట్టు స్థానిక పత్రికలు పేర్కొన్నాయి. ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ సమాచారం ప్రకారం.. ఈశాన్య ప్రాంతంలో 1,320 విమాన సర్వీసులు రద్దు కాగా.. వాటిల్లో 350 న్యూజెర్సీలోని న్యూయార్క్ లిబర్టీ అంతర్జాతీయ విమానాశ్రయంలోనే ఉన్నాయి. దీంతోపాటు జాన్ ఎఫ్ కెన్నడీ ఎయిర్‌పోర్ట్, లా గార్డియన్ ఎయిర్ పోర్టుల్లో పలు సర్వీసులు రద్దు చేశారు. జేఎఫ్‌కే విమానాశ్రయంలో 318 రద్దు కాగా.. 426 సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఇక లా గార్డియన్‌లో 270 సర్వీసులు రద్దుకాగా.. 292 ఆలస్యంగా ప్రయాణిస్తున్నాయి. చాలా విమానయాన సంస్థలు అడ్వైజరీలను ట్విటర్‌లో పోస్టు చేశాయి. ప్రయాణికులు ఎయిర్‌పోర్టుకు బయల్దేరే ముందు.. మరోసారి విమాన సమయాలను, వాతావరణ పరిస్థితులను చెక్ చేసుకోవాలని సూచించాయి. ఈశాన్య అమెరికా ప్రాంతంలో భారీ వర్షాలు పడుతుండటంతో పలు చోట్ల వరదలొస్తున్నాయి.

పాక్ ప్రభుత్వం కీలక నిర్ణయం..

పదవీకాలానికి ముందే పార్లమెంటు రద్దుకు నిర్ణయం

ఇస్లామాబాద్ : పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తమ ప్రభుత్వ పదవీకాలం పూర్తయ్యేలోపే.. పార్లమెంటును రద్దు చేయనున్నట్టు ప్రకటించారు. 'ఆగస్టు 12 నాటికి మా ప్రభుత్వ పదవీకాలం పూర్తవుతుంది. కానీ, అంతకుముందే అధికారం నుంచి దిగిపోతాం. ఆపద్ధర్మ ప్రభుత్వానికి పాలనా బాధ్యతలు అప్పగిస్తాం' అని షెహబాజ్ పేర్కొన్నట్టు 'డాన్' వార్తాపత్రిక వెల్లడించింది. ఈ క్రమంలోనే నవంబరులో పాకిస్థాన్‌లో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. తీవ్ర ఆర్థిక ఇక్కట్లతో సతమతం అవుతోన్న పాక్‌కు ఈ ఎన్నికలు కీలకంగా మారనున్నాయి. మిత్రపక్షమైన పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) నేత ఆసిఫ్ అలీ జర్దారీతో భేటీ అనంతరం.. అధికారం నుంచి ముందుగానే వైదొలగాలని పీఎం షెహబాజ్ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. 'ప్రభుత్వ పదవీకాలం పూర్తి కావడానికి కొన్ని రోజుల ముందు పార్లమెంటును రద్దు చేయాలని షరీఫ్‌కు ఆసిఫ్ అలీ జర్దారీ సూచించారు. దీంతో నవంబర్‌లో ఎన్నికలకు వెళ్లొచ్చు' అని పీపీపీ సీనియర్ నేత ఒకరు తెలిపారు. స్థానిక చట్టాల ప్రకారం.. జాతీయ అసెంబ్లీ ఐదేళ్ల పదవీకాలం పూర్తయితే 60 రోజుల్లోపు ఎన్నికలు జరగాలి. అదే ముందస్తుగా రద్దయితే.. 90 రోజుల్లోపు నిర్వహించవచ్చు. ఎన్నికలకు వెనకడుగు వేస్తోన్న షెహబాజ్ ప్రభుత్వం.. మరింత ఆలస్యం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకుందనే వాదనలు వినిపిస్తున్నాయి.

పెరిగిన 'ఉపాధి హామీ' లబ్దిదారులు

- బలహీన రుతుపవనాలే కారణం

న్యూఢిల్లీ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రయోజనం పొందుతున్న కుటుంబాల సంఖ్య పెరుగుతోంది. గత సంవత్సరం జూన్ నెలతో పోలిస్తే ఈ ఏడాది ఈ పథకం కింద లబ్ది పొందిన కుటుంబాల సంఖ్య 10 శాతం పెరిగి 3.04 కోట్లకు చేరింది. గత మూడు సంవత్సరాలలో లబ్దిదారుల సంఖ్య ఈ స్థాయికి చేరడం ఇదే ప్రథమం. 2014 ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకూ మూడు పర్యాయాలు మాత్రమే లబ్ది పొందిన కుటుంబాల సంఖ్య మూడు కోట్లు దాటింది. గతంలో 2020 మే లోనూ (3.3 కోట్లు), 2020 జూన్ లోనూ (3.89 కోట్లు) ఉపాధి పొందిన కుటుంబాల సంఖ్య మూడు కోట్లు దాటింది. ఆ సమయంలో కోవిడ్ మహమ్మారి దేశాన్ని కుదిపివేస్తుండడంతో జీవనోపాధి పొందలేకపోయిన పేద కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ది పొందగలిగాయి. జూన్‌లో రుతుపవనాలు బలహీనంగా ఉండడంతో వ్యవసాయ పనులు సాగక ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులలో పేద కుటుంబాలు భాగస్వాములయ్యాయని ఇండియా రేటింగ్స్ సంస్థకు చెందిన ప్రధాన ఆర్థికవేత్త దేవేంద్ర కుమార్ పంత్ తెలిపారు. వర్షపాతం అన్ని ప్రాంతాలలో సమానంగా పడకపోవడంతో ఖరీఫ్ పంటలు వేసుకోవడంలో జాప్యం జరిగిందని, దీంతో ప్రజలు ఈ పథకాన్ని ఎంచుకొని ఉండవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. వర్షపాతం పెరిగితే వీరి సంఖ్య తగ్గుతుందని ఆయన చెప్పారు. కాగా కోవిడ్ కారణంగా గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగుల సంఖ్య పెరగడం, రాష్ట్రాలకు కేంద్రం సకాలంలో నిధులు విడుదల చేయడం కూడా లబ్దిదారుల సంఖ్య పెరగడానికి కారణమేనని భారత మాజీ ప్రధాన గణాంకవేత్త ప్రణబ్ సేన్ విశ్లేషించారు. ఈ సంవత్సరం ఏప్రిల్ నుండే ఉపాధి హామీ పథకం లబ్దిదారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. ఏప్రిల్‌లో 2.07 కోట్ల కుటుంబాలు ఈ పథకంలో చేరగా, మే నాటికి ఆ సంఖ్య 2.86 కోట్లకు పెరిగింది. జూన్‌లో లబ్ది పొందిన 3.03 కోట్ల కుటుంబాలలో తమిళనాడుకు చెందిన కుటుంబాలే 51.80 (17 శాతం) లక్షలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 33.14 లక్షలు, రాజస్థాన్‌లో 32.68 లక్షలు, ఉత్తరప్రదేశ్‌లో 32.10 లక్షలు, బీహార్‌లో 22.36 లక్షల కుటుంబాలు ప్రయోజనం పొందాయి. పది రాష్ట్రాలలో పది లక్షల కంటే ఎక్కువ కుటుంబాలు ఈ పథకంలో చేరాయి. కేంద్రం నిధులు నిలిపివేయడంతో పశ్చిమబెంగాల్‌లో ఉపాధి హామీ పనులు నిలిచిపోయాయి. జూన్‌లో కేవలం 962 కుటుంబాలు మాత్రమే లబ్ది పొందాయి. గత సంవత్సరం ఇదే నెలలో 4.94 లక్షల కుటుంబాలు ప్రయోజనం పొందాయి. మొత్తం మీద జులై 16 నాటికి దేశంలోని 4.15 కోట్ల కుటుంబాలు ఈ పథకాన్ని ఉపయోగించుకున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో కేంద్రం ఈ పథకానికి రూ.60 వేల కోట్లు కేటాయించింది. వీటిలో ఈ నెల 16 వరకూ మూడింట రెండు వంతుల నిధులు ఖర్చయ్యాయి.

త్వరలో బీసీ గర్జన : వీహెచ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో త్వరలో బీసీ గర్జన సభను నిర్వహించనున్నట్టు ఆ పార్టీ పీసీసీ మాజీ అధ్యక్షులు వి.హనుమంతరావు తెలిపారు. ఈ సభకు పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీతో పాటు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కూడా ఆహ్వానించనున్నట్టు చెప్పారు. సోమవారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడయా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల కోసం సీఎం కేసీఆర్, పీఎం మోడీ ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు.

డీఆర్‌ఏఎల్‌లో రిలయన్స్ వాటాల కొనుగోలుకు డస్సాల్ట్ ఆసక్తి

న్యూఢిల్లీ : ఉమ్మడి భాగస్వామ్యంలో నడుస్తున్న డస్సాల్ట్ రిలయన్స్ ఏరోస్పేస్ లిమిటెడ్ (డీఆర్‌ఏఎల్)లో అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ డిఫెన్స్ సంస్థ వాటాలను కొనుగోలు చేసేందుకు ఫ్రాన్స్ వైమానిక సంస్థ డస్సాల్ట్ ఏవియేషన్ ఆసక్తి చూపుతోంది. నాగపూర్‌కు చెందిన డీఆర్‌ఏఎల్‌లో డస్సాల్ట్‌కు 49%, రిలయన్స్ డిఫెన్స్‌కు 51% వాటాలు ఉన్నాయి. రిలయన్స్ వాటాల కొనుగోలుపై డస్సాల్ట్ ఇప్పటికే సంప్రదింపులు ప్రారంభించిందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. తగిన పెట్టుబడులు లేకపోవడంతో డీఆర్‌ఏఎల్ విస్తరణ నిలిచిపోయింది. ఈ రెండు సంస్థలు కలిసి ఉమ్మడిగా 2016 అక్టోబర్ 3న డీఆర్‌ఏఎల్‌ను ఏర్పాటు చేశాయి. 2022 నాటికి 650 మంది ఉద్యోగులను నియమించుకొని, శిక్షణ ఇవ్వాలని నిర్ణయించాయి. అయితే అనిల్ అంబానీ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడంతో ఇది కార్యరూపం దాల్చలేదు.

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (ఎఫ్‌డీఐలు) వంద శాతం అనుమతించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో వాటాల కొనుగోలుకు త్వరలోనే అనుమతి లభిస్తుందని డస్సాల్ట్ ఆశిస్తోంది. నాగపూర్‌లోని డీఆర్‌ఏఎల్ సంస్థలో రఫేల్ యుద్ధ విమానాల తయారీకి అవసరమైన విడిభాగాలను ఉత్పత్తి చేస్తారు. అయితే ఈ ప్రక్రియ ప్రస్తుతం నెమ్మదించింది. ప్రారంభంలో ఈ సంస్థలో ఫాల్కన్ విమానాల విడిభాగాలను ఉత్పత్తి చేసేవారు. 2019 జూన్‌లో రఫేల్ యుద్ధ విమానాల విడిభాగాల ఉత్పత్తి ప్రారంభమైంది.

సెంట్రల్ బ్యాంక్ లాభాల్లో 78% వృద్ధి

- క్యూ1లో తగ్గిన మొండి బాకీలు



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2023 ఏప్రిల్ నుంచి జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో 77.87 శాతం వృద్ధితో రూ.418 కోట్ల నికర లాభాలు సాధించింది. నికర వడ్డీ ఆదాయం పెరగడంతో పాటుగా మొండి బాకీల కేటాయింపుల భారం తగ్గడంతో మెరుగైన ఫలితాలను నమోదు చేసింది. 2023-24 జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 48.27 శాతం పెరిగి రూ.3,176 కోట్లుగా చోటు చేసుకుంది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.2,142 కోట్ల ఎన్ఐఐ నమోదు చేసింది. గడిచిన త్రైమాసికంలో బ్యాంక్ వడ్డీయేతర ఆదాయం 15.4 శాతం వృద్ధితో రూ.959 కోట్లుగా చోటు చేసుకుంది. ముంబయి కేంద్రంగా పని చేస్తోన్న ఈ బ్యాంక్ మొండి బాకీల కోసం రూ.823.5 కేటాయింపులు చేసింది. క్రితం క్యూ1లో రుణాల జారీ 12.95 శాతం పెరిగి రూ.2.19 లక్షల కోట్లకు చేరాయి. మొత్తం డిపాజిట్లు 6.05 శాతం వృద్ధితో రూ.3.63 లక్షల కోట్లుగా చోటు చేసుకున్నాయి. 2023 జూన్ ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 4.95 శాతానికి తగ్గాయి. 2022 జూన్ ముగింపు నాటికి ఈ ఎన్‌పిఎలు 14.9 శాతంగా ఉన్నాయి. నికర ఎన్‌పిఎలు కూడా 3.93 శాతం నుంచి 1.75 శాతానికి తగ్గడంతో ఆ బ్యాంక్ ప్రగతి మెరుగుపడింది.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌కు రూ.11,952 కోట్ల లాభాలు

HDFC BANK

ముంబయి : దేశంలోనే అతిపెద్ద ప్రయివేటు రంగ విత్త సంస్థ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ 2023 జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.30 శాతం పెరుగుదలతో రూ.11,952 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.9,196 కోట్ల లాభాలు నమోదు చేసింది. 2023-24 జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 21.1 శాతం వృద్ధితో రూ19,481 కోట్ల నుంచి రూ.23,599.1 కోట్లకు చేరింది. 2023 జూన్ ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 5.7 శాతం పెరిగి 19,045 కోట్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే కాలం నాటికి రూ.18,019 కోట్ల జిఎన్‌పిఎ చోటు చేసుకుంది. ఇదే సమయంలో రూ.4,368.4 కోట్లుగా ఉన్న నికర ఎన్‌పిఎలు 2023 జూన్ నాటికి రూ.9.4 శాతం పెరిగి రూ.4,776.9 కోట్లకు చేరాయి. స్థూల ఎన్‌పిఎలు 5 బేసిస్ పాయింట్లు పెరిగి 1.12 శాతం నుంచి 1.17 శాతానికి చేరగా.. నికర ఎన్‌పిఎలు 3 బేసిస్ పాయింట్లు పెరిగి 0.27 శాతం నుంచి 0.30 శాతానికి పెరిగాయి. మొత్తం డిపాజిట్లు 19.2 శాతం పెరిగి 19,13,096 కోట్లకు చేరాయి. రుణాల జారీ 15.8 శాతం వృద్ధితో రూ.16,15,672 కోట్లుగా నమోదయ్యాయి.

రియల్‌మీ నార్జో 60 సిరీస్ 5జి విడుదల

ధర రూ.17,999



హైదరాబాద్ : ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ కంపెనీ రియల్‌మీ కొత్తగా రియల్‌మీ నార్జో 60 సిరీస్ 5జి, రియల్‌మీ బడ్స్ వైర్‌లెస్ 3 ఉత్పత్తులను ఆవిష్కరించింది. సోమవారం వీటిని రియల్‌మీ ప్రొడక్ట్ మేనేజర్ బాజుల్ కొచర్ హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా కొచర్ మాట్లాడుతూ.. నార్జో 60 5జి నార్జో 60 ప్రో 5జి స్మార్ట్‌ఫోన్లు వినియోగదారులకు విశేష అనుభవాన్ని పంచనున్నాయన్నారు. వీటి ప్రారంభ ధరలను వరుసగా రూ.17,999, రూ.23,999గా నిర్ణయించామన్నారు. నో కాస్ట్ ఇఎంఐపై అమెజాన్‌లో లభిస్తాయన్నారు. 5000 ఎంఎహెచ్ బ్యాటరీ, 64 ఎంపి స్ట్రీట్ ఫోటోగ్రఫీ కెమెరా, 1టిబి స్టోరేజీకి విస్తరించుకునే సౌలభ్యం, 20ఎక్స్ డిజిటల్ జూమ్ ఫీచర్లతో వీటిని ఆవిష్కరించామన్నారు. గడిచిన నాలుగేళ్లలో నార్జోలో 1.34 కోట్ల ఉత్పత్తులను విక్రయించామన్నారు. గడిచిన ఆరు నెలల్లోనే 10 లక్షల నార్జో స్మార్ట్‌ఫోన్ల అమ్మకాలు చేశామన్నారు. తెలుగు రాష్ట్రాల్లో తమకు రెండంకెల మార్కెట్ వాటా ఉందన్నారు.

పెరిగిన చైనా వృద్ధి రేటు

బీజింగ్ : ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నీ ఒత్తిడికి గురైతుంటే మరోవైపు చైనా మాత్రం వృద్ధిని నమోదు చేస్తోంది. ఏడాదికేడాదితో పోల్చితే ప్రస్తుత ఏడాది జూన్‌తో ముగిసిన రెండో త్రైమాసికంలో చైనా ఆర్థిక వ్యవస్థ 6.3 శాతం పెరిగింది. ఇంతక్రితం త్రైమాసికంలో 4.5 శాతం రాణించింది. కరోనా అనిశ్చిత్తి వల్ల గతేడాది ఇదే జూన్ త్రైమాసికంలో జిడిపి 0.4 శాతం పెరిగింది. గడిచిన త్రైమాసికంలో ఆ దేశ ఎగుమతుల్లో తగ్గుదల చోటు చేసుకున్నప్పటికీ.. దేశీయంగా వినిమయం పెరగడంతో జిడిపి పెరిగింది.

నందనీ క్రియేషన్ ప్రచారకర్తగా మాధురీ దీక్షిత్



న్యూఢిల్లీ : జైపూర్ కుర్తీ, దేశీ ఫ్యూజన్ బై జైపూర్ కుర్తీ బ్రాండ్ల మాతృసంస్థ నందనీ క్రియేషన్ తన బ్రాండ్ అంబాసీడర్‌గా బాలీవుడ్ నటీ మాధురీ దీక్షిత్‌ను నియమించుకుంది. మా బ్రాండ్ ముఖ చిత్రంగా మాధురీ దీక్షిత్ ఉండటం పట్ల మేము చాలా సంతోషంగా ఉన్నామని, ఈ భాగస్వామ్యం మా కస్టమర్‌లతో మెరుగ్గా కనెక్ట్ అవ్వడానికి, మా బ్రాండ్ ప్రజల్లోకి తీసుకెళ్లడానికి మరింత దోహదం చేయనుందని విశ్వసిస్తున్నామని నందిని క్రియేషన్ లిమిటెడ్ సిఎండి అనుజ్ ముంద్రా పేర్కొన్నారు.

మలబార్ గోల్డ్‌లో సరికొత్త వజ్రాభరణాలు



హైదరాబాద్ : సోమాజిగూడ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్‌లో సరికొత్త డిజైన్స్‌తో స్పార్కిల్ ఆఫ్ హెవెన్ పేరుతో వజ్రాభరణాలను అందుబాటులోకి తెచ్చామని ఆ సంస్థ షోరూం మేనేజర్ అజయ్ తెలిపారు. వీటిని రెగ్యూలర్ వినియోగదారుల చేతుల మీదుగా ఆవిష్కరించామన్నారు. వచ్చే పండగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి జనరేషన్ మహిళల అభిరుచులకు తగ్గట్టుగా కొత్త డైమండ్ కలెక్షన్స్‌ను రూపొందించినట్టు తెలిపారు. మలబార్ డైమాండ్స్‌లో భాగమైన సబ్ బ్రాండ్ మైన్ డైమాండ్ జ్యూవెలరీ నుండి "స్పార్కిల్ ఆఫ్ హెవెన్" ఉత్పత్తులు లభ్యమవుతాయన్నారు.